జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 05 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 240 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:13 AM , సూర్యాస్తమయం : 05:52 PM. దిన ఆనందాది యోగము : మృత్యు యోగము , ఫలితము: మృత్యు భయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అమెరికా బాటలో కెనడా

**భారీగా విద్యార్థి వీసాలు తిరస్కరణ**

**టోరంటో,నవంబర్4(ప్రజాజ్యోతి):** అమెరికా దారిలోనే కెనడా నిర్ణయాలు కూడా ఉంటున్నాయి. కెనడాలో భారతీయ విద్యార్థి వీసాలు భారీగా తిరస్కరణకు గురయ్యాయి. ఉన్నతవిద్య చదివేందుకు దరఖాస్తు చేసుకున్న ప్రతి నలుగురిలో ముగ్గురు విద్యార్థి వీసాలను కెనడా

మిగతా1 2లో..

## రెండోదశ ఎన్నికల ఓటరు జాబితా సవరణ

**న్యూమరేషన్ ఫారాలు పంపిణీ మొదలు : ఈసీ**

**న్యూఢిల్లీ,నవంబర్ 4(ప్రజాజ్యోతి):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ఇప్పటికే బీహార్‌లో తీవ్ర నిరసనలు చెలరేగాయి. ఇప్పుడు బెంగాల్లో మమతా బెనర్జీ స్వయంగా నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ క్రమంలో ఫేజ్–2..

మిగతా 2లో..



# హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్

- డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణపై వివరణ
- ఐటీ రంగంలో వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు
- సీఎం రేవంత్‌తో జర్మన్ కాన్సూల్ బృందం భేటీ
- జర్మనీ బృందానికి సీఎం రేవంత్ ధన్యవాదాలు
- ప్రజాప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుందని వెల్లడి


**హైదరాబాద్,నవంబర్ 4(ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందం భేటీ అయ్యింది. డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ని హైదరాబాద్ లో ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి జర్మనీ బృందం వివరించింది. ఈ కేంద్రాన్ని ఏర్పాటుకు హైదరాబాద్ ను ఎంచుకున్నందుకు జర్మనీ బృందానికి సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని, ఇందుకు ప్రజాప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలిచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తుందని సిఎం తెలిపారు. హైదరాబాద్ డ్యుయిష్ బోర్స్ కంపెనీ ఏర్పాటుతో వచ్చే రెండేళ్లలో ఐటీ రంగంలో వెయ్యి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

మిగతా 2లో..

## సీఎంతో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం భేటీ

**తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ సెంటర్లు, విస్తరణపై చర్చ**

**హైదరాబాద్,నవంబర్ 4(ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వక భేటీ అయింది. తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ కు సంబంధించి ఆన్ గోయింగ్ డేటా సెంటర్స్ ప్రాజెక్టులు, విస్తరణ తదితర అంశాలపై సీఎం తో ప్రతినిధి బృందం చర్చించింది. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని సీఎం స్పష్టం చేసారు. సమావేశంలో డేటా సెంటర్ గ్లోబల్ హెడ్ కెర్రీ పర్సన్, ఇన్ఫా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ విక్రమ్ శ్రీధరన్, అనురాగ్ కిల్నాని, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ జెండా ఎగరబోతుంది

- జూబ్లీహిల్స్‌లో 30వేలతో గెలుపు
- చెల్లిని గెంటేసిన నీచుడు కేటీఆర్
- ఆడబిడ్డ ఎవరికైనా ఆడబిడ్డనే..
- వాటా ఇవ్వాల్సి వస్తుందని వెళ్ళగొట్టారు
- చేసిన తప్పులకు బీఆర్‌స్ క్షమాపణ చెప్పాలి
- రహమత్‌నగర్ రోడ్‌షోలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్ 4(ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్‌లో 30 వేల మెజార్టీ తో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో భాగంగా మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి రహమత్ నగర్ లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఓటర్లను ఉద్దేశిస్తూ ప్రసంగం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉప ఎన్నికలు వచ్చాయి.. మా అభ్యర్థి చనిపోయారు? ఆయన సతీమణికి ఓటేయండి అని అడుగుతున్నారని, పట్నం వచ్చిన పేదలకు ఉద్యోగ.. ఉపాధి అవకాశాలు కల్పించిన వ్యక్తి పీజేఆర్ అన్నారు. పీజేఆర్

మిగతా 2లో..



## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

**సంస్కరణలపై అధ్యయానికి కమిటీ ఏర్పాటు**

**కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాం**

**హైదరాబాద్,నవంబర్ 4(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంలో మార్పులకు ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో చాలా అవతకవకలతో పాటు, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకొంటున్న నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు ఆందోళనకు దిగాయి. కాలేజీల బంద్ కొనసాగి స్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు

మిగతా 12లో..

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

**మరోమారు షెడ్యూల్ ప్రకటించిన స్పీకర్**

**ఈనెల 6నుంచి వరుసగా విచారణలకు సిద్ధం**

**హైదరాబాద్,నవంబర్4(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణలో మరో అడుగు పడింది. ఎల్లుండి నుండి ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ జరుగనుంది. ఈనెల 6 నుంచి ఈ కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించనున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ షెడ్యూల్

మిగతా 12లో..

# మనజీవన విధానంలో భాగం వ్యవసాయం

**54శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం**

**దేశ జీడీపీలో 18శాతం భాగస్వామ్యం కలిగి ఉంది**

**ధాన్యం ఉత్పత్తితో ప్రపంచంలోనే తొలిస్థానం**

**అగ్రి బిజినెస్ అవార్డుల ప్రదానంలో కిషన్ రెడ్డి**




**హైదరాబాద్,నవంబర్ 4(ప్రజాజ్యోతి):** దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దేశంలోని 54 శాతం జనాభా ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పుకొచ్చారు. వ్యవసాయ రంగం దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని వివరించారు. అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయరంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న రైతులకు,

మిగతా 2లో..

## ఒక్క అవకాశం ఇస్తే తెలంగాణ సర్వనాశనం

**జూబ్లీహిల్స్ ప్రచారంలో రేవంత్‌పై కేటీఆర్ విమర్శలు**

**హైదరాబాద్,నవంబర్ 4(ప్రజాజ్యోతి):** రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. తెలంగాణను దివాళా తీయించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,

మిగతా 2లో..



## డ్రగ్స్ వాడకం.. వ్యాపారం

- ముషీరాబాద్ డాక్టర్ నిర్వాకం
- దాడిచేసి పోలీసులు డ్రగ్స్ స్వాధీనం

**హైదరాబాద్,నవంబర్ 4(ప్రజాజ్యోతి):** ముషీరాబాద్‌లో ఓ వైద్యుడి ఇంట్లో డ్రగ్స్ పట్టుబడటం తీవ్ర కలకలం రేపుతోంది. దాదాపు మూడు లక్షల విలువైన డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డాక్టర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ముగ్గురు యువకులతో కలిసి జాన్ పాల్ అనే డాక్టర్ ఢిల్లీ, బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పించి అమ్మకాలు సాగిస్తున్నారు. ముషీరాబాద్‌లో ఓ ఇంట్లో ఉంటూ డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్నాడు. పక్కా సమాచారంతో డాక్టర్ ఇంట్లో సోదాలు జరిపిన ఎక్సైజ్ ఎస్టీఎఫ్‌బీ బృందానికి భారీగా డ్రగ్స్ లభించింది. వైద్యుడి ఇంట్లో డ్రగ్స్‌ను చూసి

మిగతా 2లో..

## హిందూజా గ్రూప్ ఛైర్మన్ గోపీచంద్ కన్నుమూత

**హైదరాబాద్,నవంబర్ 4(ప్రజాజ్యోతి):** ప్రముఖ పారిశ్రామికవేత్త, హిందూజా గ్రూప్ ఛైర్మన్ గోపీచంద్ హిందూజా (85) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, లండన్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. నలుగురు హిందూజా సోదరులలో గోపీచంద్ రెండో వారు. పెద్ద సోదరుడు

మిగతా 2లో..

## అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్,నవంబర్ 4(ప్రజాజ్యోతి):** రాష్ట్ర మంత్రి అజారుద్దీన్‌కు ప్రభుత్వం శాఖ కేటాయించింది. అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 31వ తేదీన అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే.

మిగతా 12లో..

## టిప్పర్ వేగంతోనే బస్సుకు ప్రమాదం

- టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాద కారణం
- తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం
- చేవెళ్ల రోడ్డు ప్రమాదస్థలిని సందర్శించిన డీజీపీ
- దర్యాప్తులో పూర్తి వివరాలు తెలుస్తాయని వెల్లడి
- ప్రమాద ఘటనపై సుమోటోగా కేసు నమోదు



**హైదరాబాద్,నవంబర్ 4(ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జా గూడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తులో అన్ని విషయాలు వెల్లడవుతాయని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ బస్సు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం డీజీపీ శివధర్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. టిప్పర్ అతివేగంగా వచ్చి ఆర్టీసీ బస్సును ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. ప్రమాదం జరిగిన తీరు చూస్తే టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. ఇక రోడ్డు ప్రమాదానికి గురైన టిప్పర్ కండిషన్‌ను మెకానిక్ ద్వారా పరిశీలిస్తున్నా మన్నారు.

మిగతా 2లో..

# సంపాదకీయం

## పాక్‌ను ఎగదోసే పనిలో ట్రంప్ !

ట్రంప్‌కు పిచ్చిపట్టిందని ఎవరైనా అనుకుంటే పొరపాటే..ఎందుకంటే ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, ఆయన చర్యలు కేవలం భారత్‌ను టార్గెట్ చేస్తున్నవిగా గుర్తించాలి. భారత్ ఆర్థికంగా ఎదగడం ఒక ఎత్తయితే..సైనికపాటవంలో అమెరికాను ధిక్కరించే స్థాయికి చేరుకుంటుందన్న భయం కూడా కనిపిస్తుంది. ముఖ్యంగా ఆపరేసన్ సిందూర్‌లో భారత్ సైనిక పాటవం అజేయంగా నిలిచింది. పాక్‌కు అమెరికా ఇచ్చిన యుద్ధవిమానాలను కూడా తుత్తినియలు చేసింది. ఇదే ప్రధాన కారణంగా ట్రంప్‌ను నిద్రలేకుండా చేస్తోంది. అందుకే ఇటీవల ఆయన తీసుకున్న నిర్ణయాలన్నీ భారత్‌ను ఏకాకిని చేయాలన్న బలమైన సంకల్పంతో తీసుకున్నవేనని గుర్తించాలి. అన్నింటికి మించి పాక్‌ను బూచిగా చూపి బెదిరించాలన్న ధోరణి బాగా కనిపి స్తోంది. ఇందులో భారత్‌తో సమానంగా పాక్‌ను కూడ చేర్చి రెండు అణ్వాయుధ దేశాలు అంటూ పదేపదే వ్యాఖ్యానించారు. ఇప్పుడు పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందన్నారు. దంతా కూడా పాక్‌లో పాగావేసి, అక్కడి నుంచి అవసరమైతే భారత్, చైనాలపై దాడులకు దిగాలన్న కుయక్తులు పన్ను తున్నారు. అందుకే భారత్ వ్యతిరేక చర్యలకు ట్రంప్ స్పీడ్ పెంచారు. సుంకాలు కావచ్చు.. వీసాలు కావచ్చు, అక్కడ అనధికారికంగా ఉన్నవారిని వేధించి, వెక్కరించి తిప్పిపంపడం కావచ్చు..ఉద్యోగాల్లో భారీతయులను తొలగించాలన్న డిమాండ్ కావచ్చు..ఇవన్నీ కూడా ఆపరేషన్ సింధూర్ తరవాత తీసుకున్న గట్టి నిర్ణయాలు గా చూడాలి. తాజాగా అణ్వాయుధ పరీక్షలు చేస్తామని చెప్పడం ద్వారా పాక్ కూడా అ÷-వాయుధాలు పరీక్షిస్తోందని చెప్పడం కూడా కేవలం భారత్‌ను బెదిరించే చర్య తప్ప మరోటి కాదు. ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేసే అణ్వాయుధాలు అమెరికా వద్ద ఉన్నాయని స్వయంగా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఆదివారం నాడు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక నుండి అమెరికా అణ్వాయుధాలను పరీక్షిస్తుందని, చాలా దేశాలు అణు పరీక్షలు చేస్తున్నాయని అన్నారు. తమ వద్ద అత్యుత్తమమైన అణ్వాయుధాలున్నాయని, అయినా పెంచుకోవల్సిన అవసరం ఉందని అన్నారు. అవి ఎలా పని చేస్తున్నాయో పరీక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. చైనా, రష్యా, ఉత్తర కొరియా దేశాల వద్ద కూడా అణ్వాయుధాలున్నాయని, కాని వారు బయటకు చెప్పరని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి ఎటువంటి పరీక్షలు అమెరికా చేయలేదన్నారు. వారు అణు పరీక్షలు చేస్తున్నప్పుడు అమెరికా ఎందుకు చేయని దేశంగా ఉండాలని అన్నారు. ఆ దేశాలు రహస్యంగా భూగర్భంలో పరీక్షిస్తారు వాటి గురించి ప్రపంచానికి తెలియదని చెప్పుకొచ్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా, కేవలం పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందని చెప్పడంలో మతలబు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో పుతిన్, జిన్‌పింగ్ చాలా కఠినాత్ములు, బలమైన నాయకులు, తీవ్రంగా పరిగణించాల్సిన వ్యక్తులు అని వ్యాఖ్యానించారు. చైనాతో వాణిజ్య ఒప్పందం కుదిరింది కదా అని ఇంటర్వ్యూ చేస్తున్న జర్నలిస్టు ప్రశ్నించగా ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. 'మేము చైనాని ఓ కంట కనిపెడతాం. వారు అమెరికాను ఎల్లప్పుడూ కనిపెడ్తూ ఉంటారని అన్నారు. గత 8 నెలల కాలంలో 8 యుద్దాలను ఆపానని, భారత్, పాక్‌ల మధ్య అణుయుద్దాన్ని నివారించానని మరోసారి వ్యాఖ్యానించారు. ఇప్పటికే ట్రంప్ మీద స్వదేశంలో తీవ్రమైన వ్యతిరేకత వస్తోంది. విదేశాల్లో కుట్రలు చేస్తున్నారని, భారత్ లాంటి మిత్రదేశాన్ని దూరం చేసుకుంటున్నారని మండిపడు తున్నారు. ఇవేవీ ఆయన పట్టించుకోవడం లేదు. అంతెందుకు న్యూయార్క్ మేయర్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ట్రంప్ డెమొక్రాట్స్ సోషలిస్టు అభ్యర్థి జోహ్రాన్ మమ్దానిపై విమర్శలు చేశారు. అతను సోషలిస్టు కాదు, కమ్యూనిస్టు అని అన్నారు. 'మమ్దాని గెలిస్తే అధ్యక్షుడిగా నేనే నిధులు కేటాయించను. ఎందుకంటే న్యూయర్క్‌ను నడిపించేది కమ్యూనిస్టు అయినప్పుడు పంపించడం వృథా' అని అక్కసు వెళ్లగక్కారు. డెమొక్రాట్స్‌లో చెడ్డవారు, కమ్యూనిస్టులు ఉంటే నేను చెడ్డవారి పక్కనే నిలబడతానని మరో మేయర్ అభ్యర్థి క్యూమోను ఉద్దేశించి ట్రంప్ పేర్కొన్నారు. ఇలా రాజకీయంగా కూడా ట్రంప్ అమెరికాలో విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ ఇదే అవకాశంగా అణ్వాయు ధాలపై వ్యాఖ్యలు చేసింది. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణ్వాయు ధాలను పరీక్షిస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ స్పందించింది. ఈ విషయంపై పాకిస్థాన్‌కు చెందిన ఓ ఉన్నతాధికారి అంతర్జాతీయ మీడియాకు వివరణ ఇస్తూ.. తామెప్పుడు ఇతర దేశాల కంటే ముందుగా అణు పరీక్షలను పునరుద్ధరించబోమన్నారు. అణు పరీక్షలను నిర్వహించిన మొదటి దేశం పాక్ కాదని.. అదేవిధంగా అణు పరీక్షలను తిరిగి ప్రారంభించే మొదటి దేశంగానూ తాము ఉండబోమని స్పష్టం చేశారు. ఈ విషయంపై చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావో నింగ్ సైతం స్పందించారు. బాధ్యతాయుతమైన అణ్వాయుధ దేశంగా చైనా ఎల్లప్పుడూ ఆత్మరక్షణ అణువ్యూహాన్ని సమర్థిస్తుందన్నారు. అణు పరీక్షలు నిలిపివేయాలనే విషయంలోనూ తాము అదే నిబద్ధతకు కట్టుబడి ఉంటామన్నారు. అమెరికా చేస్తున్న అణు పరీక్షలను సమర్థించుకున్న ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నా యన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. ఇప్పుడు పరిస్థితులు మారాయని ట్రంప్ అన్నారు. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణుసామర్థ్యాలను పెంచుకుంటున్న నేపథ్యంలో మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిందిగా అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మొత్తంగా అమెరికా అణుపరీక్షల వ్యవహారం ఎలా ఉన్నా రష్యాచ,చైనాల సరసన పాక్‌ను కూడా చేర్చడం వెనక భారత్‌ను బెదరించే ధోరణిని ట్రంప్ ప్రకటించారు. ఎందుకంటే పాక్‌ను బల్లెంగా ఎగదోసే పనిలో ట్రంప్ బిజీగా ఉన్నాడని గుర్తించాలి. అందువల్ల ట్రంప్‌తో జాగ్రత్తగా ఉండాల్సిందే.

# కాంగ్రెస్ జెండా ఎగరబోతుంది

మొదటిపేజీ తరువాయి..

ఆడబిడ్డల కోసం కృష్ణ జలాలు హైదరాబాద్ తీసుకువచ్చారని, పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది పీజేఆర్ అని రేవంత్ రెడ్డి అన్నారు. అలాంటి పీజేఆర్ చనిపోతే.. ప్రత్యర్థిగా ఉన్న చంద్రబాబు కూడా పీజేఆర్ కుటుంబానికి మద్దతు ఇచ్చారని, కానీ కేసీఆర్ మాత్రం.. సెంటిమెంట్ లేదు.. ఏకగ్రీవం ఇచ్చేది లేదని పీజేఆర్ కుటుంబం మీద పోటీకి పెట్టారన్నారు. పీజేఆర్ కుటుంబంనీ కేసీఆర్ తన ఇంటి ముందు మూడు గంటలు కూర్చోపెట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా.. 'పాలేరులో రాంరెడ్డి వెంకట్ రెడ్డి చనిపోతే.. నారాయణపేట లో కృష్ణారెడ్డి చనిపోతే పోటీ పెట్టింది కేసీఆర్ కాదా.. ఆనాడు చేసిన తప్పులకు బీఆర్‌స్ నేతలు క్షమాపణ చెప్పాలి. ఆడబిడ్డ ఎవరికైనా ఆడబిడ్డనే.. నీ సొంత చెల్లెలి కి వాటా ఇవ్వాల్సి వస్తుందని చెల్లిని బయటకు పంపిన కసాయి కేటీఆర్ కాదా.. అని కెటిఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు. సొంత చెల్లెల్ని



బయటకు గెంటేసి నీచుడు కేటీఆర్.. మీ సొంత అన్న ఇట్లనే అవమానిస్తే.. ఊరుకుంటారా..? వేలకోట్లు కొల్లగొట్టుకున్న వ్యక్తి కేటీఆర్.. పావలా వంతు అయినా.. చెల్లికి ఇవ్వచ్చు కదా.. మహిళా సెంటిమెంట్ గురించి మాట్లాడుతున్నాడు.. ఐదేళ్లు మంత్రి పదవులు ఇవ్వకుండా అవమానించిన ది నువ్వు కాదా..? ఇందిరాగాంధీ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ నీ నడపలేదా.. సోనియా గాంధీ.. ప్రియాంక గాంధీ కాంగ్రెస్ నీ నడపడం లేదా..? పదేళ్లలో ఈ పనికి మాలిన వాడు రేషన్ కార్డు ఇచ్చాడా.. ఫార్మ్ హౌస్ లో మీరు ఏమైనా వాటా అడిగారా..? రేషన్ కార్డు ఒక్కటే కదా మీరు అడిగిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. మీతోనే నిరంతరం ఉండే నవీన్ యాదవ్ గెలిస్తే మీ వెంటే ఉండి సమస్యలు పరిష్కరిస్తాడని అన్నారు.

## హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్



మొదటిపేజీ తరువాయి..

కలగనున్నట్లు సీఎం కు జర్మనీ బృందం వివరించింది. హైదరాబాద్ లో ఇన్నోవేషన్ హబ్ గా తయారు చేసేందుకు సహకరించాలని జర్మనీ బృందాన్ని సిఎం ఈ సందర్భంగా కోరారు. హైదరాబాద్ లో జర్మనీ టీచర్లను నియమించి తెలంగాణ విద్యార్థులకు జర్మనీ భాషను నేర్పించేందుకు సహకరించాలని జర్మనీ కాన్సుల్ జనరల్ ను ముఖ్యమంత్రి కోరారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ జర్మనీ భాగస్వామ్యాన్ని కోరుకుంటోందన్నారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగంలో జర్మనీ కంపెనీలు పెట్టుబడులు పెట్టాలని కోరారు. వీటితో పాటు వొకేషనల్ ఎడ్యుకేషన్, స్కిల్ వర్క్ విషయంలో శిక్షణ అందించేందుకు సహకరించాలని కోరారు.

## టిప్పర్ వేగంతోనే బస్సుకు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

దాదాపు 40 మీటర్లు టిప్పర్ లాక్కెళ్లడంతో ఈ ప్రమాద తీవ్రత పెరిగిందని వివరించారు. ఈ ప్రమాద సమయంలో ఆర్టీసీ బస్సులో రైట్ సైడ్ కూర్చున్న వారు చాలా మంది తమ ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అయితే రోడ్డు మలుపు ఉంది కానీ.. అది యాక్సిడెంట్ అయ్యేంత తీవ్రంగా లేదన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన టిప్పర్ లారీ ఓనర్ లక్ష్మణ్ నాయక్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను ప్రభుత్వ పరంగా చూడకూడదని.. ఇది అందరి బాధ్యతగా చూడాల్సి ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదాలు పెద్ద సమస్యగా మారిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. చాలా మంది ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల కారణంగానే మరణిస్తున్నారని గుర్తు చేశారు. రోడ్డు మీద డ్రైవ్ చేసే వారు డిఫెన్స్ కండిషన్‌ను అంచనా వేసుకొని డ్రైవ్ చేయాల్సి ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలపై వచ్చే నెల నుంచి అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈ ప్రమాదాన్ని చేవెళ్ల ఏసీపీ విచారణ అధికారగా దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన అన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు. చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసింది. మీడియా ఛానల్స్, పలు పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా కమిషన్ చర్యలు తీసుకుంది. ఈ సంఘటనపై డిసెంబర్ 15లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని రోడ్లు రవాణా, భవనాల శాఖ, హోంశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీలకు కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీ, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజినల్ ఆఫీసర్ కు కూడా నివేదిక సమర్పించాలని హెచ్‌ఆర్‌సీ ఆదేశించింది. మరోవైపు చేవెళ్ల బస్సు ప్రమాదంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. ప్రమాదం జరిగిన స్థలాన్ని డీజీపీ శశిధర్ రెడ్డి, సీపీ అవినాష్ మహంతి, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు. ఃూగా... నిన్న(సోమవారం) తెల్లవారుజామున తాండూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఆర్టీసీ బస్సు చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. బస్సును కంకర లోడ్‌తో వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో లారీలో ఉన్న కంకర మొత్తం బస్సులో కుప్పగా పడిపోయింది. ఈ ప్రమాదంలో 19 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మరో 34 మంది గాయపడటంతో వారిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. టిప్పర్ అతివేగం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు.

## ఒక్క అవకాశం ఇస్తే తెలంగాణ సర్వనాశనం

మొదటిపేజీ తరువాయి..

మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి బతిమిలాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 700 మంది రైతులు ఆత్మహత్య చేసుకునే లాగా చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 165 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారన్ని ÷ర్ అయ్యారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. కేసీఆర్ హయాంలో అద్భుతంగా నడిచిన పాఠశాలలు మూతపడేలాగా చేశారని ఆక్షేపించారు. హస్తం పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 100 మంది గురుకుల విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. ఇవాళ హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్‌ను ఆగం చేశారని విమర్శించారు. ఆయనకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూలగొడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆఖరి స్థానంలో నిలబెట్టారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మనజీవన విధానంలో భాగం వ్యవసాయం

మొదటిపేజీ తరువాయి..

ఇన్నొవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించు కోవడమేనని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో అగ్రి బిజినెస్ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బలంగా నమ్ముతారని నొక్కిచెప్పారు. అందుకే అనేక పథకాలు రైతులకు మేలు చేసేలా రూపొందించారని తెలిపారు. ఈ ఏడాది చైనాను దాటేసి 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో భారతదేశం ప్రపంచంలోనే తొలిస్థానంలో నిలిచిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2015 మధ్యలో పాల ఉత్పత్తి 63 శాతం పెరిగిందని చెప్పు కొచ్చారు. ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ పాలు ఉత్పత్తి చేసే దేశంగా మనం నిలిచామని పేర్కొన్నారు. ఆత్మ నిర్భర భారత్ దిశగా దూసుకెళ్లేందుకు వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచలోనే తొలిస్థానంలో నిలిచామని వివరించారు. దేశంలో 26 మిలియన్ టన్నుల పప్పు ధాన్యాల ఉత్పత్తి జరుగుతోందని వెల్లడించారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా సరఫరా విషయంలో ఎన్ని ఇబ్బందులు తలెత్తినా ఆహార ధాన్యాలు సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వేరే దేశాలకు కూడా భారతదేశం నుంచి ఎగుమతి చేశామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలోని 80 కోట్ల మందికి ఉచితంగా 5 కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నామని తెలిపారు. పీఎం కిసాన్, పీఎం కృషి సించాయి యోజన వంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి. 2019లో పీఎం సమ్మాన్ నిధి యోజన ప్రారంభించినప్పటి నుంచి 11.8 కోట్ల మంది రైతులకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా చిన్న, మధ్య తరహా రైతులకు భరోసా దక్కిందని నొక్కిచెప్పారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు లబ్ది పొందుతున్నారని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు వరి ధాన్యం కనీస మద్దతు ధర భారీగా పెంచామని వెల్లడించారు.

## డ్రగ్స్ వాడకం.. వ్యాపారం

మొదటిపేజీ తరువాయి..

ఎక్సైజ్ పోలీసులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈజీగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ముగ్గురు స్నేహితులు కలసి డ్రగ్స్ దందా చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన ప్రమోద్, సందీప్, శరత్ అనే యువకులు.. బెంగుళూరు, ఢిల్లీ నుంచి డ్రగ్స్‌ను తీసుకొచ్చి.. డాక్టర్ జాన్‌పాల్ నివాసంలో పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. ఇందుకు డాక్టర్ సహకరించాడు. డాక్టర్ స్వయంగా డ్రగ్స్ వాడటంతో పాటు వాటిని అమ్మకాలు జరుపుతున్నట్లు ఎస్టీఎఫ్ టీం గుర్తించింది. డ్రగ్స్ దందాపై సమాచారం అందిన వెంటనే ఎస్టీఎఫ్ బృందం డాక్టర్ జాన్ పాల్ ఇంట్లో సోదాలు నిర్వహించారని.... ఈ సోదాల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడినట్లు ప్రదీప్ తెలిపారు. డాక్టర్ జాన్ పాల్ ఇంట్లో ఓజి కుష్, ఎండిఎంఎ, ఎల్ఎస్‌డి బాస్ట్స్, కొకైన్, గుమ్మస్, హాసిస్ ఆయిల్‌ను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ డ్రగ్స్ విలువ రూ. మూడు లక్షలు ఉంటుందని తెలిపారు. అయితే డ్రగ్స్ తెప్పిస్తున్న ప్రమోద్, సందీప్, శరతులు ప్రస్తుతం పరారీలో ఉండగా.. వీరిపై కూడా కేసు నమోదు అయ్యింది.

## రెండోదశ ఎన్నికల ఓటరు జాబితా సవరణ

మొదటిపేజీ తరువాయి..

తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రారంభమైందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆయా రాష్ట్రాల్లో ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ మొదలు పెట్టినట్లు తెలిపింది. ఓటర్ల జాబితా ప్రక్షాళనను బిహార్‌లో విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్న ఈసీ.. తాజాగా రెండో దశను ప్రారంభించినట్లు తెలిపింది. ఎస్ఐఆర్ రెండో దశలో ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరిలు ఉన్నాయని ఈసీ వెల్లడించింది. 321 జిల్లాలు, 1843 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దాదాపు 51 కోట్ల ఓటర్లను కవర్ చేయనున్నట్లు తెలిపింది. ఎన్యూమరేషన్ ప్రక్రియ నెల పాటు డిసెంబర్ 4 వరకు కొనసాగుతుందని, అక్టోబర్ 27 వరకు ఓటరు జాబితాలో ఉన్న ప్రతి ఓటరుకు సంబంధించి పాక్షిక వివరాలు ఎన్యూమరేషన్ ఫారంలో (ఈఎఫ్) ఉంటాయని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్‌లో నిరసనలు మొదలయ్యాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలో కోల్‌కతాలో భారీ స్థాయిలో నిరసన ప్రదర్శన కొనసాగింది. వచ్చే ఏడాదిలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దీన్ని ఓ రాజకీయ ఆయుధంగా ఉపయోగిస్తున్నారని దీదీ ఈ సందర్భంగా ఆరోపించారు.

## అమెరికా బాటలో కెనడా

మొదటిపేజీ తరువాయి..

అధికారులు తిరస్కరించారు. దీంతో భారతీయ విద్యార్థుల విషయంలో తీవ్రంగా వ్యవహరిస్తున్నట్లు అర్థం అవుతోంది. కెనడా ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ గణాంకాల ప్రకారం.. 2025 ఆగస్టులో భారతీయ విద్యార్థులు చేసుకున్న దరఖాస్తుల్లో 74 శాతం తిరస్కరణకు గురయ్యాయి. 2023లో ఆ మొత్తం 32 శాతంగా ఉంది. ఇదే సమయంలో చైనా విద్యార్థి వీసాల తిరస్కరణ రేటు 24 శాతంగా ఉండగా.. మిగతా దేశాల సగటు రేటు 40 శాతం మాత్రమే ఉండటం గమనార్హం. అంతర్జాతీయ విద్యార్థి వీసా కార్యక్రమాన్ని కఠినతరం చేసేందుకు కెనడా ప్రయత్నాలు కొనసాగిస్తోన్న తరుణంలో ఈ భారీ తిరస్కరణలు పెరిగాయి. మరోవైపు భారత్ నుంచి దరఖాస్తు చేసుకుంటున్న విద్యార్థుల సంఖ్య కూడా తగ్గిపోతోంది. విదేశీ విద్యకు అమెరికా తర్వాతి స్థానంలో ఉన్న కెనడా.. గతేడాది దాదాపు 10లక్షల మంది విదేశీ విద్యార్థులకు అవకాశం కల్పించింది. వీరిలో 41శాతం భారత్ నుంచే ఉండగా.. ఆ తర్వాతి స్థానాల్లో చైనా, వియత్నాం దేశాలు ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇక భారీ స్థాయిలో విద్యార్థి వీసాల దరఖాస్తులను కెనడా తిరస్కరించడానికి అక్కడి స్థానిక పరిస్థితులే కారణమని ఇమిగ్రేషన్ నిపుణులు అంచనా వేస్తున్నారు. నివాస కొరత, మౌలిక సదుపాయాల కల్పన ఇబ్బందిగా మారడం, స్థానిక ఖర్చులు విద్యార్థులు భరించగలరా? అన్న విషయాలపై ఆందోళనల నేపథ్యంలోనే కెనడా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. మరోవైపు అమెరికా, కెనడాలకు ప్రత్యామ్నాయం చూస్తున్న భారతీయ విద్యార్థులు జర్మనీ వైపు మొగ్గు చూపుతున్నట్లు మరో నివేదిక వెల్లడించింది.

## హిందూజా గ్రూప్ ఛైర్మన్ గోపీచంద్ కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

శ్రీచంద్ హిందూజా 2023లో మరణించిన విషయం తెలిసిందే. వ్యాపార వర్గాల్లో 'జీపీ'గా సుపరిచితుడైన గోపీచంద్, 1950లో తమ కుటుంబ వ్యాపారంలో అడుగుపెట్టారు. అప్పట్లో ఇండో-మిడిల్ ఈస్ట్ మధ్య ఒక ట్రేడింగ్ కంపెనీగా ఉన్న హిందూజా గ్రూప్‌ను తన సోదరులతో కలిసి బహుళజాతి వ్యాపార సామ్రాజ్యంగా మార్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం హిందూజా గ్రూప్ ఆటోమోటివ్, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఐటీ, హెల్త్‌కేర్, రియల్ ఎస్టేట్, మీడియా వంటి 11 రంగాల్లో విస్తరించి ఉంది. అశోక్ లేలాండ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎన్ఎక్స్‌టీ డిజిటల్ వంటివి ఈ గ్రూప్‌లోని ప్రముఖ బ్రాండ్లు. ఇటీవలే 'సండే టైమ్స్ రిచ్ లిస్ట్' 2025 ఎడిషన్‌లో గోపీచంద్ హిందూజా కుటుంబాన్ని బ్రిటన్‌లో అత్యంత సంపన్న కుటుంబంగా ప్రకటించింది. వారి నికర ఆస్తి విలువ 32.3 బిలియన్ పౌండ్లుగా అంచనా వేసింది. అయితే, 2021లో హిందూజా కుటుంబంలో ఆస్తుల వివాదం లండన్ కోర్టు వరకు చేరింది. తమను నిధులు, నిర్ణయాల ప్రక్రియ నుంచి అంకుల్స్ దూరం పెడుతున్నారని శ్రీచంద్ హిందూజా కుమార్తెలు వినూ, షాను ఆరోపించారు. దీనికి గోపీచంద్, ప్రకాశ్, అశోక్ సోదరులు స్పందిస్తూ.. "అంతా అందరిదీ, ఏదీ ఎవరిదీ కాదు" అని 2013లో చేసుకున్న ఒప్పందాన్ని ప్రస్తావించారు. ఈ వివాదం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

# రాష్ట్రములో ఏర్పాటు అయిన మెడికల్ కాలేజీల ఏర్పాటు కేసిఆర్ ఘనత







**మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి) :** రాష్ట్రములో ఏర్పాటు అయిన మెడికల్ కాలేజీల ఏర్పాటు కేసిఆర్ ఘనత అని, కేంద్ర ప్రభుత్వం ఒక్క నయా పైసా కూడా నిధులు ఇవ్వలేదని, కేవలం రాష్ట్ర బడ్జెట్ తోనే కెసిఆర్ అండతో వీటి నిర్మాణాలు జరుగుతున్నాయని, ఇవి దేశానికే దిక్సూచి మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 510 కోట్ల రూపాయలతో మంజూరు అయ్యి, నడిపెల్లి దివాకర్ రావు కృషితో మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండల్ గుడిపేట్ గ్రామంలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ భవనం ఈ నెల 11వ తారీకు ప్రారంభోత్సవ కానున్న సందర్భంగా భవన నిర్మాణ పనులను మంగళవారం మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, ఇతర బిఆర్ఎస్ నాయకులు సందర్శించి పరిశీలించారు . ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మాట్లడారు .ఉద్యమ నాయకుడైన కే.చంద్ర శేఖర్ రావు తొలి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన

**మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

తర్వాత తెలంగానాను అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశం తో తెలంగాణలో 33 జిల్లాలను ఏర్పాటు చేసి ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజి ఏర్పాటుతో ముందుకు వెళ్ళిన మహానుభావుడు కేసిఆర్ అని అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు అసెంబ్లీలో మంచిర్యాల చాలా విశాల ప్రాంతమని, ఇక్కడ మెడికల్ కాలేజి కావాలని కోరడం జరిగిందని , అలాగే అప్పటి ముఖ్యమంత్రి ఆలోచనలతో మొదట 7 మెడికల్ కాలేజీలను రాష్ట్రములో ఏర్పాటు చేయగా, అందులో మంచిర్యాలకు కూడా దాదాపు 510 కోట్ల నిధులతో మంజూరు అయిందని, ఇక్కడ కాలేజిని అందరికి అదుబాటులో ఉండే దిశగా దీనికి రూప కల్పన చేశారని, మంచిర్యాల నడి బొడ్డులో 32 ఎకరాలకు పైగా స్థలంలో కాలేజి నిర్మాణం జరుగుతున్నదన్నారు. అయితే మొదట మంజూరు ఆయినా 7 మెడికల్ కాలేజిలో 6 మెడికల్ కాలేజి లకు అనుమతులు వచ్చాయని, మంచిర్యాలకు మంజూరు అయిన మెడికల్ కాలేజి కి రాలేదని దాంతో ఎన్నో రకాల విమర్శలు చేశారని, ఇక్కడ కాలేజి రావడం ఇష్టం లేని వారు ఇక మంచిర్యాలకు కాలేజి రాదనీ ప్రచారం కూడా చేశారని అయితే అప్పటి మంత్రి హరీష్ రవు, తాను, అప్పటి ఇక్కడి ఎంపి అందరం డిల్లికి వెల్లి మెడికల్ బోర్డు దారా అనుమతిని తెచ్చామని తెలిపారు. నిరాటంకంగా పనులు శరవేగంగా నడిచి పనులు ప్రస్తుతం పూర్తీ అయ్యే దిశలో ఉన్నాయని అన్నారు . 4 సంవత్సరాల చదువు విద్యార్థులకు బ్రహ్మాండమైన కాలేజి అని, బాయ్స్, గర్ల్స్ హాస్టల్స్ కూడా విశాలంగా నిర్మించారని త్వరలోని కాలేజి అందుబాటులోకి రానున్నదని తెలిపారు. అలాగే మంచిర్యాల నడి బొడ్డులో 450 పడకల ఆసుపత్రి కూడా అతి త్వరలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంలో వీటికి కృషి చేసిన అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ ను అందరు అభినందించాలని అన్నారు.

# బీసీల 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు పరచాలి

**మంచిర్యాల బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు**





**మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి) :** విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ను 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లులను 9 వ షెడ్యూల్లో చేర్చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సత్వరం చర్యలు చేపట్టాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు కోరారు. ఈ మేరకు వ మంగళవారం మంచిర్యాల కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి, కేంద్రం పై ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లులను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, 42 శాతం రిజర్వేషన్స్‌లో ఉప వర్గీకరణ చేయాలని, అత్యంత వెనుకబడిన వర్గాలకు సామజిక న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించినా, మొదటి సంవత్సరంలో కేటాయించిన 9 వేల 200 కోట్లలో కేవలం 2 వేల 68 కోట్లను మాత్రమే ఖర్చు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి కోసం మొత్తం 2 లక్షల 40 వేల కోట్లు ఈ ఆర్థిక సంవత్సరం లోగా ఖర్చు చేయాలని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో చేసిన అన్ని హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో మెజార్టీ వర్గమైన బీసీ ప్రజల న్యాయమైన ఆకాంక్షలను నెరవేర్చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని వారు కోరారు. బీసీల ఆకాంక్షలు నెరవేర్చిన వారికే గద్దె మీద కూర్చుండే హక్కు ఉందన్నారు. అడిషనల్ కలెక్టరు చంద్రయ్య వీరి వినతిపత్రంను స్వీకరించి పై అధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ మేధావుల ఫోరం ఉమ్మడి జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, సామాజిక ఉద్యమ నాయకులు కామిల్ల జయరావు, షబ్బీర్ పాషా, బుస్స యాదగిరి, పాటి రాజు, ముద్రగడ రమేష్ పాల్గొన్నారు.

# వ్యాస రచనలో ఏ కులాన్ని, ఏ మతాన్ని, జాతిని, వర్గాన్ని గాని కించపరిచే విధంగా ఉండకూడదు

**మంచిర్యాల జిల్లా యువజన, క్రీడా అధికారి గుర్రాల హన్మంతరెడ్డి**



**మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి) :** జిల్లా స్థాయి యువజన కళాకారుల ఎంపిక -2026 జాతీయ యువజనోత్సవాల సందర్భంగా వ్యాస రచనలో ఏ కులాన్ని, ఏ మతాన్ని, జాతిని, వర్గాన్ని గాని కించపరిచే విధంగా ఉండకూడదని జిల్లా యువజన, క్రీడా అధికారి, మంచిర్యాల జిల్లా గుర్రాల హన్మంతరెడ్డి తెలిపారు. మంచిర్యాల జిల్లా స్థాయి యువకళాకారుల ఎంపిక ఈ నెల 6 న తెదేకి మార్చడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల పట్టణం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాటశాలలో ఉదయం 9 గంటల నుంచి నిర్వహించబడుతాయని, ఈ పోటీలో పాల్గొనదలచిన అభ్యర్థుల వయసు 15 నుంచి 29 సంవత్సరాల లోపు ఉండాలని, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారిని రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలకు పంపడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారు 10 జనవరి, 2026 నుండి 12 జనవరి 2026 వరకు న్యూఢిల్లీలో జాతీయ స్థాయిలో జరిగే యువజనోత్సవాలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ యువజనోత్సవాలలో నిర్వహించే అంశాల నియమ నిబంధనలను వివరించారు. జానపద నృత్యం గ్రూప్, జానపద పాటలు గ్రూప్, బృందంలో సభ్యుల సంఖ్య 10కి మించరాదని, ప్రదర్శనకు గరిష్ట కాలపరిమితి 15 నిమిషాలుప్రదర్శనకు గరిష్ట కాలపరిమితి 7 నిమిషాలని, భారత సంప్రదాయానికి అనుగుణంగా వుండాలని, భారత సంప్రదాయానికి అనుగుణంగా వుండాలని, సినిమా పాటలు అనుమతించబడవని, వాయిద్య పరి కరాలు అభ్యర్థులే తెచ్చుకోవాలన్నారు. లైవ్ ప్రదర్శన చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతున్నారు. కథా రచన (హిందీ లేదా ఇంగ్లీష్ లేదా తెలుగు) లో ఒక్కొక్కరు ఒక రచనను మాత్రమే సమర్పించాలని, వ్యాస రచన 1000 పదాల సముదాయంతో 60 నిమిషాలలో పూర్తి చేయాలని, ఏ కులాన్నిగాని, ఏ మతాన్నిగాని, జాతిని గాని, వర్గాన్ని గాని కించపరిచే విధంగా ఉండకూడదని, రచనలో అభ్యంతరకరంగా గాని, అస్పష్టం గాని లేదా అనుచిత వాక్యాలు ఉండకూడదని తెలిపారు. పెయింటింగ్ (థీమ్ :నాశ ముక్త్ యువ్" ఆర్ " యూత్ ఫర్ హేఅల్తి లైఫ్ స్టైల్), ఒకొక్కరు ఒక పెయింటింగ్ మాత్రమే సమర్పించాలని, ఎంట్రీ ఒరిజినల్ అయి ఉండాలని, పెయింటింగ్ ఏ 3 సైజు (11.7జ16.5) మరియు 90 నిమిషాలలో పూర్తి చేయాలని, పెయింటింగ్ ఏదైనా నిర్దిష్ట సంస్థకు లేదా ఏదైనా బ్రాండ్ పేరు ప్రాతినిధ్యం వహించకూడదని, పెయింటింగ్‌కు సంబందించిన శీర్షిక 20-30 పదాలు మించకూడదని, పెయింటింగ్ మెటీరియల్ మీరే వెంట తెచ్చుకోవాలని వివరించారు. ఇక ఉపన్యాసం వకృత్వం (హిందీ లేదా ఇంగ్లీష్)లో టాపిక్ ఎమర్జెన్సీ పీరియడ్ అండ్ వైలేషణ్ అఫ్ కానిస్టూషన్ ఇన్ ఇండియా అండ్ సేఫ్ గార్డింగ్ డెమో క్రసి వాల్యూస్‌లో ఇవ్వాలని, ఎంపిక చేయబడిన అంశం పై హిందీ లేదా ఇంగ్లీష్‌లో 7 నిమిషాలకు మించకుండా అనర్గళంగా మాట్లాడాలని, కవిత్వం (హిందీ లేదా ఇంగ్లీష్ లేదా తెలుగు)లో ఒక్కొక్కరు ఒక రచనను మాత్రమే సమర్పించాలన్నారు. వ్యాస రచన 500 పదాల సముదాయంతో 60 నిమిషాలలో పూర్తి చేయాలని, ఏ కులాన్నిగాని, ఏ మతాన్నిగాని, జాతినిగాని, వర్గాన్నిగాని కించపరిచేవిధంగా ఉండకూడదని, రచనలో అభ్యంతరకరంగా గాని, అస్పష్టం గాని లేదా అనుచిత వాక్యాలు ఉండకూడదన్నారు. జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో పాల్గొనే వారు వారి వివరాలను జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయము, ఎస్-28, ఐడి ఓసి, మంచిర్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయములో స్వయంగా లేదా dysomncl@gmail.com కు లేదా వాట్సప్ నెంబర్ 9963539234కు పేర్లు నమోదు చేసుకోవాలని మంచిర్యాల జిల్లా జిల్లా యువజన, క్రీడల అధికారి కోరారు.

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పథ సంచలన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే



నిర్మల్, నవంబర్ 04,(ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పథ సంచలన్ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు కాలనీల గుండా నిర్వహించిన పథ సంచలన్‌లో పాల్గొన్నారు. దేశ సేవలో అర్ ఎస్ ఎస్ పాత్ర ఎంతో కీలకమని అన్నారు. స్వయంసేవకులు ఎన్నో విపత్తుల్లో స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, ముఖ్య అతిథులు శ్రీరామ్ భరత్ జి, రిటైర్డ్ ఐపీస్ ఎమ్ కే సింగ్, చిటికేశ్ శ్రీనివాస్, నగర్ సంచాలక్ డా. ప్రమోద్ చంద్రారెడ్డి, స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ ఎఫ్ చెక్కుతో మెరుగైన చికిత్సకు చేయూత



సోన్,నవంబర్ 04(ప్రజా జ్యోతి) : హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సోన్ మండల్ గాంధీనగర్ గ్రామానికి చెందినమండల్ గాంధీనగర్ గ్రామానికి చెందిన అటక్ లాలాబాయి అనే మహిళకు మెరుగైన వైద్యం అందించాలని, వైద్యం కోసం రూ 2.75 లక్షల సిఎంఆర్ఎఫ్ ఎల్ ఓ సి చెక్కును నిర్మల్ జిల్లా బిజెఎల్పి నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మంగళవారం రోజున కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ పట్టాతో అన్యాయం

**న్యాయం కోసం స్థానిక తాసిల్దార్‌ను నిలదీసిన బాధితులు**



**ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా క్రైమ్ రిపోర్టర్ నవంబర్ 04 ప్రజాజ్యోతి :** కొమురం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండల స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నాకు అన్యాయం జరిగింది న్యాయం చేయాలని స్థానిక తహసీల్దారుని నిలదీసిన మండలంలోని కమన గ్రామానికి చెందిన లోబడే విమల భర్త పెంటు వీరికి మద్దతుగా స్థానిక మాజీ ఎంపీటీసీ జెడ్పిటిసి మాజీ సర్పంచులు మద్దతుగా నిలిచారు ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ మా భూమిని అక్రమంగా వేరే వారికి పట్టా చేసి ఇవ్వడం ఇంతవరకు సమంజసమని ఇందుకుగాను పెద్ద మొత్తంలో ముడుపులు చెల్లింపులు జరిగినట్లు ఆరోపించారు. స్థానిక తాసిల్దార్ వివరణ ఇట్టి విషయం పై బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు.

# మంచిర్యాల 16 మండలాల గ్రామాలకు వెళ్లే రహదారులు చెడిపోయి గుంతలు పడి ప్రమాదకరంగా ఉన్నాయి

**- బిజెపి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి**



**మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల 16 మండలాల నుంచి గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తిగా చెడిపోయి గుంతలు పడి చాలా ప్రమాదకరంగా ఉన్నాయని వీటిని తక్షణమే మరమ్మతులు చేయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రమాదాలు జరగకుండా చూడాలని బిజెపి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి, ఇతర పార్టీ నాయకులు డిమాండ్ చేశారు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ , జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌ల ఆదేశానుసారం, భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి మంగళవారం ఆధ్వర్యంలో మంచిర్యాల 16 మండలాల నుంచి గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తిగా చెడిపోయి గుంతలు పడి చాలా ప్రమాదకరంగా ఉన్నాయి వీటిని తక్షణమే మరమ్మతులు చేయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరుతూ మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్యకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తితో పాటు జిల్లా ఉపాధ్యక్షులు పబ్బతినేని కమలాకర్ రావు, శ్రీరాంపూర్ జోన్ సత్రం రమేష్ అధ్యక్షులు, గర్మిళ్ల జోన్ అధ్యక్షులు అమీరిశెట్టి రాజ్ కుమార్, గర్మిళ్ల జోన్ ప్రధాన కార్యదర్శి మేరడికొండ శ్రీనివాస్, గర్మిళ్ల జోన్ ప్రధాన కార్యదర్శి బింగి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు శ్రీరాంపూర్ రాచమల్ల సత్యనారాయణ, మద్ది సుమన్ యాదవ్ ప్రధాన కార్యదర్శి నస్పూర్ జోన్, బూర్ల చిరంజీవి ప్రధాన కార్యదర్శి నస్పూర్ జోన్, ప్రధాన కార్యదర్శి శ్రీరాంపూర్ బద్రి శ్రీకాంత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కబ్జాకోరుల భరతం పడుతున్నప్రజల ప్రశ్నించే గొంతుక

**- సూరన్న జర్నలిస్ట్, పుట్టిన రోజు శుభాకాంక్షలు.... - ప్రజాజ్యోతి చింతల మానేపల్లి రిపోర్టర్.. కుమ్మరి లింగయ్య..**



**చింతలమానేపల్లి, నవంబర్ 04, (ప్రజాజ్యోతి) :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలం గంగాపూర్ గ్రామం వాస్తవ్యులు, అన్నగారు దుప్త సురేష్ పుట్టిన రోజు సందర్బంగా ప్రజాజ్యోతి రిపోర్టర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు కుమ్మరి లింగయ్య తెలియజేశారు.నిరంతరం ప్రజల పక్షనా ప్రశ్నిస్తున్న గళం సూరన్న అన్నారు.ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకొంటూ శుభాకాంక్షలు తెలిపారు.

# జిజిహెచ్ ఆర్ఎంఓగా పదోన్నతి పొందిన డాక్టర్ బాలాజీకి ఘనంగా సన్మానం




**మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి) :** జిజిహెచ్ ఆర్ఎంఓగా పదోన్నతి పొందిన డాక్టర్ బాలాజీ ని బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మంగలవారం ఘనంగా సన్మానించారు .మంచిర్యాల పట్టణంలోని గౌతమి హాస్పిటల్ లో ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సంవత్సరాలుగా డాక్టర్ గా ఎంబిబిఎస్ ఎమ్మెస్ సర్జన్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల ప్రభుత్వం ఆర్ ఎం ఓ గా పదోన్నతి కల్పించడంతో బీసీ హక్కుల పోరాట సమితి పక్షాన హర్షం వ్యక్తం చేస్తూ సన్మానించారు. రాబోయే రోజుల్లో కూడా డాక్టర్ బాలాజీ సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు గడించి తాను ఎన్నుకున్న రంగంలో రాణించాలని, మరిన్ని పదోన్నతులు పొంది ఈ సమాజంలో మంచి గుర్తింపుతో పేరు ప్రఖ్యాతలు గడించాలని బీసీ సంఘంగా హర్షిస్తూ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, బీసీ నాయకులు పంపరి వేణుగోపాల్, మంచర్ల సదానందం, ఏదునూరి రమేష్, సూరన్న, కీర్తి బిక్షపతి, చలిమెల అంజయ్య,చంద్రగిరి చంద్రమౌళి,రాస మల్ల రాజేశ్వరి, ఇన్నారం కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# లారీ బైక్ ఢీ. ఒకరు మృతి

**మరొకరికి తీవ్ర గాయాలు**





**జన్నారం, నవంబర్ 4 (ప్రజాజ్యోతి) :** లారీ బైక్ ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది.ఎస్.ఐ గొల్లపెల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సింగరాయపేట గ్రామానికి చెందిన గిరిజనుడు అడాయి మారుతి(25) కూలీ పని చేస్తూ జీవనం సాగించేవాడు.రోజు మాదిరిగా మంగళవారం రోజు ఉదయం జన్నారం మండల కేంద్రానికి చెందిన చుక్క గంగాధర్ అనే వ్యక్తి వద్దకు మేస్త్రీ పనికి వెళ్ళాడు.ఉదయం 8.30 గంటల ప్రాంతంలో మేస్త్రి చుక్క గంగాధర్ ను తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని తాళ్లపేట వైపు వెళ్తుండగా ,లక్షెటిపేట నుండి జన్నారం వైపు వస్తున్న %జుఆ 39 ఏగ% 6579 నెంబర్ గల లారీ డ్రైవర్ అతివేగంతో అజాగ్రత్తగా నడుపుతూ చింతగూడ గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న ఆడాయి మారుతి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న మారుతి రోడ్డు ప్రక్కన ఎగిరిపడి తలకు తీవ్ర గాయాలు అవడంతో అక్కడికక్కడ మృతి చెందాడు. వెనక కూర్చున్న చుక్క గంగాధరికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం లక్షెటిపేట ఆసుపత్రికి తరలించారు. అతివేగంతో, అజాగ్రత్తగా లారీ నడిపి తన కొడుకు మృతికి కారణమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ కెలారీ బల రామకృష్ణ పై మృతుడి తండ్రి అడాయి భీము ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు.

# కార్తీక పౌర్ణమి వేళ దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు

**- భక్తుల రద్దీ దృష్ట్యా ముందస్తు భద్రతా ఏర్పాట్లు - భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు**



**నిర్మల్, నవంబర్ 04,(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు విచ్చేసే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని, పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ప్రధానంగా బాసర సరస్వతి దేవి ఆలయం,తానూర్ లోని విఠలేశ్వర స్వామి ఆలయం,కదిలి పాపహరేశ్వర ఆలయం,నిర్మల్ పట్టణంలోని నగరేశ్వర స్వామి ఆలయం, దేవర కోట దేవస్థానం, వెంకటాపూర్ లోని మహదేవ ఆలయం, శివకోటి మందిరాలు వంటి ప్రధాన దేవాలయాలలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు.ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ ఆలయాలకు వెయ్యికి పైగా భక్తులు విచ్చేస్తారని, అందువల్ల పోలీస్ శాఖ ముందస్తు చర్యలు తీసుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, పార్కింగ్ సదుపాయాలు, మహిళల భద్రతకు ప్రత్యేక సిబ్బంది, సీసీ కెమెరా పర్యవేక్షణ, పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలియ జేయడం జరిగింది.

# ఖానాపూర్‌లో కోతుల నివారణకు భారీ ర్యాలీ

**ఎమ్మార్వో, కమిషనర్లకు వినతి పత్రం**




**ఖానాపూర్ నవంబర్ 4 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో కోతుల బెడదతో ప్రజలకు అనేక ఇబ్బందులు లతోపాటు ప్రాణహాని కలుగుతున్న దృశ్య కోతులు నివారించేందుకు మంగళవారం గ్రామ ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించారు స్థానిక ఎన్టీఆర్ చౌక్ నుంచి తెలంగాణ చౌక్ మీదుగా ఎమ్మార్వో కార్యాలయం తో పాటు మున్సిపల్ కార్యాలయంమీదుగా కోతులను నివారించాలంటూ ర్యాలీగా వెళ్లి అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలోను మున్సిపల్ కమిషనర్ లకు వినతి పత్రలు సమర్పించారు. తాడో పేడో తెల్చేద్దాం కోతుల నివారణ చేసేద్దాం అడవిలో కోతులు ఊరిలో మనుషులు అడవి పండ్ల తోట అయితే కోతులు మన దరికి రావని ఊరు చల్లంగా ఉండాలంటే కోతులు అడవిలో ఉండాల్సిందేనని ప్రభుత్వమా మేలుకో కోతుల నివారణ చేసి పో పండ్ల చెట్లను పెంచండి కోతిని అడవికి పంపండి అంటు నినాదాలు చేశారు. కోతుల పునర్వాస కేంద్రానికి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పలు ఎకరాల తో కోతుల పార్కులు ఏర్పాటు చేయాలని కోతుల తరలింపువెంటనే చేపట్టాలని కోతులకు పిల్లలు కాకుండా నివారణ ఉపాయం చేయాలని డిమాండ్ చేశారు. కోతులు అడవికి పోవాలంటే అడవిలో పండ్ల చెట్లు ఉండాల్సిందేనంటు ఊరేగింపు తీశారు ఈ కార్యక్రమంలో కోతుల నివారణ ఉద్యమకారులు అమంద శంకర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ విడిసి అధ్యక్షులు బిసి రాజన్న అల్లాడి వెంకటేశ్వర్లు నందిరామయ్య కిషన్ రెడ్డి కార్ంగుల సుమన్ సల్ల చంద్రహాస్ ఎనగందుల నారాయణ ఎం ఏ వకీల్ లక్ష్మణ్ శ్రీనివాస్ పుప్పల ఉపేందర్ సంజీవరావు బిసి రమేష్ ప్రణయ్ గంగన్న సంద పోశెట్టి తో పాటు పలువురు వ్యాపారులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల మద్దతు

– బిజెపి కెబీ ఒబిసి మోక్ష రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప



గండిడ్ నవంబర్ 04 (ప్రజా జ్యోతి) ఈరోజు జూబ్లీహిల్స్ ప్రచార కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం ఓబిసి మోక్ష ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయం ఖాయమని అన్నారు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియోగం చేసుకుంటూ చిరు వ్యాపారులు ఆర్థికంగా ఎదగాలని జూబ్లీహిల్స్ ప్రజలందరూ కలసి లంకల దీపక్ రెడ్డి గెలిపించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కానుకగా ఇద్దామని అన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మహబూబ్ నగర్ నవంబర్ 04 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) పత్తి రైతులు పత్తిని ఆరబెట్టుకుని నిర్ణీత తేమశాతం ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మంగళవారం ఆమె మిడ్జిల్ మండలం రాణిపేట గ్రామంలో పద్మనాభ కాటన్ ఇండస్ట్రీస్ సిసిఐ ద్వారా ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరైన తేమ శాతం 8 నుండి 12 మధ్య వచ్చిన వెంటనే సి సి ఐ అధికారులు పత్తిని కొనుగోలు చేయాలని కోరారు. పత్తిని ఓవర్ లోడ్ లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. మంచు కురుస్తున్నందున పత్తిని ఆరబెట్టుకొని పూర్తిగా ఎండిన తర్వాతే కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ పులి రాజు తదితరులు ఉన్నారు.



# అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరం

– బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





వనపర్తి ప్రతినిధి, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని, వాటిని నివారించే బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని పాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని చెప్పారు. బాల్య వివాహాల చట్టం ప్రకారం బాల్య వివాహాలను చేస్తే తల్లిదండ్రుల పైనే కాకుండా వివాహానికి హాజరైన వారు, ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులని తెలియజేశారు. బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం తెలిసి అధికారులకు తెలియజేయకపోవడం కూడా తప్పేనని అన్నారు. గ్రామస్థాయిలో బాల్యవివాహాలను కట్టడి చేయడంలో ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్ల పాత్ర కీలకమని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు, గాని చిన్నారుల పైన వేధింపులు గాని సమాచారం తెలిస్తే 1098 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేసి సమాచారం తెలియజేయాలని సూచించారు. పాలెం గ్రామంలో గత రెండేళ్లుగా ఒక్క బాల్య వివాహం కేసు కూడా నమోదు కాలేదని ఇది అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిలో ఉద్యోగులు ఉంటే వారి ఉద్యోగాలను కోల్పోవడం జరుగుతుందని చెప్పారు. అమ్మాయిలను బాగా చదువుకోనిస్తే జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. పాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని గత సంవత్సరం జిల్లాలోని అత్యుత్తమ మార్కులు కనబరిచిందని అలాంటి అమ్మాయిలను ప్రోత్సహిస్తే పదిమందికి ఆదర్శంగా నిలుస్తారని చెప్పారు. అలాకాకుండా బాల్యవివాహాలు చేస్తే జీవితంలో ఎత్తుకు ఎదగలేరని, అంతేకాకుండా ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డిపిఓ తరుణ్ చక్రవర్తి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, డిసిపిఓ రాంబాబు, కొత్తకోట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వినీత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





వనపర్తి ప్రతినిధి, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.హామంగళవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని పాలెం, కానాయిపల్లి గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్దేశించిన రిజిస్టర్లు నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అదేవిధంగా కలెక్టర్ స్వయంగా తేమ శాతాన్ని పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన వెంటనే సీరియల్ నెంబర్ల వారీగా ఎంత దాన్యం తెచ్చారు, ధాన్యం తేమ తెచ్చిన రోజు ఎంత ఉంది అనే వివరాలు రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే కేటాయించిన మిల్లుకు ధాన్యాన్ని వెంటనే లోడ్ చేసి పంపించేయాలని సూచించారు. ఇక వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సన్న రకం వరి ధాన్యాన్ని దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గతంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన వారు మాత్రమే కొనుగోళ్ళ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమంసాగు రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు నేస్తం కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని కలెక్టర్ పేర్కొన్నారు.హాకొత్తకోట మండల పరిధిలోని పాలెం గ్రామంలో రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం వీడియో ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్థానిక రైతులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వరి, మొక్కజొన్న, వేరుశనగ పంటలకు ఏర్పడే తెగుళ్ల నుంచి ఎలా కాపాడుకోవాలనే అంశంపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి నిపుణులు మెలకువలు తెలియజేయగా రైతులు వీక్షించారు. డి సి ఓ రాణి, డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, డి ఎం జగన్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వినీత్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలి

– అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్



వనపర్తి ప్రతినిధి, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): ఎస్సీ, ఎస్టీ వర్గాలపై దాడులు జరిగితే వారికి సకాలంలో న్యాయం జరిగేలా, పరిహారం అందేలా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, డిఎస్పి ఉ మామహేశ్వర రావు తో కలిసి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల చివరి వారంలో మండలాల్లో నిర్వహించే 'సివిల్ రైట్స్ దినం' ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొనాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ వర్గాలకు సంబంధించిన పిల్లలు విద్యకు దూరం కాకుండా నిరంతర విద్యను కొనసాగించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సభ్యులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై అంటరానితనం, దాడులు జరిగితే వారికి సకాలంలో న్యాయం జరిగేలా, పరిహారం అందేలా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఏవైనా సమస్యలు ఉంటే ఎస్సీ, ఎస్టీలు ప్రజావాణిలో కూడా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలియజేశారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సభ్యులకు సూచించారు. ఎస్సీ ఎస్టీలపై ఎవరైనా అంటరానితనం ప్రదర్శించడం, లేదా దాడులు చేయడం చేస్తే పోలీస్ స్టేషన్లో తప్పనిసరిగా చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీల హక్కుల గురించి, చట్టాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్, ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు భోజరాజు, వీరప్ప, విశ్వం బాబు, వెంకటేష్, వెంకటేష్ గౌడ్, ఖమర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఆదుకునే వాళ్లే స్నేహితులు



గండీడ్ నవంబర్ 04 (ప్రజా జ్యోతి) గండిడ్ గ్రామానికి చెందిన కుమ్మరి గుండప్ప రాత్రి చనిపోవడం జరిగింది వారి మరణ వార్త తెలుసుకున్న మిత్రులు గండిడ్ జెడ్పి హెచ్ఎస్ 1999-2000, బ్యాచ్ స్నేహితులంతా కలసి వారికి నివాళులు అర్పించి 39000 రూపాయలు మిత్రుని కుటుంబీకులకు ఖర్చుల నిమిత్తం ఇచ్చి సహాయం చేయడం జరిగింది.

# జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లుల ద్వారా పత్తి కొనుగోళ్లు చేయాలి

– జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను




నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 04 (ప్రజా జ్యోతి) నారాయణ పేట జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను సూచించారు. తెలంగాణ కాటన్ జిన్నింగ్ మిల్లుల సంఘం ఈ నెల 6 మార్కెట్ యార్డులలో మిల్లులు మరియు ప్రైవేట్ కొనుగోళ్లను మూసివేయాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో నారాయణ పేట జిల్లా లోని జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 7 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని, వాటిలో ఇప్పటివరకు 5 మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోళ్లు జరుగుతున్నాయని, పత్తి రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మిగతా 2 మిల్లులలో కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పత్తిని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సీసీఐ సంస్థ ప్రతినిధులను కోరారు. దీనిపై స్పందించిన సీసీఐ జిల్లా ప్రతినిధులు తమ ఉన్నతాధికారుల కు సమాచారం ఇస్తామని, తప్పనిసరిగా మిగతా రెండు మిల్లులలో కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి వస్తుందని, కపాస్ కిసాన్ యాప్ లో కూడా మొన్నటి వరకు 12 క్వింటాళ్ల లెక్కనే చూపించిందని, కానీ తాజాగా 12 క్వింటాళ్ల కు బదులు కేవలం 7 క్వింటాళ్ల లెక్క చూపుతోందని ఇది అటు రైతులకు, ఇటు పత్తి రైతులకు సమస్య గా మారిందని మిల్లర్లు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కొనుగోళ్లలో స్లాట్ బుకింగ్ పద్ధతిని కూడా ఎత్తివేయాలని మిల్లర్లు కోరారు. స్పందించిన రెవెన్యూ కలెక్టర్ అది కేంద్రం పరిధిలోని వ్యవహారమని ఏమీ చేయలేమని, కానీ ఈ సీజన్ లో కపాస్ కిసాన్ మొబైల్ యాప్, స్లాట్ గురించి జిల్లా రైతులకు అవగాహన కల్పిస్తే, వచ్చే సీజన్ లో రైతులకు స్లాట్ బుకింగ్ ఇంకా సులువు అవుతుందన్నారు. రైతులు మంచి నాణ్యత గల పత్తిని ఆరబెట్టుకొని 8% నుండి 12 తేమ శాతం ఉ ండేలా సి. సి. ఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వచ్చి మద్ధతు ధర పొందాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, సిపిఓ యోగానంద్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని బాలామణి, అగ్నిమాపక శాఖ అధికారి సురేష్ రెడ్డి, ఎస్.ఐ. గాయత్రి, సీసీఐ ప్రతినిధులు అనూప్ మిశ్రా, శ్రీనివాస్ రావు, మార్కెట్ కార్యదర్శి భారతి, సూపర్ వైజర్ లక్ష్మణ్, మిల్లర్లు శ్రీనివాస్, పవన్ లాహోటీ, తమన్న, రాహుల్ జై, ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోకి

## రోడ్డుపై వెళ్లే వర్షపు నీరును మళ్ళించడానికి ఏర్పాట్లు





కొల్లాపూర్ నవంబర్ 4. ప్రజాజ్యోతి. మునిసిపల్ పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలోకి వర్షపు నీరు రోడ్డుపై వచ్చే నీరు పాఠశాల ఆవరణలోకి వెళ్లడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నిర్మాణం కోసం ప్రహరీ గోడకు రంధ్రం పెట్టి పాఠశాల ఆవరణలోకి వర్షపు నీరు వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయడం దురదృష్టకరం ఇది కొల్లాపూర్ పాలన ఈ విషయంపై మున్సిపల్ అధికారులు స్పందించాలి గతంలో ఉన్న ఊరు చెరువుకు వెళ్లే పాఠశాలను యధావిధిగా ఏర్పాటు చేస్తే బాగుంటుంది అలాంటిది ఎవరి స్వలాభం కోసమో లక్ష రూపాయలు పీఆర్ కెళ్ళి నిధులు పెట్టి ఆ నిర్మాణం చేపట్టడం విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయి ఈ విషయాలను సంబంధిత అధికారులు పరిశీలించాలని కాలనీవాసులు పాఠశాల విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు



కొల్లాపూర్ నవంబర్ 4 ప్రజా జ్యోతి. రాష్ట్ర ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ఎన్నిక పట్ల ఉన్న శ్రద్ధ విద్యార్థుల జీవితాలపై లేదని మండిపాటు.కొల్లాపూర్ లో ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు క్యాంప్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ.నేతలు,విద్యార్థులు బైఠాయింపు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రి క్యాంప్ కార్యాలయ సిబ్బందికి అందజేసిన ఎస్ఎఫ్ఐ నేతలు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శులు ఎం.ఆది,ఎం.తారసింగ్, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.శివ వర్మ, ఎస్ఎఫ్ఐ వనపర్తి,నాగర్ కర్నూల్ జిల్లా నేతలు వీరన్న నాయక్, కార్తీక్, శివప్రసాద్,హేమంత్, వి.కార్తిక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలతోనే జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుస్తారు - మాదాసి శ్రీధర్



**ఆత్మకూర్, నవంబర్ 4 (ప్రజాజ్యోతి) :** రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వంగా కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాల ఆధారంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుస్తారని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాలతో, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్

### ఎమ్మెల్యే రేవూరి ఆదేశాలతో ఇంటింటి ప్రచారం

సూచనల మేరకు మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగళరావు నగర్, ఎర్రగడ్డ, జవహర్ నగర్ కాలనీల పరిధిలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ.. "గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ ప్రజలు నీరు, డ్రైనేజ్, విద్యుత్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అభివృద్ధి చేయని బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు సిగ్గు లేకుండా ఓట్ల కోసం తిరుగుతున్నారు" అని విమర్శించారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించగా, బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు అడ్డుపడటం దురదృష్టకరమని ఆయన



తెలిపారు. బీసీ బిడ్డలు ఈ రెండు పార్టీలను తన్ని తరిమేయాలని ప్రజలను పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని శ్రీధర్ కోరారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూస్తుంటే నవీన్ యాదవ్ విజయం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రేగుల రాజు, క్రాంతి స్థానిక, సాగర్, సతీష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంటల నష్టం వివరాలను నమోదు చేయండి

**- దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి - హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**







**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 04, (ప్రజాజ్యోతి) :** భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించే వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు త్వరగా నమోదు చేసి నివేదికను అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు, ముప్పారం గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, రోడ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ధర్మసాగర్ దేవునూరు ప్రధాన రహదారితో పాటు అంతర్గత రోడ్లు, వంతెన, వరి పంటలు దెబ్బతినగా కలెక్టర్ నడుచుకుంటూ వెళ్లి అధికారులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. రోడ్ల మరమ్మతు పనుల గురించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. గ్రామంలో పంట నష్టం, రోడ్ల నష్టం పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ సుమారుగా అర కిలోమీటరు మేర నడుచుకుంటూ వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలో వేసిన వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు ఎంత మేరకు నష్టం జరిగిందని వివరాలను వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులకు చెందిన పంట పొలాలు నీట మునిగి దెబ్బతిన్న వరి పంటను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి జరిగిన పంటల నష్టం గురించిన వివరాలను స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్ లో దెబ్బతిన్న పంటల వివరాల నమోదు చేస్తున్న సమాచారాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరాలను సర్వే నంబర్లు, రైతుల వారీగా వివరాలను నమోదు చేయాలన్నారు. వరదలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారానికి నివేదిక అందించాల్సి ఉండగా వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం అంచనా వివరాలను త్వరగా అందజేయాలన్నారు. అక్కడినుండి ముప్పారం గ్రామానికి చేరుకొని గ్రామంలో దెబ్బతిన్న పంటలు, రోడ్లను పరిశీలించారు. గ్రామంలో తీవ్రమైన వరద ధాటికి రోడ్లు బాగా దెబ్బతినగా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో దెబ్బతిన్న పంటల వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. వరదలతో పశు సంపదకు జరిగిన నష్టం గురించిన వివరాలను కలెక్టర్‌కు తెలియజేశారు. వరద తాకిడికి సుమారు 450 క్వింటాళ్ల వరి ధాన్యం కొట్టుకుపోయిన వివరాలను తెలియజేశారు. స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడి వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలకు జరిగిన నష్టం గురించి తెలుసుకున్నారు. స్థానిక చెరువు నుండి వచ్చిన వరద నీటితో దెబ్బతిన్న రోడ్లను, పంట నష్టాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు వెంటనే ప్రారంభించాలని, అందుకు సంబంధించిన ప్రతిపాదిత అంచనాల నివేదికను అందజేయాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ధర్మసాగర్ రిజర్వాయర్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రిజర్వాయర్‌కు ఎంత ఇన్ ఫ్లో వస్తుందని, రిజర్వాయర్ కెపాసిటీ, అవుట్ ఫ్లో గురించి నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గత నెల 29వ తేదీన రిజర్వాయర్‌లో ఉన్న నీటి సామర్థ్యం, ఇతర వివరాలను కలెక్టర్ కు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ ఈఈ ఆత్మారామ్, డిఈ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ మంగీలాల్, ధర్మసాగర్ తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఏవో రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పంటనష్ట సర్వేను పూర్తి చేయాలి

- వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరణ చేయాలి
- ఇండ్లు దెబ్బతిన్న కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ 05 నవంబర్ (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌తో కలిసి ధర్మసాగర్, వేలేరు మండలాల్లో భారీ వర్షాలతో నష్ట పోయిన పంటలు, రోడ్ల నష్టంపై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశంపంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు చేపట్టిన సర్వేను త్వరగా పూర్తి చేయాలని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి ధర్మసాగర్ వేలేరు మండలాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కలిగిన పంటలు రోడ్ల నష్టంపై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ధర్మసాగర్, వేలేరు మండలాల్లో భారీ వర్షాలతో వివిధ పంటలు, పశు సంపద, రోడ్లు, కల్వర్టులు దెబ్బతిన్న వివరాలను, ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు, పంట నష్ట వివరాల నమోదు, తదితర వివరాలను సంబంధిత శాఖల అధికారులు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భారీ వర్షాలతో నీటి సామర్థ్యం ఎక్కువగా ఉన్నందున ధర్మసాగర్ రిజర్వాయర్ గేట్స్ ఎత్తాలన్నారు. భారీ వర్షాలు రెండు రోజులపాటు ఉన్నందున సాగునీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు చేపట్టాలన్నారు. క్లౌడ్ బరస్ట్ వరంగల్ లోనే చూపిస్తున్నందున రిజర్వాయర్ గేట్స్ నుండి నీటి విడుదల చేయాలన్నారు. పంటల నష్టం వివరాలను రైతులకు ఇబ్బందులు కలగకుండా నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతుల



పరిస్థితి అధ్వానంగా మారిపోయిందని, నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా లిబరల్ గా పంట నష్ట వివరాలు నమోదు చేయాలి. పలు గ్రామాలలో రైతులు ఆరబోసిన ధాన్యము కొట్టుకుపోయిందని, అలాగే తడిసిన ధాన్యముని బాయిల్డ్ మిల్లులకు తరలించాలన్నారు. వర్షాలు ఉన్నందున వెంటనే కొనుగోలు చేయాలని డీఆర్డీవో మేన శ్రీను ను ఆదేశించారు. పశు సంపద నష్టపోయిన వారిని వెంటనే ఆదుకునేందుకు ప్రతిపాదనలు అందజేయాలన్నారు. రెండు మండలాల్లో ఇండ్లు కోల్పోయిన బాధితులకు అరతల మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని, వెంటనే ప్రతిపాదనలు అందించాలని అధికారులకు సూచించారు. పంట నష్టం సర్వే మూడు రోజుల్లో పూర్తి చేయాలి ధాన్యం కొట్టుకుపోయిన రైతులకు పంట నష్టం కింద పరిహారం అందించేందుకు వారి వివరాలను నమోదు చేయాలన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకునేవిధంగా వ్యవసాయ అధికారులు సర్వే చేయాలన్నారు. ధర్మసాగర్, వేలేరు మండలాల్లో దెబ్బతిన్న రోడ్లను వెంటనే తాత్కాలిక పునరుద్ధరణ చర్యలలో భాగంగా మరమ్మతులు చెప్పటాలన్నారు. రోడ్లపై ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. ఉనికిచర్ల నుండి రాపాకపల్లి వరకూ రోడ్డు బాగా లేదని దాన్ని బాగు చేయాలన్నారు. ప్రతిసారి సమస్య ఎదురవుతున్న పరిస్థితుల కారణంగా దేవునూరు లో లెవెల్ కాజ్ ను హై లెవెల్ కాజ్ గా చేస్తే ఇబ్బందులు తప్పుతాయని అన్నారు. వాగు కు హద్దులు నిర్ణయించాలన్నారు. దెబ్బతిన్న రోడ్లను బుధవారం నుండి ప్రారంభించి వారం రోజుల్లో తాత్కాలిక పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వేలేరు -కొత్తకొండ ల ఉన్న రోడ్డు స్ట్రెంతెనింగ్ చేయడం తో పాటు కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనాలు సిద్ధం చేయాలని పీఆర్ అధికారులకు సూచించారు. వేలేరు పాఠశాల సమీపంలో ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలన్నారు. అధికారులు మరింత బాధ్యతగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. పేద ప్రజల పట్ల బాధ్యత గా పనిచేసే అధికారులు అంటే తనకు ఎంతో ఇష్టం అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పంటలు, రోడ్లు, పశు సంపద నష్టం పై సంబంధిత శాఖల అధికారులు అంచనాలను త్వరగా అందజేయాలన్నారు. పాక్షికంగా, పూర్తిగా ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రతి పాదనలు అధికారులు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,డిఆర్డిఓ మేన శ్రీను, పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారాం, ఇరిగేషన్ ఈ మంగీలాల్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ధర్మ సాగర్, వేలేరు తహసీల్దార్లు సదానందం, కోమి, ఎంపీడీవోలు అనిల్ కుమార్, లక్ష్మీ ప్రసన్న, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి,సాగు నీటిపారుదల, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మైలారం మడేలయ్య స్వామి గుడికి 20,000 రూపాయలు విరాళం

**- ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి నవంబర్ 4 ప్రజాజ్యోతి :** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో రజక కులస్తుల వినతి మేరకు వారి కులదైవం మడేలయ్య గుడికి టైల్స్ వేయ దానికి సహాయం కావాలని సంఘము నాయకులు కోరగా తక్షణమే స్పందించి మడెలయ్య స్వామి గుడి నిర్మాణనానికి ఎస్ఆర్ఆర్ ఆధ్వర్యంలో మంగళవారం 20,000 రూపాయలు సంఘము నాయకులకు అందించినారు. ఈ విరాళాన్ని ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి వారికి అందించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ, ఫౌండేషన్ ప్రతినిధిలు లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, నరేష్ నాయుడు, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి, సురేందర్ రెడ్డి ,రజక సంఘము నాయకులు గుడెల్లి వెంకటయ్య, యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజాసేన ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణీ



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ప్రజాసేన ఆధ్వర్యంలో మంగళవారం ఉమెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ సాధించిన మహిళా మహారాణులకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ మాట్లాడుతూ.. భారత్ ను ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిపి దేశ పౌరుషాన్ని,మంచితనం మానవత్వాన్ని ప్రపంచ దేశాలకు మరోమారు తెలిసేలాచేశారని కొనియాడారు. మహిళా క్రికెటర్స్ కు దేశమంతా ఘన స్వాగతం జేజేలు పలుకుతున్నారని,ఈ దేశ ఔన్నత్యాన్ని ఐక్యతను అన్ని క్రీడలలో సత్తా చాటాలని ప్రపంచానికి తెలిసేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా పాస్టర్స్ సీనియర్ యూనియన్ అధ్యక్షుడు పోగుల సుదర్శన్ రావు, పాస్టర్ ఐజాక్ కుమార్ పాల్ పాస్టర్,కాంగ్రెస్ నాయకుడు బొచ్చు సమ్మయ్య,సీమోన్, ప్రభుచిత్తం,క్రైస్తవనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోచారంలో విషాదం

**పిడుగుపాటుతో రైతు దుక్కిటేద్దు మృతి**





**పరకాల, నవంబర్ 04, (ప్రజాజ్యోతి) :** పరకాల మండలం పోచారం గ్రామంలో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో పాటు పిడుగులు పడడంతో పోచారం గ్రామానికి చెందిన కోస మహిపాల్ రెడ్డి (49) అనే రైతు తన వ్యవసాయ భూమిలో పనులు చేస్తుండగా ఒక్కసారిగా భారీ వర్షం రావడంతో తన దుక్కిటేద్దుల దగ్గరికి పోయి ఎద్దులను కట్టివేస్తున్న క్రమంలో ఒక్కసారిగా పిడుగు పడటంతో ఒక ఎద్దుతో పాటు రైతు మృతి చెందడం జరిగింది. మహిపాల్ రెడ్డికి భార్య, ఒక కొడుకు ఉన్నారు. రైతు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## సకల దేవతల అనుగ్రహ పూజ

**పరకాల, నవంబర్ 04, (ప్రజాజ్యోతి) :** కార్తీక మాస మహా రుద్రయాగ సమితి, కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పరకాల శ్రీ కుంకుమేశ్వర ఆలయ ప్రాంగణంలో నవంబర్ 17న జరుగు మహా రుద్ర యాగం విజయవంతంగా జరిగేందుకు పరకాల పట్టణంలోని అన్ని దేవాలయాలను దర్శించుకుని పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, తోట రవి, గోవింద సంధ్యా సత్యనారాయణ, మహా రుద్ర యాగ సమితి అధ్యక్షులు ఎర్ర లక్ష్మణ్, కన్వీనర్ గందే రవి, కో కన్వీనర్ ఆముదాలపల్లి అశోక్, కమిటీలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## రుద్రేశ్వర స్వామికి మహాబిల్వార్చన

**- స్వామివారి పూజలో ఉపకమిషనర్ సంధ్యారాణి**





**హనుమకొండ 05 నవంబర్ (ప్రజాజ్యోతి) :** చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయాన్ని మంగళవారం వరంగల్ జిల్లా ఫిఫ్త్ జోన్ ఉప కమిషనర్ సంధ్యారాణి దేవాలయాన్ని సందర్శించారు వారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి రుద్రేశ్వర స్వామి వారికి మహా బిల్వార్చన నిర్వర్తించిన అనంతరం ఆలయ నాట్య మండపంలో స్వామివారి శేష వస్త్రం తీర్థప్రసాదాలు అందించి మహా ఆశీర్వచనం చేయడం జరిగింది. తదనంతరం ఆలయంలో జరుగుతున్న కార్తీక పౌర్ణమి ఏర్పాట్లను పరిశీలించారు ఉప కమిషనర్ శ్రీ సంధ్యారాణి మాట్లాడుతూ రేపు జరగబోయే కార్తీక పౌర్ణమి వేడుకలకు దేవాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా క్యూలైన్లను లైటింగ్ పారిశుధ్య ఏర్పాట్లను మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశామని భక్తులు ఆధ్యాత్మిక భావనతో క్యూ పద్ధతి పాటిస్తూ స్వామి వారిని దర్శించుకోవాలని అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లు అన్ని చేశామని ఆమె తెలిపారు. ఆలయ కార్య నిర్వాహణాధికారి డి అనిల్ కుమార్ ఆలయ అర్చకులు తదితరులు ఉన్నారు.

## ఇది ప్రజా ప్రభుత్వమా? ప్రజలను వేధించే ప్రభుత్వమా?

**- రైతన్న గోడు పట్టించుకోని ప్రభుత్వం - రైతు రాజు అయ్యేది ఎప్పుడు**

**- కన్నీరు కారుస్తున్న రైతు - మిల్లుల అలాట్మెంట్ లేక తడుస్తున్న వడ్లు**

**- ఐకెపి సెంటర్లను సందర్శించిన బిజెపి మండల అధ్యక్షుడు మస్తుర్తి శ్రీకాంత్ యాదవ్**





**ఎల్కతుర్తి నవంబర్ 04 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో పలు గ్రామాలలో ఐకెపి సెంటర్లను సందర్శించి రైతుల యొక్క బాధలను వారి యొక్క కష్టాలను తెలుసుకున్న బిజెపి మండల నాయకులు ఐకెపి సెంటర్లలో పది రోజులుగా వడ్లను నిల్వ ఉంచిన ఇప్పటివరకు కూడా మిల్లులు అలాట్మెంట్ లేక వడ్లు కొనుగోలు చేయలేని పరిస్థితిలో ప్రభుత్వ ఉందని ఐకెపి సెంటర్లలో కనీస సౌకర్యాలు లేవని కనీసం వడ్లపైన కప్పడానికి టార్పన్ పరదాలు కూడా ఇవ్వట్లేదని ఎండిన వడ్లను కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అకాల వర్షాల వల్ల కోసిన వడ్లు కూడా తడిసిపోయేలా చేస్తున్న ప్రభుత్వానికి ఐకెపి సెంటర్లకి రైతుల మీద చిత్తశుద్ధి లేదని అన్నారు. ఎల్కతుర్తి యార్డులో ఐకెపి సెంటర్లో 20 లక్షల గని కూడా రైతులకు ఇవ్వకపోవడం పోయిన నెల 25వ తారీకున ఐకెపి సెంటర్లు ఓపెన్ చేసి ఇప్పటివరకు కూడా ఒక క్వింటాల్ వడ్లు కొనకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనం రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే తప్ప రైతుల గోడు వినపడదా పండించిన పంటను కొనుగోలు చేసేవారు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు ఇది కూడా మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడట్లేదా అని మండిపడ్డారు. ఇప్పటికీ మిల్లుల అలాట్మెంట్ సరిగ్గా లేకపోవడం కమిషన్ల బేరం కుదరకపోవడం కోసం అని ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు విమర్శ చేశారు. ఇది రైతు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమా లేక రైతులను వేధించే ప్రభుత్వమా? రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడలేదని ఇప్పుడున్న ఈ ప్రభుత్వం ఈ విషయం గుర్తుపెట్టుకోవాలని గుర్తు చేశారు. ఎండబోసిన వడ్లు తడిసి మొలకెత్తి పరిస్థితికి వచ్చినాయి అని ఇప్పటికైనా ప్రభుత్వం వేగంగా వడ్ల కొనుగోలు చేయాలని రైతులకు జరిగిన నష్టానికి నష్టపరిహారం కట్టించాలని బిజెపి మండల పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఇలాగే వడ్ల కొనుగోలులో జాప్యం జరిగితే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని రైతులతో కలిసి రోడ్లపైన భారీ ధర్నాలు చేయడానికి అయినా వెనకాడమని రైతుల బాధలను చూస్తూ ఊరుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, జనగాం కిష్టయ్య, కోడెం రమేష్, ఠాకూర్ శ్యామ్ సింగ్, అంబీర్ శ్రీనివాస్, అల్లి కుమార్, దాసరి సాయి తేజ, బడిషే కుమారస్వామి, మస్తుర్తి తిరుపతి యాదవ్, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే పనుల ల్యాండ్ ఆక్విజేశన్ పురోగతిపై సమావేశం

**- వరంగల్ జిల్లా కలెక్టరేట్**




**నవంబర్ 04 (ప్రజాజ్యోతి) :** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనుల ల్యాండ్ ఆక్విజేశన్ పురోగతి పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్వో విజయ లక్ష్మి, ఆర్డిఓ నర్సంపేట ఉమారాణి నేషనల్ హైవే బ్రిడ్జ్ మేనేజర్ తదితరులతో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163జీ మంచిర్యాల్ వరంగల్ ఖమ్మం జిల్లాల ను కలుపు తూ ఏర్పాటు చేసిన నేషనల్ హైవే మొత్తం 176.52 హెక్టార్ల; ల్యాండ్ అక్విజేషన్ కు గాను; ఇప్పటి వరకు 171.34 హెక్టార్ల ల్యాండ్ ఎక్విజేషన్ పూర్తి అయిందని, పెండింగ్ అవార్డును నవంబర్ 10 వరకు పూర్తి చేయాలని సంబంధిత ఆర్డీవోలను అధికారులను ఆదేశించారు. 22.02 హెక్టార్ల ల్యాండ్ ఎక్విజేషన్ కోర్టు కేసులతో పెండింగ్లో ఇప్పటి వరకు పేమెంట్ అయి అవార్డ్ పాస్ అయిన కేసులలో మ్యుటేషన్ పూర్తి చేయాలని, ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న చెల్లింపులను త్వరగా చెల్లించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూమి కోల్పోయిన రైతుల నష్ట పరిహారం త్వరిత గతిన చెల్లించి ల్యాండ్ ఆక్విజేషన్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమా ఉమారాణిలు, వరంగల్ తో తాసిల్దార్ శ్రీకాంత్, ఏ డి సర్వే ల్యాండ్ శ్రీనివాస్, సంబంధిత పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రైతు సహకార సంఘ చైర్మన్ వేణుధర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని పెల్లి పాకల గ్రామపంచాయతీ పరిధిలో వడ్లు కొనుగోలు కేంద్రాన్ని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంట కొనుగోలు జరగేలా చర్యలు



తీసుకోవాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి గింజను సకాలంలో కొనుగోలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండమల్లేపల్లి రైతు సహకార సంఘం చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణు రెడ్డి హాజరై మాట్లాడుతూ, పంట సేకరణలో పారదర్శకతను పాటించాలని, రైతులు తేమ శాతం నియమాలను కచ్చితంగా అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో తాసిల్దార్ నరేందర్, డి.టి మొబిన్, ఏ.వో జానకిరామ్, సి.ఈ.ఓ తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మధు, శ్రీరాములు, మల్లెపల్లి బంజారా సంఘం ప్రధాన కార్యదర్శి సురేష్,,వ్యవసాయ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు భారీగా పాల్గొని వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి: ఏపీఎం అశోక్

**తుంగతుర్తి, నవంబర్ 4,(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఏపీఎం అశోక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలో నీ కొత్తగూడెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్



పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. 17 శాతం తేమ ఉండేలా చూసుకోవాలన్నారు. ధాన్యం కాంట అయిన 72 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ఏ గ్రేడ్ కు రూ.2,389, బీ గ్రేడ్ కు రూ.2,369 మద్దతు ధర పొందాలని సూచించారు. కేంద్రాల్లో రైతులకు అసౌకర్యం కలగకుండా తగిన వసతులు కల్పించడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు తరలించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, దొనకొండ రమేష్, రైతులు చేపూరి రాములు, కాసర్ల రాములు, మట్టపల్లి లింగయ్య, జటంగి యాగయ్య, సైదులు, గణేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

**నాగార్జునసాగర్ నవంబర్ 4 (ప్రజా జ్యోతి)** చలో హైదరాబాద్ పోస్టర్ను ఆవిష్కరించిన పెన్షనర్ల యూనియన్ నాయకులు, మంగళవారం నాగార్జునసాగర్ హిల్ కాలనీలో పెన్షనర్ల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెన్షన



ర్ల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 7న హైదరాబాద్ ఇందిరాపార్క్ లో నిర్వహించే పెన్షనర్ల ధర్నా ను విజయ వంతం చెయ్యాలని పట్టణ పెన్షనర్ల నాయకులు కోరారు,అనంతరం చలో హైదరాబాద్ లో భారీ నిరసన దీక్ష అనే పోస్టర్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా పెన్షనర్ల యూనియన్ నాయకులు నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పెన్షనర్లు ఈనెల 7న హైదరాబాదులో జరిగే ధర్నా లో అత్యధికంగా పాల్గొని మనకు రావాల్సిన హక్కులను సాధించుకోవలని ఆయన కోరారు,ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, కేశవరెడ్డి, ఇంద్రారెడ్డి, నారాయణరెడ్డి, సీతాకళ్యాణి, ఈశ్వరయ్య, సాంబశివరావు, బాలాంజీ, రవి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ప్రతి మంగళ, గురు వారాలలో రెవిన్యూ మేళా: కమిషనర్ శ్రీనివాస్



**మిర్యాలగూడ,నవంబర్ 04,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని నివాస గృహాలు, వాణిజ్య సముదాయాలకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోసం ఇకపై ప్రతి మంగళ, గురువారాలలో రెవిన్యూ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని రెవెన్యూ విభాగంలో పట్టణ ప్రజలకు సంబంధించిన ఆస్తి పన్ను సమస్యలు పేరు మార్పిడి,పేరు సవరణ,కొత్త ఇంటినెంబర్ కేటాయింపు, సవరణ తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు రెవిన్యూ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకొని త్వరితగతిన సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నిర్లక్ష్యపు డ్రైవింగ్ వలన అత్యధిక ప్రమాదాలు

**మీ జీవితం తోపాటు ఎంతోమంది జీవితాలు మీ చేతుల్లోనే**

**అప్రమత్తతతో డ్రైవింగ్ చేయాలి**

**డిఎస్పీ రాజశేఖర్ రాజు**

**స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన**

**మిర్యాలగూడ, నవంబర్ 04,( ప్రజాజ్యోతి ):** డ్రైవింగ్ లో చిన్న నిర్లక్ష్యం ఎందరి జీవితాలో బుగ్గిపాలు చేస్తుందని, అప్రమత్తత తో డ్రైవింగ్ చేసి గమ్యస్థానాలకు చేరాలని మిర్యాలగూడ డిఎస్పీకే రాజశేఖర్ రాజు కోరారు. మంగళవారం పట్టణంలోని సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణం అవుతుందన్నారు. సీనియర్ డ్రైవర్ల




మితిమీరిన ఆత్మవిశ్వాసం, అసలు లైసెన్సే లేకుండా అనుభవ రాహిత్యంతో మరికొందరు డ్రైవర్ల వ్యవహార శైలితో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయన్నారు. ఒక ప్రమాదం ఎందరి జీవితాలనో బుగ్గి చేస్తుందన్నారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సు కానీ,స్కూల్ బస్ కానీ ప్రమాదానికి గురైతే దాని తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. ఎందుకంటే అందులో ప్రయాణించే వారి సంఖ్య అధికంగా ఉండటం వలన అనేక కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ప్రతి డ్రైవర్ కు కూడా ఇంటిదగ్గర ఒక కుటుంబం ఉ ందన్న విషయాన్ని మర్చిపోవద్దు అన్నారు. బస్ డ్రైవర్ల చేతుల్లో వారి ప్రాణం తో పాటు ఎందరో ప్రాణాలు ఉంటాయని వాటిని జాగ్రత్తగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన గురుతరమైన బాధ్యత ఉందని అనుక్షణంగుర్తుపెట్టుకోవాలన్నారు.



ఇటీవల వెలుగు చూస్తున్న అనేక ప్రమాదాలు ఎంతో విషాదాన్ని మిగిల్చాయని అలాంటి పరిస్థితి రాకుండా అప్రమత్తతో డ్రైవింగ్ చేయాలన్నారు. ముఖ్యంగా లైసెన్స్ లేకుండా ఉండటం, సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలు నడపటం క్షమించరాని చర్యలని అన్నారు. అలాంటి వాటిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థల యాజమాన్యాలు పక్కగా డ్రైవింగ్ కలిగిన, మంచి నడవడిక ఉన్న డ్రైవర్లను మాత్రమే నియమించుకోవాలని, నిరంతరం డ్రైవర్ ప్రవర్తనపై, బస్సుల సామర్థ్యం పై పర్యవేక్షణ ఉండాలని అన్నారు. లేనిపక్షంలో ఇలాంటి ప్రమాదాలు జరిగిన విద్యాసంస్థల యాజమాన్యాలపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐలు పి ఎన్ డి ప్రసాద్, నాగభూషణరావు,జె. సోమ నరసయ్య, ఎస్సైలు రాంబాబు, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గురువారం నుంచి 'గురుకుల' స్పోర్ట్స్ మీట్

### మూడు రోజులపాటు తుంగతుర్తిలో క్రీడల నిర్వహణ
### హాజరుకానున్న 765 మంది క్రీడాకారులు

**తుంగతుర్తి, నవంబర్ 5,(ప్రజా జ్యోతి):** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ




(టీఎసడబ్ల్యూఆర్ఈఐఎస్) 11 వ జోనల్ బాలికల స్పోర్ట్స్ మీట్ గురువారం ప్రారంభంకానుంది. మూడు రోజులపాటు జరిగే స్పోర్ట్స్ మీట్ కు జోన్ పరిధిలోని తుంగతుర్తి, జాజిరెడ్డి గూడెం, వలిగొండ, నర్మెట్ట, జాఫర్ గడ్, చౌటుప్పల్, పాలకుర్తి, ఆలేరు, అడ్డగూడూరు మొత్తం 09, గురుకుల పాఠశాలలకు చెందిన 765 మందికి పైగా క్రీడాకారులు,మరో 18 పీటి పీడీ లు పోటీలకు రానున్నారు. అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో జరిగే తొమ్మిది క్రీడల్లో, 11 అథ్లెటిక్స్ అంశాల్లో క్రీడాకారులు పోటీపడనున్నారు. ఇందుకోసం జోనల్ మీట్ జరగనున్న స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. అండర్-14 విభాగంలో 5 క్రీడలు కబడ్డీ, ఖోఖో, చెస్, క్యారమ్, టెన్నికాయిట్, అండర్-17, 19 విభాగాల్లో 5 క్రీడలతో పాటు బాల్ బ్యాడ్మింటన్, హ్యాండ్ బాల్, పోటీలు కొనసాగనున్నాయి. అథ్లెటిక్స్ కేటగిరీలో అండర్-14విభాగంలో ఎనిమిది అంశాలు 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 600మీటర్ల పరుగు పందెం, షాట్‌పుట్, డిస్కస్‌త్రో, లాంగ్



జంప్, హైజంప్, అండర్-17, అండర్-19 విభాగంలో ఆ ఎనిమిది అంశాలతోపాటు 400మీటర్ల రీలే పరుగుపందెం, 800 మీటర్లు, 1500 మీటర్లు, 3వేలు పరుగు పందెం పోటీలు జరుగుతాయి.

**ఏర్పాట్లు పూర్తి చేశాం :**
**అరుణ కుమారి, జోనల్ అధికారిని టీఎసడబ్ల్యూ ఆర్ఈఐఎస్**

జోనల్ స్పోర్ట్స్ మీట్‌కోసం ఏర్పాట్లు పూర్తిచేశాం, గ్రౌండ్, క్రీడాకారుల వసతి, సదుపాయాల కల్పన తదితర ఏర్పాట్లకోసం పలు కమిటీలను ఏర్పాటు చేశాం. జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో ప్రతిభ చూపే క్రీడాకారులు తదుపరి టోర్నీలకు ఎంపికవుతారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు స్థానికులు స్పోర్ట్స్ మీట్‌కు హాజరుకావాలి.

## మొంథా తుఫాన్ వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలి...

### -షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని, పత్తిని కొనుగోలు చేయాలి.
### సిపిఐ ( ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్

**నార్కట్ పల్లి, నవంబర్ 4 ( ప్రజా జ్యోతి ):** మండలంలోని ఎల్లారెడ్డిగూడెం ,చెరువుగట్టు గ్రామాలలో సిపిఎం బృందం పర్యటించారు.ఇటీవల కురిసిన పండించిన పంట చేతికందేలోపే మొంథా తుఫాన్ వచ్చి రైతులను నిండా ముంచిందన్నారు. తుఫాను మూలంగా పత్తి రంగు మారడంతో సీసీఐ కేంద్రాలు కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యాన్ని



మెంతా తుఫాన్ మూలంగా నష్టపోయిన రైతుల యొక్క పంటను అంచనావేసి రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని చరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని,పత్తిని కొనుగోలు చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ మూలంగా జిల్లాలో వరి పంట పూర్తిగా దెబ్బతిని పోయి రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఆరుగాలం కష్టపడి రైతులు ప్రదర్శిస్తున్నాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వరి పంట నేలకొరిగి నీటిపాలైందని అన్నారు.వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి వరి పంటకు ఎకరానికి 40 వేల రూపాయలు ,పత్తికి 70 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని అన్నారు ,రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పంట నష్టపోతుంటే పట్టించుకోవడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు.ఇప్పటివరకు పంట నష్టపరిహారాన్ని ప్రకటించకపోవడం దుర్మార్గం అన్నారు ఎన్నికల మీద,కాంట్రాక్టుల మీద ప్రభుత్వానికి ఉ న్న శ్రద్ధ రైతాంగంపై లేదని విమర్శించారు, ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల మూలంగా రైతాంగం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అన్నారు. ఐకెపి పిఎసిఎస్ కేంద్రాల్లో ధాన్యాన్ని రోజుల తరబడి నిల్వచేసిన కొనుగోలు జాప్యం చేస్తున్నారని అన్నారు ఐకెపి కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసి ముద్దయి మొలకెత్తుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు ఐకెపి పిఎసిఎస్ కేంద్రాల్లో మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న మహిళా సంఘం జిల్లా నాయకురాలు తుమ్మల పద్మ,మండల కమిటీ సభ్యులు చెరుకు పెద్దులు,దండు రవి,బుల్లెద్దు సైదులు, శాఖ కార్యదర్శిలు, దండు నాగరాజు, దండు శ్రీను, సహాయ కార్యదర్శులు అంతటి సత్యనారాయణ, మాడగోని సైదులు, దండు శంకరయ్య, దండు శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

**నాగారం, నవంబర్ 04 ప్రజా జ్యోతి:** రోడ్డు ప్రమాదాల నివారణ పై సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ మంగళవారం సూర్యాపేటబి జనగాం జాతీయ రహదారి 365 బి పై నాగారం పోలీస్ స్టేషన్ సమీపంలో నాగారం మండల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయాలలో హెల్మెట్ ధరించి ప్రమాదాల బారిన పడకుండా కాపాడుకోవాలి అని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అన్నారు. వాహనదారులు రోడ్డు రవాణా భద్రత నియమాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ నాగేశ్వరరావు, ఎమ్ పిడిఓ భీమ్ సింగ్,జమిందార్ మందుల వెంకన్న, శ్రీనివాస్, నరసింహ వివిధ గ్రామాల ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి: ఖలీల్ అహ్మద్

**నడిగూడెం, నవంబర్ 04 ,ప్రజా జ్యోతి:** దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో ఈ నెల 7 పెన్షనర్ల సమస్యల పరి ష్కారానికై హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద చేపట్టి భారీ నిరస న దీక్ష గోడ పోస్టర్లను పెన్షనర్లతో కలిసి ఆవిష్కరించారు.ఈ సంద



ర్భంగా మాట్లాడుతూ ఐదు డిఏలు పెండింగ్ లో ఉన్నాయని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించడం లేదని, పిఆర్సి అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న అనేక సమస్యల సాధనకై ఈ నెల 7న చేపట్టిన దీక్షకు పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు బాలాజీ నాయక్,ఇబ్రహీం,అప్పిరెడ్డి, అంజయ్య,అనంతరాములు, వెంకటరెడ్డి, నరసింహారావు, సైదులు,రాములు, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## దర్గా హజ్రత్ హాజీ ఉల్ హర మైన్ దర్గా గంధం ఊరేగింపు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న హై కోర్ట్ అడ్వకేట్ ముంతాజ్ పాషా

**భువనగిరి, నవంబర్ 4(ప్రజాజ్యోతి):** భువనగిరి పట్టణంలోని స్థానిక ఈద్గ ఆవరణలో గల దర్గా హజరత్ హాజీ ఉల్ హార్మైన్ ఉర్సు ఉత్సవాల సందర్భంగా దర్గా ముతల్లి,



ముంతాజ్ పాషా అధ్యక్షతన పట్టణంలోని కుమ్మరివాడ మజీద్ నుండి గంధం ఊరేగింపు కల్మే షరీఫ్ నాతే షరీఫ్,ధార్మిక పాఠాలు పటిస్తూ హైదరాబాద్ మర్ఫా డప్పు వాయిద్యాలతో మరియు పకీరుల విన్యా సాలతో గ్రంధం ఊరేగింపు ప్రారంభమై ఆజాద్ రోడ్ సమద్ చౌరస్తా మీదుగా జలీల్ పుర,హైదరాబాద్ చౌరస్తా నుండి ఈద్గ ఆవరణలో గల దర్గా వరకు కొనసాగింది. దర్గాలో చదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు జరిపి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలోప్రముఖ హై కోర్ట్, అడ్వకేట్ ముంతాజ్ పాషా. డా,ఏజాస్,ఏ ఎస్ ఐ నజీర్ వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఎండీ షాంశీ ర్ అలీ బాబర్ అలీ ఇంతియాజ్ అలీ అంజద్ అలీ ఇసాఖ్ అహ్మద్ ఎండీ, రఫీఖ్,ఎండీ వసీమ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప కోవెలలో అన్న ప్రసాద వితరణ

**అనంతగిరి, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):** తెలంగాణా శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ ఇరవై



తొమ్మిదవ (29) రోజు సుమారుగా 310 మందికి పైగా స్వాములు బిక్ష స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామి, పందిరి వీరయ్య,కొండపల్లి వేణుగోపాల్ రావు, కక్కిరేణి ప్రభాకర్, గాదం శ్రీను,గరిడేపల్లి ఉపేందర్,నరసింహారావు, ఐ.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హుతాత్మ దివాస్ సందర్భంగా రక్తదాన శిబిరం



రామారెడ్డి నవంబర్ 04 (ప్రజా జ్యోతి) విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వరంలో హుతాత్మా దివాస్ సందర్బంగా రక్త దాన శిబిరం రామారెడ్డి జూనియర్ కళాశాల లో నిర్వహించడం జరిగింది.అయోధ్య భవ్య రామ మందిరం నిర్మాణం కోసం ప్రాణాలు అర్పించిన కోఠారి బ్రదర్స్,మరియు ఎందరో ప్రాణాలను బలిదానం ఇచ్చినటు వంటి హైందవ సోదరుల జ్ఞాపకార్థం గా విశ్వహిందూ పరిషత్ - బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హుతాత్మ దివాస్ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం, ఈ రక్తదాన శిబిరంలో 25 యూనిట్ల రక్తం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు సామల గంగారెడ్డి , జిల్లా కోశాధ్యక్షులు అమ్ముల శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి బొల్లి రాజు , సహకార దర్శి దండబోయిన దరి,జిల్లా సత్సంగ్ ప్రముఖ బొల్గం శ్రీనివాస్ , విశేష సంపర్క్ ప్రముాక్ పాపారావు, కామారెడ్డి జిల్లా మాతృశక్తి ఉప అధ్యక్షురాలు సుప్పని పుష్పలత , కామారెడ్డి జిల్లా బజరంగ్దళ్ సహ సంయోజక్ కడెం సాయికుమార్, దుర్గా వాహిని కామారెడ్డి జిల్లా సహ సంయోజిక మాట్టే భవాని , రామారెడ్డి ప్రకండ అధ్యక్షులు రమేష్ రెడ్డి, ఉ పాధ్యక్షులు భూపతి శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ కార్యదర్శి కోటూరి విజయ్ కుమార్, సేవ ప్రముఖ్ భూ%శీ%పల్లి భాస్కర్,గ్రామ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, కార్యదర్శి వడ్ల సంజీవ్, బజరంగ్దళ్ గ్రామ సహసంయోజక్ కడెం నిఖిల్,సురక్ష ప్రముఖ భవానిపేట వేణు, ప్రఖండ మాతృ శక్తి సంయోజక దండబోయిన శిల్ప,మాతృ శక్తి కార్యకర్తలు స్వప్న, రమ్య, రవళి, వడ్ల విశ్వ కళ్యాణ్, బజరంగ్దళ్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యేకు మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు

- రామారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు





రామారెడ్డి నవంబర్ 04 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కీ మంత్రి పదివి రావాలని మంగళవారం దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కి మంత్రి పదివి రావాలని రామారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల అధ్యక్షులు మొగుళ్ళ ప్రవీణ్ గౌడ్, ఉపాధ్యక్షులు ల్యాగల ప్రసాద్,శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుఫ్, మండల యూత్ అధ్యక్షులు పిప్పరి గణేష్, టౌన్ అధ్యక్షులు నామాల రవీందర్, ఉపాధ్యక్షులు రవిగౌడ్, బండి ప్రవీణ్ వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం దిశగా
# పర్యావరణహిత బ్యాగుల పంపిణీ: యండి దావూద్



బాన్సువాడ ఆర్ సి నవంబర్ 4 (ప్రజా జ్యోతి): ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే దిశగా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. అదే దిశగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు పర్యావరణహిత బ్యాగులను అందించాలనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ప్రజల్లో చైతన్యం కలిగిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బాన్సువాడ పట్టణంలోని చౌకధరల దుకాణంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎం.డి. దావూద్ ఆధ్వర్యంలో ఉచిత పర్యావరణహిత బ్యాగుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మరియు ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకుడు ఎం.డి. దావూద్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోందని, భవిష్యత్తు తరాల ఆరోగ్యం కోసం ఇలాంటి చర్యలు అవసరమని అన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఒక పర్యావరణహిత బ్యాగ్‌ను తప్పనిసరిగా ఉ పయోగించాలని ప్రజలను కోరారు. ప్రజల మద్దతుతోనే ప్లాస్టిక్ రహిత బాన్సువాడ సాధ్యమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎన్నికల ప్రచారంలో ఉత్సాహం
# బీర్కూరు నాయకులు పాల్గొనటం విశేషం





బాన్సువాడ ఆర్ సి నవంబర్ 4 (ప్రజా జ్యోతి): జూబ్లీహిల్స్ డివిజన్‌లో జరుగుతున్న ఎన్నికల ప్రచారం వేడెక్కింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్‌పేట్ 19వ డివిజన్ పరిధిలోని సీతారాం నగర్, మారుతి నగర్ ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్కూరు మండలానికి చెందిన సింగిల్ విండో చైర్మన్ కమలాకర్ రెడ్డి, బైరాపూర్ గ్రామానికి చెందిన బీర్కూరు మండల మాజీ జెడ్పీటీసీ స్వరూప శ్రీనివాస్ యాదవ్ లు కూడా ప్రచారంలో పాల్గొని స్థానిక ప్రజలను కలుసుకున్నారు. ప్రచారంలో నాయకులు ప్రజలకు అభివృద్ధి విజయం కోసం ఓటు వేయాలని, అభివృద్ధి పనులు కొనసాగించడానికి అనుకూల వాతావరణం సృష్టించాలని పిలుపునిచ్చారు. వారు ప్రాంతీయ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ పార్టీ పతాకాలు, హ్యాండ్బిల్లులు పంపిణీ చేశారు.ఀప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. కమలాకర్ రెడ్డి శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

## తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్
# కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా వాట్లంగారి దత్తు ఏకగ్రీవం



బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 04(ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా (టి ఎస్ ఎఫ్) తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా వాట్లంగారి దత్తు ని ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు (టి ఎస్ ఎఫ్) తెలంగాణ రాష్ట్ర నాయకులు మూడ్ నవీన్ కుమార్ తెలిపారు. బాన్సువాడ వాట్లంగారి దత్తు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రయివేట్ విద్యాసంస్థలలో పాటు సంక్షేమ హాస్టళ్లను పటిష్టం చేస్తూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలనూ వెలికితీసి విద్యార్థులకూ పరిష్కారం అయ్యేలా కృషి చేస్తాను అని ఆయన అన్నారు.(టి ఎస్ ఎఫ్) విద్యార్థి సంఘాని మరింత ముందుకు తీసుకెళ్లడానికి విద్యార్థులతో కలిసి పనిచేస్తాను అని ఆయన పేర్కొన్నారు.మరియు ఎంతో నమ్మకంతో నాకు ఈ బాధ్యతలను అప్పగించిన (టి ఎస్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మూడ్ నవీన్ కుమార్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఉమ్మడి నిజామాబాద్ జిల్లలోని ఓ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో అవినీతి

- విద్యార్థులకూ మెనూ ప్రకారం భోజనం పెడుతలేరని విద్యార్థుల ఆందోళన
- ఉమ్మడి జిల్లాలోని (ఎస్ టి) వెల్ఫేర్ అధికారులు పర్యవేక్షణ లోపం విద్యార్థులకూ శాపం: రవీందర్ గౌడ్



బాన్సువాడ ఆర్ సి అక్టోబర్04 (ప్రజా జ్యోతి) ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఓ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల విద్యార్థుల కోసం కోట్లది రూపాయలు ఖర్చు పెడుతున్న విద్యార్థులు అర్ధాకలితో కడుపు నింపుకోవాల్సిన పరిస్థితులే కొన్ని చోట్ల దర్శనం ఇస్తునాయని (ఏ ఐ ఎస్ బి) అల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర నాయకులు జవారే రాహుల్ %డ% జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజాగా ఓ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తమకు మెనూ ప్రకారం భోజనం పెడుతలేరని వారానికి పెటే చికెన్ కూడా సైతం వాసన వస్తుందని సాంబారులో నీళ్ల కలిపి వాడిస్తునరాని మరియు వారానికి ఇచ్చే గ్రుడ్లు,స్నాక్స్ సరిగ్గా ఇస్తాలేరని అన్నారు.ఇదేమిటి అనీ విద్యార్థులు ప్రశ్నిస్తే టీ.సి లు ఇచ్చి పంపిస్తామని బెదిరిస్తున్నరాని కొందరు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. జిల్లా ఎస్.టీ వెల్ఫేర్ అధికారుల పర్యవేక్షణ లోపం విద్యార్థులకూ శాపంగా మారిందన్నారు. జిల్లా ఎస్.టీ వెల్ఫేర్ అధికారులు ఉన్నపటికి ఆయా మండలంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలపై ఉన్నత స్థానిక అధికారుల పర్యవేక్షణ మాత్రం కరువైనట్టుగా తెలుస్తుంది.కేవలం ఉన్నత అధికారుల పర్యటనలో ఫొటోలకు పోజులు ఇయ్యటం తప్ప చేసేది ఏమిలేదాన్నారు.ఆయా మండలంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలా నిర్వహణ ఎలా జరుగుతుంది, అసలు అక్కడ వసతులు ఎలా ఉన్నాయలేవా.భోజనంలో అసలు నాణ్యత ఉంటుందా లేదా అనే వివరాలు తెలుసుకోవాల్సిన అధికారులు నమమాత్రపు పర్యటనలు చేస్తూ చేతులు దులుకుంటున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తునాయని అన్నారు...ఈ కార్యక్రమంలో (ఏ ఐ ఎస్ బి) నాయకులు రమేష్ గౌడ్,సాయికిరణ్,పృథ్వి రాజ్,అంజిరెడ్డి, ప్రసాద్,సుదర్శన్,రాజు,జగన్,జ్ఞానేశ్వర్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# భూసార పత్రాలు అందజేత







రామారెడ్డి నవంబర్ 04 (ప్రజాజ్యోతి) రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు పర్యవల్ విధానంలో భూసార పరీక్ష పత్రాల పంపిణీని కార్యక్రమం సందర్భంగా రామారెడ్డి రైతు వేదికలో ఇట్టి కార్యక్రమంలో గత సంవత్సరం రామారెడ్డి మండలంలో సేకరించిన 3184 మట్టి నమూనలకు భూసార పరీక్ష పత్రాలను రైతులకు అందజేయడం జరిగింది.ఇట్టి పంపిణీ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి,ఏడీఏ ఎల్లారెడ్డి సుధా మాధురి, మండల వ్యవసాయ అధికారి భాను శ్రీ , మండల వ్యవసాయ విస్తరణ అధికారి బి. రాకేష్, రైతులు పాల్గొన్నారు.

# షబ్బీర్ ఆలీకి మంత్రి పదవి ఇవ్వాలి



బీబీపేట మండల్ ప్రజా జ్యోతి నవంబర్ 4 కామారెడ్డి జిల్లా అభివృద్ధి కోసం నిత్యం పాటుపడుతూ ప్రజా సేవయే లక్ష్యం అనే ఉద్దేశంతో ప్రజల కోసం నిత్యం కృషి చేసే కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కు మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి కేటాయించాలని మంగళవారం సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ గౌడ్ కోరారు. ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ కామారెడ్డి అభివృద్ధిలో ముందుంటుందని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా కామారెడ్డి వెనుకబడి పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## నేడు భీంగల్ ఎక్సైజ్
# కార్యాలయంలో ద్విచక్రవాహనాల వేలం




నిజామాబాద్ రూరల్: నవంబర్, 4 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి గారి ఆదేశాల మేరకు భీంగల్ ఎక్సైజ్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు వాహనాలను వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ పత్రిక ప్రకటనలో తెలిపారు. భీంగల్ ఎక్సైజ్ పరిధిలో సిరికొండ ఇందల్వాయి ధర్పల్లి వివిధ కేసులలో పట్టబడిన రెండు ద్విచక్ర వాహనాలను బుధవారం 11 గంటలకు వేలం పాటను వేస్తున్నట్లు భీంగల్ ఎక్సైజ్ సీఐ వేణు మాధవరావు తెలిపారు. ఎవరైనా సరే ఆసక్తి ఉన్నవారు వేలం పాటలో పాల్గొనవచ్చని సీఐ తెలిపారు.

## అంకోల్ క్యాంప్ గ్రామంలో
# అంబేద్కర్ విగ్రహ వివాదం పరిష్కారం

- అధికారుల జోక్యంతో సామరస్య వాతావరణం





బాన్సువాడ ఆర్ సి నవంబర్ 4 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లాలోని అంకోల్ క్యాంప్ గ్రామంలో ఎన్‌హెచ్ 765డి రహదారి విస్తరణ పనుల కారణంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ అంశం గ్రామంలో స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నేపథ్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విక్టర్ , సబ్ కలెక్టర్ కిరణ్మయి బాన్సువాడ, స్వయంగా గ్రామానికి చేరుకొని ప్రజలతో సమావేశమయ్యారు. గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, యువతతో చర్చించి సమస్యను సామరస్యంగా పరిష్కరించారు. అధికారులు మాట్లాడుతూ, అంబేద్కర్ విగ్రహానికి గ్రామంలో మరింత గౌరవప్రదమైన స్థానం కల్పించి తిరిగి ప్రతిష్ఠిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు కూడా అధికారుల నిర్ణయానికి అంగీకరించి సహకరించారు. దీంతో గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొని, రహదారి విస్తరణ పనులు సజావుగా కొనసాగుతున్నాయి.

## ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డికి
# సన్మానం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు



మోర్తాడ్ నవంబర్4( ప్రజా జ్యోతి ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియమితులై బాధ్యతలు తీసుకోబోతున్న బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డిని మంగళవారం ఘనంగా శాలువాతో సన్మానం చేసి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికారప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉ పాధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్ మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు జిల్లా కాంగ్రెస్ కిసాన్ ఖేతు ఉపాధ్యక్షులు పడిగెల ప్రవీణ్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మునిమాణిక్యం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మోర్తాడ్‌లో అమరవీరులకు సంతాప సభ



మోర్తాడ్ నవంబర్4( ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోనిసిపిఐఎంఎల్ ప్రజాపందా మాస్ లైన్ మోర్తాడు ఏరుగట్ల సంయుక్త మండలాల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీఇచ్చిన పిలుపులోభాగంగా మంగళవారం అమరవీరుల సంతాపసభ నిర్వహించారు. అనంతరం అమరులైన రాయల రవి కృష్ణ యాదగిరి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సంతాప సభకు సంయుక్త మండల కార్యదర్శి జి కిషన్ అధ్యక్షత వహించారు. సిపిఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి జిల్లా నాయకులు ఎస్ సురేష్ మాట్లాడుతూ గత58 సంవత్సరాల నుండి భారత కమ్యూనిస్టు విప్లవద్యమంలో ప్రజల కోసం ఈ దేశంలో ప్రజాతంత్ర సోషలిస్టు విప్లవం కోసం పోరాడి ఎందరో ప్రాణాలర్పించారని భూమికోసం భుక్తి కోసం ఈదేశ విముక్తి కోసం పోరాడి అమరులయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలనాయకులు లక్ష్మణ్ మాజీ సర్పంచ్ గంగ పోసాని రాములమ్మ పద్మా రెడ్డి సాయన్న ఎర్రక్క తదితరులు పాల్గొన్నారు.

## గణితం అంటే లెక్కలే కాదు
# ఆలోచనల సృజనాత్మకతకు దారి తీసే శాస్త్రం

- గణితం మానవ మేధస్సును మేల్కొలుపుతుంది
- శకుంతల దేవి స్ఫూర్తితో విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంచుకోవాలి





నిజామాబాద్ రూరల్: నవంబర్, 4 (ప్రజా జ్యోతి) గణితమంటే కేవలం లెక్కలే కాదు, ఆలోచనల సృజనాత్మకతకు దారితీసే శాస్త్రమని, మేధస్సును మేల్కొలుపుతుందని, శకుంతల దేవి వంటి మేధావుల స్ఫూర్తితో విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంచుకోవాలని నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య అన్నారు.ప్రపంచ ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త, 'మానవ గణన యంత్రం'గా పేరుగాంచిన శకుంతల దేవి 96వ జయంతి సందర్భంగా మంగళవారం సత్యశోధక్ పాఠశాలలో శకుంతల దేవి చిత్రపటానికి కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గణితం అంటే కేవలం సంఖ్యల సమాహారం కాదని, మనసును క్రమబద్ధంగా ఆలోచించేందుకు మార్గం చూపే శాస్త్రమని విద్యార్థులు శకుంతల దేవి లాంటి మేధావుల స్ఫూర్తితో లెక్కలపై ఆసక్తి పెంచుకుని ప్రతిరోజు కొత్త సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించాలన్నారు. శకుంతల దేవి తన గణన సామర్థ్యంతో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన వ్యక్తి మాత్రమే కాదు, గణితాన్ని సరదాగా నేర్చుకునే పద్ధతిని చూపిన గొప్ప గురువు అని, గణితం పట్ల ఆసక్తి పెంచుకోవడానికి ఆమె చూపిన మార్గాలు నేటికి కూడా ప్రాముఖ్యతను సంతరించు కున్నాయన్నారు. గణితాన్ని సులభంగా అర్థమయ్యే పద్ధతుల్లో వశకుంతల దేవి రచించిన ది జాయ్ ఆఫ్ నంబర్స్, మ్యాథబ్లిట్, అవేకెన్ ది జీనియస్ ఇన్ యువర్ చైల్డ్' వంటి పుస్తకాలు విద్యార్థులలో తార్కిక ఆలోచన, సమస్య పరిష్కరణ నైపుణ్యాలను పెంపొందించడానికి తోడ్పడతాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, ఉ పన్యాసం పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి




**చిన్నకోదూరు, నవంబర్04,(ప్రజా జ్యోతి):** రైతులు అధికంగా రసాయన ఎరువులను వాడడం వల్ల నేల సారానికి తీవ్ర నష్టం కలుగుతోందని సిద్దిపేట డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు పద్మ సూచించారు. పంట దిగుబడులు తాత్కాలికంగా పెరిగినా దీర్ఘకాలంలో నేల ఉత్పాదకత తగ్గిపోతుందన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో 2024-2025 సంవత్సరానికి సంబంధించి 5394 మంది రైతులకు భూసార పరీక్ష విశ్లేషణ పత్రాలను అందజేశారు. పంటలో ఎరువుల యాజమాన్యం చేపట్టి పచ్చిరొట్ట ఎరువులు వాడాలన్నారు. తద్వారా మొదటి దఫా ఎరువుల వాడకం అవసరం ఉండదన్నారు. పంటకు వేసిన ఎరువులు మొక్కకు పూర్తిగా అందాలంటే పశువుల, కోళ్ల ఎరువులు వేయాలన్నారు. ఎరువులు వేసే సమయంలో నత్రజని మూడు నుండి నాలుగు దఫాలుగా వేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జయంత్ కుమార్, ఏఈవోలు పాల్గొన్నారు.

# తడిసిన దాన్యాని ప్రభుత్వం మే కొనుగోలు చేయాలి







**నంగునూర్, నవంబర్ 04(ప్రజా జ్యోతి):-** అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య డిమాండ్ చేశారు.మంగళవారం నాడు. మండల పరిధిలోని అక్కెనపల్లి, ఖాతా గ్రామాలలో ని కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షం తో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అకాలవర్షము తో తీవ్ర ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం పాటించుకోవటం లేదన్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు ఎందుకు చేయడం లేదు అన్నారు కొనుగోలు లో జాప్యం మూలంగానే రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే బాధ్యత వహించి కొనుగోలు చేయాలన్నారు అలాగే పంట నష్టపరిహారం ఎకరానికి 25 వేల రూపాయలు తగ్గకుండా అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి నిరసనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కిష్టారెడ్డి రంగు రాజు ఉల్లి చిన్న మల్లయ్య, చెలికాని మల్లేశం, దేవులపల్లి కనకయ్య పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు గట్ల మల్యాల విద్యార్థి



**నంగునూరు, నవంబర్ 04(ప్రజా జ్యోతి):-** పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి కాబట్టి పోటీలకు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి డి.అను ఎంపికయ్యారు. ఈనెల తొమ్మిదవ తేదీ నుంచి 10వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పాఠశాల సమాఖ్య క్రీడలలో 17 ఏళ్ల లోపు బాలికల విభాగంలో జిల్లా తరపున కబడ్డీ ఆడేందుకు ఎంపికయ్యారు. 17 సంవత్సరాల లోపు బాలికల విభాగంలో కబడ్డీ ఆటలో డి.అను జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.రమేశ్ తెలిపారు. కబడ్డీలో శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు రాజ్ కుమార్ ను, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి డి.అను ను ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామ పెద్దలు అభినందించారు.

# అధికృత డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి

## - ఇంఛార్జీ మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని



**తొగుట నవంబర్ 04,(ప్రజాజ్యోతి):** రైతుకు అధికృత డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని సూచించారు. మంగళవారం ఎల్లారెడ్డిపేట్ గ్రామంలోని బాలు ట్రేడర్స్ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపును ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని తనిఖీ చేసి షాపు లైసెన్స్ మరియు పలు రికార్డులను తనకీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, లూజుగా అమ్మే విత్తనాలను వ్యాపారం చేయకూడదని, రిజిస్టర్లు బిల్లు బుక్కులను రైతుల వారిగా విక్రయాల వివరాలతో కూడినటువంటి రిజిస్టర్లను తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని ఆదేశించారు. రైతులు అధికృత డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, బిల్లు రసీదులను కచ్చితంగా తీసుకోవాలని, రసీదుల మీద షాపు యజమానితో పాటు రైతు సంతకం తప్పని సరిగా ఉండాలన్నారు. సంబంధిత బిల్లులను రైతులు పంట కాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో పశు ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి రంగులు

## - లింగమూర్తిని అభినందించిన జిల్లా అధికారులు, లైన్స్ క్లబ్ సభ్యులు




**తూప్రాన్ ప్రజాజ్యోతి నవంబర్ 04.** తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలోనీ పశు ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి రంగులు వేసి చార్టర్ బోర్డ్ తోపాటు 4 ఆఫీస్ కుర్చీలను ఆ శాఖ అసిస్టెంట్ పశువైద్యాధికారి లయన్ డాక్టర్ లింగమూర్తి తన జన్మదిన సందర్భంగా 20వేల రూపాయలు జీతం డబ్బులు హెచ్చించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పాత పాడు బడిన భవనం ను కొత్త హంగులతో నూతన ఒరవడి తో తీర్చిదిద్దిన డాక్టర్ లింగమూర్తి నీ జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య, ఏడి తిరుపతి, డాక్టర్ లక్ష్మీశ్రీ తోపాటు లయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్ 320డి సిద్దిపేట రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త లు మంగళవారం పశు ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని పరిశీలించి లింగమూర్తి నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య, ఏడి తిరుపతి, డాక్టర్ లక్ష్మీశ్రీ, డాక్టర్ లింగమూర్తి, రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త, రీజినల్ కో ఆర్డినేటర్ లయన్ శ్రీనివాస్ గుప్త, ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ తాడురీ కృష్ణారెడ్డి, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజ్, లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, జోన్ చైర్మన్ లయన్ ఆకుల సుఖేందర్, చేగుంట క్లబ్ శంభుని శ్రీనివాస్, నాగరాజు, బ్రహ్మచారి, సంజీవ్, రామచంద్రం, నాగరాజు, రవి, పశువైద్య సిబ్బంది చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి అప్లికేషన్లను వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ హైమావతి





**సిద్ధిపేట రూరల్ , నవంబర్ 04, (ప్రజాజ్యోతి) :** భూభారతి అప్లికేషన్ల పరిష్కారంలో సర్వే అధికారుల పాత్ర అత్యంత కీలకమని, గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న పిటిషన్లను ఒక ప్రణాళిక ప్రకారం ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి, యుద్ధ ప్రాతిపదికన డిస్పోజ్ చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ,మండల సర్వే, ల్యాండ్ శాఖల కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి ,, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్-లైన్ పిటిషన్లు, అప్పీలు, డీ-మార్కేషన్‌లు, ప్రజావాణి అప్లికేషన్ల పరిష్కారం వంటి అంశాలను విశదీకరిస్తూ, గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న పిటిషన్లను ఒక ప్రణాళిక ప్రకారం ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి, యుద్ధ ప్రాతిపదికన డిస్పోజ్ చేయాలని ఆదేశించారు.ప్రతి నెల మండల సర్వేయర్లు ఆయా తహసిల్దార్‌లకు టూర్ డైరీలు సమర్పించాలనీ,టీజీఐసీ వారికి కేటాయించిన ల్యాండ్ సర్వేయర్ శాఖలో పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్లు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.గతంలో జిల్లాకు సంబంధించిన అన్ని సర్వే రికార్డులను సేకరించి భద్రపరచాలని సర్వే, ల్యాండ్ శాఖ ఏడి వినయ్‌కుమార్‌ను ఆదేశించారు. భూభారతి, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అప్లికేషన్లను ఫీల్డ్ వెరిఫై చేసి వెంటనే డిస్పోజ్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.కొత్తగా ఎంపికైన లైసెన్స్ సర్వేయర్లను ఫీల్డ్ విజిట్‌కు పంపించి, వారి పనిని మండల సర్వే అధికారులు పర్యవేక్షించాలనీ ఆమె ఆదేశించారు. సర్వే శాఖపై ఉన్న అపోహలను తొలగిస్తూ, ప్రతి అధికారి శ్రద్ధతో విధులు నిర్వర్తించాలని , నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి వారం సమీక్ష నిర్వహించి డిసెంబర్ లోపు సర్వే శాఖకు సంబంధించిన అన్ని పెండింగ్ అప్లికేషన్లను పూర్తిగా పరిష్కరించాలనీ అధికారులను ఆదేశించారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తాం

## - పేద వర్గాలకు ఎర్ర జెండానే భరోసా - సీపీఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి - సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్




**సిద్దిపేట అర్బన్ నవంబర్4(ప్రజాజ్యోతి)** భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) 100 ఏళ్ల ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తామని,ప్రభుత్వాలు ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలలో అర్హులకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రశ్నిస్తూనే ఉంటామని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు..మంగళవారం నాడు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ఎడ్ల గురువారెడ్డి భవన్ లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అధ్యక్షతన జరిగిన సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ,కౌన్సిల్,ప్రజాసంఘాల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని అన్నారు. సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని,డిసెంబర్ 26 న ఈ దేశంలో సీపీఐ పార్టీ 100 ఏళ్ళు పూర్తి చేసుకోబోతుందని అన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో,పట్టణంలో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.. కమ్యూనిస్ట్ పార్టీ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉందామని, గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.. దోపిడీ, అణచివేతకు గురవుతూ దుర్భరజీవితం గడుపుతున్న పల్లె ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నాంది పలికి ఆధునికతవైపు నడిపించింది ఎర్ర జెండానేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలలో అర్హులైన వారందరికీ ప్రాధాన్యత ఇవ్వకుండా అనర్హులకు ఇస్తే భారత కమ్యూనిస్టు పార్టీగా చూస్తూ ఊరుకోం అని,అధికారులు పారదర్శకంగా అర్హులకు అందించే విధంగా దృష్టి సారించాలని ఆయన కోరారు..డిసెంబర్ 26 తేదీన సీపీఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో 10 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించనున్నారని, సభ విజయవంతం కోసం జిల్లా నుండి కార్యకర్తలను తరలిస్తామని,శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయడానికి జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతాలను నిర్వహించి ప్రజలు సీపీఐ పార్టీ చరిత్ర వివరింపజేస్తామని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పూర్తి అవగాహన తో ప్రజాసమస్యలపై స్పందించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి,కొమ్ముల భాస్కర్,కిష్టపురం లక్ష్మణ్,యెడల వనేశ్,జేరిపోతుల జనార్దన్,పిల్లి రజిని,జిల్లా కౌన్సిల్ సభ్యులు గజాభీమకర్ బన్సీలాల్,వేల్పుల శ్రీనివాస్,శివలింగ కృష్ణ,మిట్టపల్లి సుధాకర్,ఆది రంగారెడ్డి,రామగళ్ల నరేష్,సంగెం మధు,బొజ్జపురి రాజు,స్వర్గం రాజేశం,ముంజ గోపి,కత్తుల భాస్కర్ రెడ్డి,ఎస్కె హారిఫ్,బండారు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

## - దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

## - షేక్ పేట డివిజన్ సమత కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి





**తొగుట నవంబర్ 04,(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పథకాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతున్న కారణంగా జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం జూబ్లిహిల్స్ నియోజకవర్గం షేక్ పేట డివిజన్ సమతా కాలనీలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ ను గెలిపించడం ఎంతో కీలకమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన కొన్ని నెలలలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అందించడం, లక్షల మంది లబ్దిదారులకు రేషన్ కార్డులు మంజూరు చేయడం, ఆరోగ్యశ్రీ పథకంను పునరుద్ధరించడం, ఐదు వందల వరకు గ్యాస్ సిలిండర్ సదుపాయం కల్పించడం, రేషన్ కార్డు ఉన్నవారికి సన్న బియ్యాన్ని ఇవ్వడం వంటి ఎన్నో ప్రజా ప్రయోజన పథకాలు అమల్లోకి తీసుకొని రావడం జరిగిందని, గత ప్రభుత్వం పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలకు అన్యాయం చేసిందని, డబుల్ బెడ్రూం లు కూడా ఇవ్వలేదని, బస్తీల్లో నివసించే ప్రజలకు ఎలాంటి పథకాలు అమలు అందకపోవడంతో వారు నిరాశతో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ అమలుచేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తుంటే తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేస్తామని ధీమా చెప్తున్నారని, జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పోటీ లేదని, కాంగ్రెస్ పార్టీ గెలును ఎవరూ ఆపలేరని తెలిపారు. ఈ ఉప ఎన్నికల ప్రచారం లో సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి, పేట డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నేటి నుంచి అష్టాదశ శక్తిపీఠ సహిత రామలింగేశ్వరస్వామి దేవస్థాన వార్షికోత్సవాలు





**కొండపాక నవంబరు 4 (ప్రజా జ్యోతి)** కొండపాక ఆనంద నిలయం ఆవరణలో గల అష్టాదశ శక్తిపీఠ సహిత రామలింగేశ్వర స్వామి దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవాలు బుధవారం నుంచి మూడు రోజులపాటు జరగనున్నాయి. అందుకోసం దేవాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అలాగే దేవాలయం ఆవరణలో కాలభైరవ, వీరభద్ర, చండీశ్వర ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం జరుగుతుంది. ఈనెల 5న గురుప్రార్థన గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచనం, మాతృకపూజ, రక్షాబంధన రుత్విక్వరుణ,అఖండ త్విక్వరుణ, అఖండ దీపస్థాన వాస్తు, యోగిని, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతోభద్రమండల, ప్రధాన కలశ స్థాపనలు, మూలమంత్ర అనుష్టానములు,మధ్యాహ్నం హారతి, మంత్రపుష్పం.సాయంత్రం శ్రీ ఉమారామలింగేశ్వర శాంతి కళ్యాణ మహోత్సవం, అంకురారోపణ, అగ్నిప్రతిష్ట.బింబశుద్ధి, జలాధివాసంరాత్రి ప్రదోష కాలపూజ, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాదవితరణ కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు ట్రస్ట్ అధ్యక్షుడు అయిత నాగరాజు తెలిపారు. 6 నఉదయం గురుప్రార్థన, ప్రాతఃకాల పూజ, మహాస్నపన (108) కళాశాలతో, ధాన్యాదివాసం, మూలమంత్ర అనుష్టానములు,మధ్యాహ్నం హారతి, మంత్రపుష్పం,సాయంత్రం ప్రదోష కాలపూజ, మూలమంత్ర అనుష్టానములు, ఫల పుష్ప, శయ్యాదివాసములు జరుగుతాయి.ఈనెల 7న ఉదయం గురుప్రార్థన, అష్టాదశ శక్తిపీఠ సహిత రామలింగేశ్వర స్వామివారికి అభిషేకము అర్చన,ఉదయం గణపతిపూజ, పుణ్యాహవచనం, గర్తన్యాసం,రత్నన్యాసం,దాతున్యాసం, బీజన్యాసం కార్యక్రమాలు జరుగుతాయి రోహిణి నక్షత్ర యుక్త ధనుర్లగ్న పుష్కరాంశమున "శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య విద్యాశంకరభారతీ మహాస్వామివారి కరకములచే యంత్ర ప్రతిష్ట విగ్రహస్థాపన .ప్రాణప్రతిష్ఠ కళావాహన కుంభ దర్శనం జరుగుతాయి.

# చేవెళ్ల బస్సు ప్రమాదంపై లంబాడి హక్కుల పోరాట సమితి ఆగ్రహం

– ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోని ప్రభుత్వం – గోవింద్ నాయక్ ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి, భారత్ ముక్తి మోర్చా వర్కింగ్ ప్రెసిడెంట్



**పరిగి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 22 మంది మృతి చెందిన ఘటనపై ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి, భారత్ ముక్తి మోర్చా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మలకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించారు. అనంతరం గోవింద్ నాయక్ మాట్లాడుతూ "అప్ప జంక్షన్ నుండి బీజాపూర్" హైవే రోడ్డు పనులు సంవత్సరాలుగా నిలిచిపోయాయని దీనితో ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణం చేస్తున్నారు అని అన్నారు. గతంలో బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనూ ఈ రోడ్డు సమస్య పై ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శిం చారు. ఈ ఘటనకు ఎవరు బాధ్యత వహించాలి.? ముమ్మాటికీ ప్రభుత్వానిదే భాధ్యత అని, ఈ ప్రమా దంలో ఒకే కుటుంబంలో ముగ్గురు అక్కాచెల్లెల్లు మరణం, కొన్ని కుటుంబాలలో తల్లిదండ్రులు చనిపోవ డంతో పిల్లలు అనాధలుగా మారడం ఎంతో దారుణం అని పేర్కొన్నారు. ఆలూరులో జరిగిన ప్రమాదంతో ప్రభుత్వం స్పందించి రోడ్డు పనులు ప్రారంభిస్తుంది అని ప్రజలు అనుకున్నారు, కాని పరామర్శాలు, సంతాపాలతో సరిపెట్టుకున్నా రని, ఇప్పుడు ఇంతటి అతి ఘోరమైన ప్రమాదం సంభవించింది ఇప్పుడు కూడా అదే ధోరణి అవలంబించి మరో ఘటన జరిగే వరకు స్పందించరేమో అని సందేహం కలుగుతుందని, సామాన్య ప్రజల ప్రాణాలు పోతున్న విలువ ఇవ్వడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. మన్నెగూడ నుండి హైదరాబాద్ వరకు రోడ్డు పరిస్థితి అత్యంత దారు ణంగా ఉన్నది వాహనాలు ట్రాఫిక్‌లో మాదిరిగా నెమ్మదిగా కదులుతూ న్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుండి ప్రతి జిల్లాకు రోడ్డులు రెండు మూడు వందల కిలోమీటర్లు వరకు హైవేలు, నాలుగు లైన్ల రోడ్డులు ఉన్నాయి, కాని బీజాపూర్ హైవే కు ఎన్నో సంవత్సరా లుగా ఇదే పరిస్థితి వున్నదని ఇక్కడ ఎమ్మెల్యే, ఎంపీ లు ఎమి ఎరుగ నట్టు వ్యవహారిస్తున్నారు అని అన్నారు. ఇప్పటికైనా మన్నెగూడ నుండి అప్పా జంక్షన్ వరకు నాలుగు లైన్ల రోడ్డును ప్రారంభించి సామాన్య ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రజల ప్రాణాలతో ఆడుకోవద్దని" గోవింద్ నాయక్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు.

# రోడ్డు నిర్మించాలంటూ గర్జించిన తాండూరు ప్రజలు

– విలియ మూన్ చౌరస్తా వద్ద ధర్నా రాస్తారోకో – మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు వివిధ రాజకీయ పార్టీలు
– కలెక్టర్ రావాలంటూ నినాదాలు చేసిన ప్రజలు – భారీగా నిలిచిపోయిన వాహనాలు
– ఘటన స్థలానికి చేరుకున్న పట్టణ పోలీసులు – మద్దతుగా నిలిచిన తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి
– రోడ్డు నిర్మాణం పనులు చేయాలంటూ స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన నాయకులు








**తాండూరు నవంబర్ 4 ప్రజాజ్యోతి :** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చేవెళ్ల వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అనేకమంది ప్రాణాలు విడిచారు. 72 మందితో తాండ నుండి బయలుదేరిన ఆర్టీసీ బస్సు చేవెళ్ల పట్టణం మీర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తాండూరుకు చెందిన 14 మంది ప్రాణాలు విడిచారు. ఉదయమే తాండూర్ కు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. అలాగే ఆగ్రహానికి గురైన తాండూరు ప్రజలు ప్రజా సంఘాలు, రాజకీయం నాయకులు, రాజకీయాలకు అతీతంగా తాండూరు పట్టణ శివారులోని విలియమూన్ చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, ఎంఐఎం నాయకుడు యంఎ హాది, అక్కడికి చేరుకొని ప్రజలకు మద్దతుగా నిలిచారు. అనంతరం తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల ప్రధాన రోడ్డుపై జరిగిన బస్సు ప్రమాదం చాలా బాధాకరమని చెప్పారు. రోడ్డు విస్తరణ కోసం గత ప్రభుత్వం 900 కోట్లు విడుదల చేసిందని చెప్పారు.

రోడ్డు విస్తరణలో చెట్లు తొలగించేందుకు వెతికించిన కొందరు ఎన్జీవోలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కేసు వేయడంతోనే రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయని చెప్పారు. రాష్ట్రంలో అధికారంలో చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. రోడ్డుపై ధర్నా చేసిన ప్రజా సంఘాలు, ప్రజలు రోడ్డు నిర్మాణం చేసేంతవరకు ధర్నాను విరమించేది లేదని హెచ్చరికలు జారి చేశారు. దీంతో హైదరాబాద్ తాండూర్ పెద్దేముల్ రోడ్డు మార్గాలలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. కలెక్టర్ తక్షణమే స్పందించి రావాలంటూ నినాదాలు హోరెత్తించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అక్కడికి చేరుకున్న స్థానిక తాహసిల్దార్ తారా సింగ్ కు రోడ్డు నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఓవైపు కురుస్తున్న వర్షంలోనూ ధర్నా ను విరమించలేదు ఉన్నతాధికారులు స్పందించే వరకు ధర్నా కొనసాగుతుందని పలువురు చెప్తున్నారు. ఈ కార్యక్రమంలో పలు ప్రజాసంఘాలకు చెందిన ప్రతినిధులు, రాజకీయ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి విక్రయించడానికి వచ్చే రైతులకు ఇబ్బందులు కలగకుండా చేయాలి



◆ తేమ శాతం 14 వరకు ఉండే విధంగా వెసులుబాటు కల్పించాలి
◆ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ ప్రతినిధి నవంబర్ 04(ప్రజాజ్యోతి) :** పత్తి విక్రయించడానికి వచ్చే రైతులను మిల్లుల యాజమాన్యం, సీసీఐ అధికారులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని, అకాల వర్షం కారణంగా, ప్రస్తుత తేమ 8శాతం నుండి 14 శాతం వరకు ఉండే విధంగా సిసిఐ వారు వెసులుబాటు కల్పించాలని తెలంగాణా రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారము అయ్యప్ప కాటన్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రంతో పాటు మార్కెట్ యార్డు లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రములను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని... నాణ్యత పేరిట తిరస్కరించకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. పత్తి రైతులకు ఇబ్బంది కలగొద్దు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా, తేమ శాతం వంటి కారణాలతో వారి పత్తిని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి కాకుండా తగువిధంగా చర్యలు తీసుకోవాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాన్ని, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, సిసిఐ అధికారులకు తెలిపారు. 2025–26 సంవత్సరానికి పత్తి కనీస మద్దతు ధర రూ.8,110 గా నిర్ణయించడము జరిగినదని,జిల్లా వ్యాప్తముగా మొత్తం 2,46,131 ఎకరాలలో పత్తి సాగు చేయడము జరిగిందని, సుమారు 2,46,725 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి అంచనా వేయడము జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా 50 వేల మంది రైతులు పత్తి ని సాగు చేస్తున్నారని, వికారాబాద్ జిల్లా లో మొత్తం (14) పత్తి మిల్లుల ద్వారా మొత్తం (14) సి సి ఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడము జరుగుతుందన్నారు. తేమ శాతము 8శాతము నుండి 12శాతము గా ఉంటే మద్దతు ధర రూ.8,110 నుండి 7,785 వరకు లభించునని తెలిపారు. కేంద్రప్రభుత్వము స్లాట్ బుకింగ్ విదానము (కపాస్ కిసాన్ యాప్) ద్వారా పత్తి కొనుగోలు చేయుటకు నిర్ణయించడము జరిగినది. దీని ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము, అన్ని జిల్లాల యందు రైతులకు అవగాహన కొరకై ఎఇఓలు, వ్యవసాయ అధికారుల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించాలని, అన్ని గ్రామాల యందు కరపత్రాల ద్వారా మీడియా ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ స్లాట్ బుకింగ్ విదానములో ప్రస్తుతము ఎకరాకు 11 క్వింటాల్ల పత్తి ని విక్రయించే వెసులుబాటు ఉండేది. కానీ కేంద్రప్రభుత్వము తేది. 06.11.2025 నుండి ఎకరాకు 7 క్వింటాల్ల పత్తి ని మాత్రమే విక్రయించడానికి నిర్ణయము తీసుకున్నదని తెలిపారు. ప్రస్తుతము ఇప్పటివరకు 566 రైతుల నుండి 1055.88 ఎంటిఎస్ పత్తిని కొనుగోలు చేయడము జరిగినదని తెలిపారు.

అనంతరము క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ జిల్లా మున్సిపల్ పరిదిలో 34 వార్డులకు సంబంధించి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సి ఎం రిలీఫ్ ఫండ్ కు సంబంధించి చెక్కుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగా నాయక్, ఆర్‌డిఓ వాసు చంద్ర, మార్కెటింగ్ అధికారి సారంగపాణి, వ్యవసాయ అధికారి రాజారత్నం, తహసిల్దారు లక్ష్మి నారాయణ, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, మిల్లు యజమాని వెంకటేశ్వర్ రెడ్డి, ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

సిపిఐ మెట్టు మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 04 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద సోమవారం నాడు కంకర లోడ్ తో వెళు తున్న లారీ ఆర్టీసీ బస్సును డికొట్టిన ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి కామ్రేడ్ అజ్మీరా హరిసింగ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఒక ప్రకటనలో అజ్మీరా హరిసింగ్ నాయక్ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో రోడ్డు ప్రమాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని కర్నూల్ బస్సు ప్రమాద ఘటన మరువకముందే సోమవారం నాడు రాష్ట్రం అంత విషాదంలో మునిగిపోయే అంతటి ఘటన మీర్జాగూడ వద్ద జరగటం చాలా బాధాకరం అన్నారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్క చెల్లెల్లు మరణించటం పాలు తాగే పసి బిడ్డ మరణించటం వారి కుటుంబాలకి తీరనిలోటు అని వారి కుటుంబాలకి సానుభూతి తెలియజేశారు. ముఖ్యంగా బస్సు ప్రమాద ఘటనకి తాండూరు, వికారాబాద్, చేవెళ్ల రోడ్డు అంత గుంతలు గుంతలుగా ఉండటమే ప్రధాన కారణం అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర వ్యాప్తంగా సరిగ్గా లేని రోడ్డులని తక్షణమే మరమ్మత్తులుచేపట్టాలని డిమాండ్ చేశారు.అలాగే ఆర్టీసీ అధికారులు బస్సుల ఫిట్నెస్‌ని పరిశీలించాలని, రవాణా శాఖ అధికారులు నిరంతరం భారీ వాహనాల పైన వారి పరిశీలన నిరంతరం అవసరం అని అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించి వారు పూర్తిగా కోలుకునేంత వరకు మందుల ఖర్చులు కూడా ప్రభుత్వమే భరించాలని,మరణించిన ప్రతి కుటుంబంలో ఒకరికి వారి విద్య అరతలకి తగ్గట్లు లేదా వారికీ నైపుణ్యం ఉన్న రంగంలో ప్రభుత్వ ఉద్యోగం అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

# 2026లో ప్రో రెజ్లింగ్ లీగ్ పునరాగమనం

రెజ్లింగ్‌లో విప్లవం కోసం ఐపీఎల్ తరహా ప్రణాళిక




**హైదరాబాద్, నవంబర్ 04 (ప్రజాజ్యోతి) :** భారత క్రీడా రంగంలో కీలక అడుగు పడిందని భారత రెజ్లింగ్ సమాఖ్య(డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు సంజయ్ కుమార్ సింగ్ తెలిపారు. 2019లో చివరి సారిగా జరిగిన ప్రో రెజ్లింగ్ లీగ్, 2026 జనవరి మధ్యలో 'ప్రో రెజ్లింగ్ లీగ్(పీడబ్ల్యూఎల్)–2026' పేరుతో తిరిగి రానుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై ఈ నూతన అధ్యాయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. భారత రెజ్లర్లకు ప్రపంచ వేదికను అందించడం, ఒలింపిక్ కలలను సాకారం చేయడం, భారత రెజ్లింగ్‌లోని 'మాతృ శక్తి'కి సాధికారత కల్పించడం ఈ లీగ్ లక్ష్యం అన్నారు. లింగ సమానత్వానికి ఈ లీగ్ పెద్ద పీట వేస్తుందన్నారు. అగ్రశ్రేణి భారత రెజ్లర్లతో పాటు రష్యా, కజకిస్తాన్ క్రీడాకారులు పోటీ పడతారని తెలిపారు. లీగ్ ఛైర్మన్ దయాన్ ఫరూఖీ మాట్లాడుతూ ఇది ఫ్రాంచైజీ ఆధారిత వ్యవస్థ అని, ప్రైవేట్ సంస్థలు, పెట్టుబడి దారులు జట్లను సొంతం చేసుకునేలా వేదికను సృష్టిస్తున్నట్లు తెలిపారు. సీఈఓ అఖిల్ గుప్తా మాట్లాడుతూ రెజ్లర్లకు ఆర్థిక స్థిరత్వంతో పాటు దేశం కోసం పతకాలు గెలవడంపై దృష్టి పెట్టేలా చూస్తామన్నారు. లీగ్ ముఖ్య కార్యాచరణ అధికారి సుమిత్ మాట్లాడుతూ త్వరలోనే పూర్తి షెడ్యూల్ ఫ్రాంచైజీ, క్రీడాకారుల వివరాలను ప్రకటిస్తామని తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి రూ 5వేల సహాయం



**తాండూరు నవంబర్ 4 ప్రజాజ్యోతి :** తాండూరు మండలం చెన్గేష్ పూర్ గ్రామానికి చెంది న కుర్వ బీరమ్మ అనే మహిళా అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఇట్టి విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకుడు డాక్టర్ సంపత్ కుమార్ బివిజి ఫౌండేషన్ ద్వారా ఆమె కుమారుడు నవీన్‌కు రూ.3 వేల రూపాయల సహాయం అందించారాని చెప్పారు. అలాగే మృతురాలు కుర్వ బీరమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే మృతురాలి కుమా రుడు నవీన్ కు స్థానిక కాంగ్రెస్ నాయకులు గూడెపు శ్రీనివాస్,వై ప్రవీణ్ కుమార్ గౌడ్‌లు కూడ ఆర్థిక సహాయం అందిసినట్టు చెప్పారు. వీరితో పాటు కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, కుర్వ రాజు, నర్సిములు ముదిరాజ్, బంటు శ్రీనివాస్, శివకుమార్ లు ఉన్నారు.

# జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన స్పీకర్ ప్రసాద్ కుమార్



**వికారాబాద్ ప్రతినిధి నవంబర్ 04(ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులను తెలంగాణ రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి పరిశీలించారు. బిల్డింగ్ కు సంబంధించిన మ్యాపు ను పరిశీలించి, మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్‌డిఓ వాసు చంద్ర,ఈ ఈ ఉమేష్ కుమార్,డి ఇ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# బస్సు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న తాండూరు వాసులు పరామర్శించిన తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి





**తాండూరు నవంబర్ 4 ప్రజాజ్యోతి :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ పట్టణం మీర్జాగూడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న బాధితులను మంగళవారం రోజు తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో బాధపడుతూ వికారాబాద్, చేవెళ్ల ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి జరిగిన సంఘటనతో పాటు ఆరోగ్య విషయాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి వైద్యులను కలిసిన ఆయన బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

# స్కైమాక్స్ పవర్ లిమిటెడ్‌తో ధరణ్ ఇన్‌ఫ్రా ఒప్పందం

Dharan EPC-INFRA LIMITED

**హైదరాబాద్, నవంబర్ 04 (ప్రజాజ్యోతి) :** ధరణ్ ఇన్‌ఫ్రా–ఇపిసి లిమిటెడ్(గతంలో కెబిసి గ్లోబల్ లిమిటెడ్) దాని పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ధరణ్ ఇన్‌ఫ్రా సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని స్కైమాక్స్ ఇన్‌ఫ్రాపవర్ లిమిటెడ్‌తో సరఫరా ఒప్పందాన్ని కుదుర్చుకుందని ఆయా సంస్థల ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ కాంట్రాక్ట్ విలువ సుమారు రూ.215 కోట్లని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ప్రధానంగా 75 మెగావాట్ల అల్లే సోలార్ ప్రాజెక్ట్ యొక్క డిజైన్, ఇంజనీరింగ్, సేకరణ, సరఫరా, సంస్థాపన, పరీక్ష, కమీషనింగ్‌ను కవర్ చేస్తుందన్నారు.

# జీ.హెచ్.వి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ఆర్థిక వృద్ధి రేటు విడుదల

GHV WE BUILD VALUE

**హైదరాబాద్, నవంబర్ 04 (ప్రజాజ్యోతి) :** 2025–26 ఆర్థిక సంవత్సరానికి జీ.హెచ్.వి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ తన ఆర్థిక వృద్ధి రేటును ప్రకటించింది. ఈ సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ అసాధారణ వృద్ధిని సాధించిందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ హన్స్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ కంపెనీ ఆర్డర్ బుక్ బలమైన వృద్ధిని ప్రదర్శించిందని తెలిపారు. ఈ జూన్ 30 నాటికి దాదాపు రూ.3,400 కోట్ల నుండి సెప్టెంబర్ 30 నాటికి దాదాపు రూ.8,500 కోట్లకు పెరిగిందన్నారు. ఈ గణనీయమైన పెరుగుదల త్రైమాసికంలో బలమైన ప్రాజెక్ట్ ఇన్‌ఫ్లోలను నొక్కి చెబుతుందని అన్నారు. ఇది సంస్థ స్థిరమైన అమలు సామర్థ్యాలను బలోపేతం చేస్తుందన్నారు.

# ఘనంగా ఎస్జిఎఫ్ జిల్లా కరాటే పోటీలు

– ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ సత్యనారాయణ



**మేడ్చల్, నవంబర్ 4 (ప్రజాజ్యోతి) :** 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలను మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మంగళవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి అండర్–14, అండర్–19 బాల బాలికల కరాటే పోటీలు ఘనంగా నిర్వహించారు. పూడూరు బిఎన్ఆర్ పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలను మేడ్చల్ సీఐ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మానసిక శారీరక దృఢత్వానికి కరాటే దోహదపడుతోందని. బాలికలకు స్వీయ రక్షణకు ఉపకరిస్తుందన్నారు. ఎస్‌జిఎఫ్‌లో కరాటేను సైతం మిళితం చేయడం శుభ పరిణామం అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తుపై నిర్దిష్టమైన ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే ట్రాఫిక్ పై, విద్యార్థినులకు గుడ్ టచ్ బాడ్ టచ్ పై అవగాహన కల్పించాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కిష్టయ్య, బిఎన్నార్ పాఠశాల కరస్పాండెంట్ హనుమంత్ రెడ్డి ఆయా పాఠశాలలకు చెందిన 300 మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చోరువతో తాండ వాసులకు మంచినీటి పరిష్కారం

– బోరు వేయించి దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి
– కృతజ్ఞతలు తెలిపిన గిరిజన ప్రజలు..



**తలకొండపల్లి నవంబర్04 (ప్రజాజ్యోతి) :** నింగరావుపల్లి తాండ వాసుల మంచినీటి సమస్యలను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పరిష్కరించి బోరు వేయించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్‌షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ పేర్కొన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామ పంచాయతీకి చెందిన లింగరావుపల్లి తాండాలో గత కొన్ని రోజులుగా మంచినీటి సమస్య ఏర్పడింది.గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్‌షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాసరెడ్డి వెంటనే స్పందించి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి వివరించారు.ఈ విషయం పట్ల వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మంగళవారం లింగరావుపల్లి గ్రామంలో బోరు పాయింట్ చూపించి బోరు వేయించి గిరిజనుల మంచినీటి సమస్యలను పరిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యేకు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య,ఉప సర్పంచ్ పర్దేపురం మణికంఠ యాదయ్య,మాజీ వార్డు సభ్యులు జేలందర్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పర్దేపుర జంగయ్య,ఇమ్మిడి సాయిలు,నిడుదవెళ్ళి చంద్రశేఖర్,బోచుపల్లి జంగయ్య,బొచ్చుపల్లి శేఖర్,జినుకుంట్ల ప్రవీణ్ కుమార్ గౌడ్,మల్లెమొగ్గల అంజయ్య,రబ్బానీ లాల్యా కంద్య, జమిలి దేవి,రాములు రుక్మిణీ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకోండి

- డిఆర్డిఓ పిడి రఘువరన్

మల్లాపూర్ నవంబర్ 04,ప్రజాజ్యోతి: ధాన్యం కొనుగోలు కేంద్రాలని రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిఆర్డిఓ పిడి రఘువరన్ పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని ముత్యంపేట,సిరి పూర్,కుస్తాపూర్,రత్నాపూర్,మొగిలిపేట్,ఓబులాపూర్,వాల్గొండ,గొర్రె పల్లి,వెంకట్రావ్ పేట్ గ్రామాలలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలని కాగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు,మార్కెట్ కమిటీ చేర్పర్సన్ అంతడుపుల పుష్పలత-నర్సయ్య లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన



ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు.రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జగదీష్, ఎపిఓ సతీష్,మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ ఇట్టేడి నారాయణ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల గంగధర్,ఐకేపీ ఏపీఎం శంకర్,ఐకేపీ సీసీలు శ్రీనివాస్,లక్ష్మిరాజాం,స్రవంతి,పుష్ప,విఓఏ లు,నాయకులు సోమా నాగార్జున,నత్తి రాము రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారమే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలి

--పి ఆర్ టి యు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ

జగిత్యాల టౌన్, నవంబర్04,ప్రజాజ్యోతి ప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 25 2021 ఆగస్టు 12వ తేదీ ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో సంఖ్యా పరంగా మీడియంల వారిగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని పి ఆర్ టి యు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు,



యాల్ల అమర్నాథ్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాము కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 25 ప్రకారం కాకుండా కమిషనర్ కార్యాలయం నుండి విభిన్నంగా ఉత్తర్వులు వచ్చినందున, ఉపాధ్యాయుల సర్దుబాటు జీవో 25 ప్రకారం సర్దుబాటు చేయాలని అన్నారు.

## గాలికింటూ నివారణకు టీకాలు

కథలాపూర్, నవంబర్ 3(ప్రజాజ్యోతి): మండలంలోని కలికోట గ్రామంలో గాలికింటూ నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా అదనపు వైద్యాధికారి పర్యవేక్షించారు. మంగళవారం వైద్యాధికారి అంకం శ్రీనివాస్ తో కలిసి టీకా కార్యక్రమాన్ని సందర్శించి పాడి రైతులతో మాట్లాడారు. పశువులకు



జబ్బువచ్చిన వెంటనే గ్రహించాల్సిన అవసరం రైతులకు ఉందని, పాడి రైతులు తప్పనిసరిగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలని సూచించారు. ఈ నెల 14వరకు టీకా కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఇప్పటి వరకు గంభీర్పూర్, తాండ్రియాల, ఇప్పపెల్లి, పోతారం, కలికోట గ్రామాల్లో 486 పశువులకు టీకాలను వేసినట్లు పశువైద్యాధికారి అంకం శ్రీనివాస్ తెలిపారు. గాలికుంటు సోకిన పశువుల నోటి నుంచి చొంగకారడం, కాలి డెక్కలో పగుళ్లు ఏర్పడి నడవకపోవడం, పాల ఉత్పత్తి తగ్గడం తదితర లక్షణాలు కల్పిస్తాయని దూడలకు రెండు నెలల వయసులోనే మొదటి టీకా వేయించి, నెల తర్వాత బూస్టర్ డోస్ ఇవ్వాలని సూచించారు. తర్వాత ఏటా ఒకసారి టీకా తప్పనిసరిగా వేయిస్తే వ్యాధి నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల నూతన కార్యవర్గం ఏర్పాటు

బీర్ పూర్, నవంబర్04, (ప్రజాజ్యోతి)



బీర్ పూర్ మండలంలోని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల నూతన కార్యవర్గాన్ని మంగళవారం సమావేశం నిర్వహించి ఫీల్డ్ అసిస్టెంట్ల ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడునీ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా శాఖపురం రవి, ఉపాధ్యక్షుడు పసి కొమరయ్య, కార్యదర్శిగా మాటూరి గంగాధర్, కోశాధికారిగా మాండోజి మాధవి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులు చిక్రం రాజు, ఎనగందుల చంద్రశేఖర్, అజ్మీర గంగాధర్, గుండా రమేష్, బందెల రాజేశం తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాల అవార్డుకు పి ఎం శ్రీ బీర్ పూర్ ప్రాథమిక పాఠశాల ఎంపిక ...

ప్రధానోపాధ్యాయుడు జూపాక సుదర్శన్ అభినందించి సన్మానించిన జిల్లా విద్యాధికారి...

బీర్ పూర్,నవంబర్ 4,( ప్రతినిధి) జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం పీ.ఎం.శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపల్స్ వన్డే ఓరియంటేషన్ ప్రోగ్రాం కొమరం భీమ్ ఆదివాసి





భవన్ బంజర హిల్స్ హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా నుండి బీర్ పూర్ మండలంలోని పీఎం శ్రీ బీర్ పూర్ ప్రాథమిక పాఠశాల ఉత్తమ పిఎం. శ్రీ .పాఠశాలగా అవార్డు2025-26 సంవత్సరానికి ఎంపిక కావడం జరిగిందనీ ప్రధానోపాధ్యాయులు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షణ ప్రాజెక్ట్ అధికారులు సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ నవీన్ నికోలాస్ సమగ్ర శిక్ష డైరెక్టర్లు రాజీవ్, వెంకట నరసమ్మ, స్టేట్ జెండర్ కోఆర్డినేటర్ శిరీష, నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి మరియు సమగ్ర శిక్ష ఏ ఎస్పిడి అధికారులు ప్రధానోపాధ్యాయుల కృషిని గుర్తించి అభినందించి సన్మానం చేశారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విద్యాధికారి రాము పీఎం శ్రీ హెచ్ఎం జూపాక సుదర్శన్ ని మెమొంటోతో, శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఉత్తమ పి.ఎం. శ్రీ .బీర్ పూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ పాఠశాల అభివృద్ధికి వారు చేస్తున్న సేవలను గుర్తించి ఘనంగా సన్మానం చేసి ప్రోత్సహించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము , ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ రమేష్, జిల్లా సెక్టోరల్ అధికారులు చిప్ప సత్యనారాయణ, కొక్కుల రాజేష్, కోరుట్లమహేష్, ఏఎస్సీ సంతోష్, పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్నాథ్ రెడ్డి, అకౌంటెంట్ కిషన్, పీఎం శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొని అభినందించారు.

## దివ్యాంగులు, వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలి*

అలింకో ఉపకరణాలు, సహాయక పరికరాలతో మేలు.... ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్..

ల్లంతకుంటలో అలింకో ఉపకరణాలు, సహాయక పరికరాల ఎంపిక శిబిరం పరిశీలన

ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన

రాజన్న సిరిసిల్ల ప్రతినిధినవంబర్ - 04 (ప్రజా జ్యోతి) అలింకో, ఏడీఐపీ, ఆర్వీవై ఆద్వర్యంలో దివ్యాంగులు, వృద్ధులకు సహాయ ఉపకరణాల పంపిణీకి నిర్వహిస్తున్న శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. అలింకో, ఏడీఐపీ, ఆర్వీవై ఆద్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న శిబిరాన్ని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు, వృద్ధులకు ఎంపిక కోసం చేస్తున్న ప్రక్రియను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు, వయో వృద్ధులు ఉపకరణాలు, సహాయక పరికరాల గుర్తింపు కోసము క్యాంపులు నిర్వహిస్తున్నారని వివరించారు. అర్హులందరూ పాలొనాలని సూచించారు. దివ్యాంగులు యూడీఐడీ కార్డ్ కోసం మొబైల్ లేదా మీ సేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులకు కేటాయించిన తేదీల్లో దవాఖానకు వెళ్లాలని, అక్కడ అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. దివ్యాంగులపై వివక్ష చూపవద్దని, అందరితో సమానంగా గౌరవించాలని పేర్కొన్నారు.

అర్హులకు పరికరాలు అందిస్తున్న అలింకో బాధ్యులను అభినందించారు. శిబిరాల్లో అర్హత సాధించిన వారికి చేతి కర్రలు, చంక కర్రలు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు, ట్రై సైకిళ్ళు, రోలేటర్స్, ఎం ఎస్ ఐ ఈ డీ కిట్ / ఎం ఆర్ కిట్, స్మార్ట్ కేన్, అంధుల చేతి కర్ర, ఎల్ బో క్రచ్చేస్, అంధ విద్యార్థులకు స్మార్ట్ ఫోన్లు సహాయక పరికరములు అందిస్తారని వెల్లడించారు. ట్రై పాడ్, టెట్రా ప్యాడ్,చేతి కర్రలు, వీల్ చైర్, వాకర్స్, వాష్ రూమ్ వీల్ చైర్, నడుం పట్టి, మెడ పట్టి, వినికిడి యంత్రాలు, ఫూట్ కేర్ యూనిట్, వాకింగ్ స్టిక్ విత్ సీట్, చంక కర్రలు, ఫోమ్ కుషన్, మోకాళ్ళ పట్టీలు, సహాయక పరికరములు ఇస్తారని తెలిపారు. దివ్యాంగులు, వృద్ధులు కావాల్సిన



పత్రాలు వెంట తీసుకుని రావాలని సూచించారు. ఈ నెల 6వ తేదీ గురువారం చందుర్తి రైతు వేదికలో, 7 వ తేదీన శుక్రవారం వేములవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ముల సముదాయంలో, 10వ తేదీన సోమవారం ముస్తాబాద్ రైతు వేదికలో, 11 వ తేదీన మంగళవారం సిరిసిల్ల సి.నా.రె. కళామంది రంలో శిబిరాలు నిర్వహిస్తారని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. శిబిరంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఎంపీడీఓ శశికళ, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర అందుతుందనిఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో నిర్వహిస్తున్న ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలు, కొనుగోళ్లు పరిశీలించారు. రైతులకు అన్ని వసతులు కల్పించాలని, తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి తరలించాలని అధికారులకు సూచించారు.

ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని వినియోగించుకోవాలి

అర్హులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సాయాన్ని వినియోగించుకొని నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఇల్లంతకుంట లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లును పరిశీలించి, లబ్దిదారులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో లబ్ధిదారులు తమ కలల ఇంటిని పూర్తి చేసుకోవాలని సూచించారు. సందర్శనలో గృహ నిర్మాణ శాఖ పీడీ శంకర్, ఎంపీడీఓ శశికళ, తదితరులు ఉన్నారు.†

## క్షతగాత్రులను పరామర్శించిన గుంజపడుగు హరిప్రసాద్

కరీంనగర్ టౌన్, నవంబర్ 4( ప్రజాజ్యోతి) తెల్లవారుజామున జరిగిన తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామం వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో దాదాపు 15 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడి ప్రభుత్వ హాస్పిటల్ చికిత్స పొందుతున్న క్షేతగత్రులను జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్లో బుధవారం పరామర్శించారు.బస్ ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, జిల్లా నాయకులు చంటి శ్రీనివాస్, కుతాడి శ్రీనివాస్, గాల్లపల్లి రత్నాకర్, హస్నాబాద్ రాజ్ కుమార్, కొత్తురి రఘు, దుర్శెట్టి లక్ష్మణ్, హుస్సేన్ తదితరులు ఉన్నారు.



## ప్రైవేట్ కంప్లైంట్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

జిల్లా ఇన్ చార్జి ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.బి.పుష్పలత

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 4 (ప్రజా జ్యోతి ) రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 5 ప్రజా జ్యోతిప్రజా జ్యోతిఈ నెల 15న జరిగే ప్రత్యేక లోక్ అదాలత్ లో ప్రైవేట్ కంప్లైంట్ కేసులు, పాత కేసుల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఇన్ ఛార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షురాలు జిల్లా న్యాయ సేవాధికర సంస్థ, రాజన్న సిరిసిల్ల శ్రీమతి.B.పుష్పలత అన్నారు. మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులతో స్పెషల్ లోక్ అదాలత్ పై సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరవ జిల్లా జడ్జి గారు మాట్లాడుతూ ప్రజల మేలు కోసం పాత కేసుల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న చిన్న క్రిమినల్ కేసులు, ఇతర కంపౌండబుల్ కేసులను ఆధునిక పద్ధతుల్లో సమర్థవంతంగా పరిష్కరించేందుకు, ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ఉపయోగపడుతుందని అన్నారు. కోర్టులపై కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు, ప్రజలకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని గుర్తుచేశారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ గారు, సిరిసిల్ల బార్ అసోసి




యేషన్ అధ్యక్షులు J.శ్రీనివాసరావు మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో మిగిలిన సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

చిన్న బోనాలలో కౌన్సెలింగ్ ప్రక్రియ పరిశీలించి, అధికారులకు సూచనలు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 04 (ప్రజాజ్యోతి) జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలిన సీట్ల భర్తీకి మంగళవారం నిర్వహిస్తున్న కౌన్సెలింగ్ ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. 2025-2026



విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీకి ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాలలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం కౌన్సెలింగ్ నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు.ఆ విద్యాలయంలో ఏర్పాటు చేసిన వివిధ డెస్క్ లు, సర్టిఫికెట్ల పరిశీలనను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల కో ఆర్డినేటర్ జె జె థెరిసా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు....

సుల్తానాబాద్, నవంబర్ 04 (ప్రజా జ్యోతి ): జాతీయస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బేస్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ నెలలో జగిత్యాల జిల్లాలో





జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బేస్బాల్ పోటీలలో సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల సాయి గణేష్ పదవ తరగతి, ఎస్ సాత్విక్ 9వ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 7 నుండి 9వ తేదీ వరకు మహారాష్ట్ర షిరిడి లో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, శివ,సతీష్,మమత విద్యార్థులు పాల్గొన్నారు.

## తడిసి ముద్దయిన వరి ధాన్యం

ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలనీ రైతుల వేడుకోలు

శంకరపట్నం,నవంబర్ 4 (ప్రజా జ్యోతి)



న్యూస్ శంకరపట్నం మండలంలో మంగళవారం ఉదయం వర్షం మొదలైంది. వరి పంటలు కోత దశలో ఉన్న వరి పొలాలు నేలకోరిగాయి. కొనుగోలు కేంద్రాల్లో కళ్ళల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయ్యాయి. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. గతంలో కురిసిన వర్షాలకు కొంత నష్టపోగా ఇప్పుడు అకాల వర్షం రావడంతో ఆరుగాల కష్టం వృధా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తీమశాతం చూడకుండానే ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## ఎమ్మెల్యే గంగుల ను కలిసిన అర్బన్ బ్యాంక్ పాలకవర్గం

కరీంనగర్ టౌన్, నవంబర్ 4 (ప్రజాజ్యోతి) ది కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ చైర్మెన్, పాలకవర్గ సభ్యులు మాజీమంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగులను వారి నివాసం లో



బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ కర్ర రాజశేఖర్ తో పాటు సభ్యులకు శాలువ కప్పి సత్కరించి వారిని ఎమ్మెల్యే అభినందించారు . బ్యాంకు అభివృద్ధి తో పాటు ఖాతాదారులకు మంచి సేవలను అందించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల తో పాటు అర్బన్ బ్యాంక్ చైర్మెన్ కర్ర రాజశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రగతిశీల ఉద్యమాలను ఉదృతం చేద్దాం - మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకుందాం

ఉద్యమాలను పి.డి.ఎస్.యు 23వ మహాసభ ల సందర్భంగా విద్యార్థుల భారీ ర్యాలీ- సభ

పిడియస్యు రాష్ట్ర అధ్యక్షుడు కే పృధ్వి

సత్తుపల్లి నవంబర్04(ప్రజా జ్యోతి) దేశానికి ప్రమాదకరంగా మారుతున్న కుల, మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకునేందుకు విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ప్రగతిశీల భావజాల వ్యాప్తోద్య మాలను బలోపేతం చేయాలని




పిడియస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కే పృధ్వి పిలుపునిచ్చారు. మంగళవారం పి.డి.ఎస్.యు. 23వ జిల్లా మహాసభల సందర్భంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలో వేలాది మంది విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించినారు.బాలికల జూనియర్ కాలేజీ నుండి ప్రారంభమైన ర్యాలీ జె.వి.ఆర్. డిగ్రీ కాలేజీ, ఎస్.బి.ఎస్. జూనియర్ కళాశాల మీదుగా రింగ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగించినారు. అనంతరం జెండా ఆవిష్కరణను జిల్లా అధ్యక్షుడు తిప్పరపు లక్ష్మణ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ విప్లవ విద్యార్థి ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరుల స్మారకార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, విప్లవ జోహార్లు అర్పించారు.

నీలం రామచంద్రయ్య భవనంలో జరిగిన జిల్లా మహాసభల కు అధ్యక్షత జిల్లా మహాసభల కువహించిన జిల్లా అధ్యక్షుడు తిప్పరపు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ




భూమి, భుక్తి, విముక్తి కోసం, కులం, మతం, దోపిడీ, పీడన, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజం కోసం పోరాడిన వీరుల త్యాగాలు వెలకట్టలేనివి. విప్లవకారులు మరణించినప్పటికీ ప్రజా పోరాటాల్లో చిరస్థాయిగా జీవిస్తారు అన్నారు. భారత పార్లమెంటరీ పాలనకు 78 సంవత్సరాలు గడిచినా ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు అందించడంలో విఫలమైందని, దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు కొనసాగు తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను కార్పొరేట్ శక్తుల చెరలోకి నెట్టేస్తున్నాయి. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలను విద్యారంగానికి దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచింది కానీ పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో విఫలమైంది అన్నారు. విద్యార్థి అమరవీరుల పోరాటస్ఫూర్తితో నేటి విద్యార్థులు ముందుకు సాగి శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపన కోసం ఉద్యమించాల్సిన అవసరాన్ని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఏ వెంకన్న, పౌరహక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శ శ్రీనివాసరావు, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి బీరేలి లాజర్, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి గంట శ్రీనివాస్, మీడియా షో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, అమర్లపూడి శరత్ సందేశాలు తెలియజేశారు. పి.డి.ఎస్.యు. నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఈ జిల్లా నాయకుడు శశి, ఫాషా, యశ్వంత్,అశోక్,శ్రీను, వెంకటేష్ సుశాంత్ హరి సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాస రచన పోటీల లో టాలెంట్ విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి నవంబర్04(ప్రజా జ్యోతి)

సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి ముప్పాళ్ళ కావ్య సత్తుపల్లి సమితి స్థాయిలో ద్వితీయ స్థానం బహుమతి సాధించింది.

అదేవిధంగా పాఠశాల స్థాయిలో తెలుగు మీడియం నుంచి ముప్పాల కావ్య



ప్రథమ బహుమతి, కొట్టె మౌనిష ద్వితీయ బహుమతి, చింతకింద హేమ సుహాసిని తృతీయ బహుమతిని, ఇంగ్లీష్ మీడియం లో ప్రథమ బహుమతి చిన్నంశెట్టి లాస్య శ్రీ, ద్వితీయ బహుమతి కలవకుంట్ల లక్ష్మీ ప్రసన్న, తృతీయ బహుమతి జక్కంపూడి తన్వీ, హిందీ మీడియం విభాగంలో ప్రథమ బహుమతి షేక్ ఆస్పియా, ద్వితీయ బహుమతి షేక్ హుస్నేన్ బి, తృతీయ బహుమతి షేక్ సుమయ కౌసర్ లు సాధించి సర్టిఫికెట్, షిల్డ్ లు బహుమతులు పొందినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎన్ని బహుమతులు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు మా పాఠశాలకు రావటం అభినందనీయ మని, విద్యతోపాటు నైపుణ్యంతో కలిగిన తెలివితేటలను అందించడం మా పాఠశాల ప్రత్యేకత అని తెలియజేశారు. అనంతరం విజేతలను టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ పులి అరుణ, ఉపాధ్యాయ బృందంఅభినందించి, అభినందనలు తెలియజేశారు.

# జె.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ కు శుభాకాంక్షలు

ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్

సత్తుపల్లి నవంబర్04(ప్రజా జ్యోతి)

స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి జె.వి.ఆర్ ఓసి ప్రాంగణంలో జె.వి.ఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ అడిషనల్ జనరల్ మేనేజర్ గా ప్రమోషన్ పొందిన సందర్భంగా ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ జనరల్ మేనేజర్ ప్రహ్లాద్ ను అభినందిస్తూ పుష్పగుచ్ఛం ఇచ్చి,శాలువాతో ఘనంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థ ప్రగతికి




వెన్నెముకగా నిలిచే కార్మిక వర్గానికి మెరుగైన ప్రయోజనాలు కల్పిస్తూ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల సాధనలో స్ఫూర్తి దాయకమైన విజయాలతో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని,సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ అభినందిస్తూ సింగరేణిలోనే అత్యధికంగా జే.వి.ఆర్ ఓసి నుండి సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు అధికారులు ,ఉద్యోగుల సమన్వయంతో జే.వి.ఆర్ ఓసి వార్షిక లక్ష్యం ఉత్పత్తి సాధనకు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా సత్తుపల్లి సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి పై అధికారులతో సంప్రదించి ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్,బాలాజీ ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసి,నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ సి.హెచ్.పి,జే.వి.ఆర్ ఓసి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ ఖాజా మొయినుద్దీన్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి,సురేష్,రఘువీర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేందర్రావు,నాయకులు సందీప్,రషీద్,రఫీ,మురళి, శివ,మొయినుద్దీన్, రాంసింగ్,ఇక్బాల్, శ్రీకాంత్ , మంగీలాల్ ,సాదిక్ ,షట్రకు బాబు,రాంబాబు,రవి శంకర్ ,గోపి,దాసరి శ్రీనివాస్, బాలకృష్ణ ,చెరుకు రాజు, మోసిన్ ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ధర్నాకై గ్రామాలలో విస్తృత ప్రచారం చేసిన

-అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు

టేకులపల్లి,నవంబర్04, ప్రజా జ్యోతి:

రైతాంగ సమస్యలను పరిష్కరించాలని అకాల వర్షంతో తడిసి ముద్దయిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని పంట నష్టపోయిన రైతాంగానికి 50000 ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈ నెల10వ తేదీన కలెక్టర్ కార్యాలయము ముందు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వ హిస్తున్నారు. మంగళవారం రాజారామ్



తండా,మూరుట్ల తదితర గ్రామాలలో ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం బేతంపూడి గ్రామంలో జరిగిన కలెక్టరేట్ ధర్నా జయప్రదం కై జరిగిన సన్నాహక సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ లు మాట్లాడుతూ చలో కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వర్షాలతో రైతాంగం దిక్కు తోచని స్థితిలో ఉన్నారని రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితిలో కొట్టుమిట్టా డుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకొని భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐకెయంఎస్ జిల్లా నాయకులు ఎట్టి నరసింహా రావు,భుక్య హర్షా, ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి గుగులోతు రామచంద్,భూక్య నర్సింగ్, భూక్య కిర్య,మేకల వినోద్, పూణెం సమ్మయ్య,పూసం రుక్కమ్మ, ధరావత్ వెంకన్న, ఆంబోతు బాలు, బానోతు వెంకట్రాం,పివైల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్,కోడెం రవి, బీక్య తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 6న పత్తి కొనుగోలు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దు

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

గురువారం నాడు మార్కెట్ యార్డుకు పత్తి తీసుకొని రావద్దు

ఖమ్మం జిల్లాలో 242 మంది రైతుల నుంచి 478 మెట్రిక్ టన్నుల పత్తి కొనుగోలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

నవంబర్ 6న పత్తి కొనుగోలు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.కలెక్టరేట్ లో మంగళవారం పత్తి కొనుగోలు పై మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిన్నింగ్ మిల్ యాజమాన్యం, సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 242 మంది రైతుల నుంచి 478 మెట్రిక్ టన్నుల పత్తి ఇప్పటి వరకు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. నాణ్యమైన పత్తి మద్దతు ధరపై కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు గురువారం నవంబర్ 6వ తేదీన బంద్ పాటిస్తున్న నేపథ్యంలో రైతులు యాప్ లో నవంబర్ 6వ తేదీన పత్తి అమ్మకం కోసం సిసిఐ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని, అదే విధంగా ఖమ్మం, ఏన్కూరు మార్కెట్ యార్డులకు పత్తి తీసుకొని రావద్దని రైతులను కోరారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహరావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బి. గంగారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ లు, కాటన్ అసోసియేషన్ ప్రతినిధులు, సీసీఐ ప్రతినిధులు,వ్యవసాయ శాఖ ఏడిఏ వాసవి రాణి, ఆరెంపుల జి.ఆర్.ఆర్.కాటన్ ఇండస్ట్రీస్ గోదవర్తి శ్రీనివాస్, తిరుమలాయ పాలెం శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ మిల్ కృష్ణమూర్తి, తల్లాడ స్టేబుల్ రిచ్ కాటన్ ఇండస్ట్రీస్ దర్గయ్య, మధిర మంజిత్ కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ రాందేవ్ శర్మ, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.†




# వనజీవి రామయ్య సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి ఎంపీ రఘురాం రెడ్డికి ఆహ్వానం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా ప్రముఖ నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి రావలసిందిగా కోరుతూ ఆ చిత్రం బాధ్యులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని ఆహ్వానించారు. చిత్ర దర్శకులు వేముగంటి, ఖమ్మం నగరానికి చెందిన ఈ మూవీ మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్ మంగళవారం హైదరాబాద్ లోని ఎంపీ నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 21వ తేదీన బల్లేపల్లి లోని నేచర్ వ్యాలీలో జరిగే షూటింగ్ ఆరంభ వేడుకకు తప్పక హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ లక్షలాది మొక్కలు నాటి, వాటి సంరక్షణకు జీవితాన్ని అంకితమిచ్చిన గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా సినిమా అంటే భావితరాలకు స్ఫూర్తి నింపేలా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



# రైతుల పక్షపాతి ప్రజా ప్రభుత్వం

-ప్రభుత్వ మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లందు, నవంబర్ 4, ప్రజాజ్యోతి: రాష్ట్రంలోని ప్రజల ఆశీర్వాదాలతో ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. మంగళవారం ఇల్లందు వ్యవసాయ మార్కెట్ లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సంవత్సరం వాతావరణ పరిస్థితులు అనుకూలించనపోవడంతో రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. రైతులకు లబ్ధి చెకుర్చాలనే ఉద్ధేశంతో ప్రభుత్వం క్వింటా ధర రూ. 2400 గా నిర్ణయించి కోనుగోలు చేస్తుందని తెలిపారు. ఇల్లందు పరిసర ప్రాంతాలలో కొంత మంది వారే సొంతంగా






ధర నిర్ణయంచి, కొనుగోలు చేస్తున్నట్లుగా వాట్సఫ్ ద్వారా నాకు సమాచారం వచ్చిందని, రైతులను దోచుకోని, ఆర్థికంగా నష్టపరచాలని చూస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలలో రైతుల పంటకు గిట్టుబాటు ధర రాకుండా ఇబ్బందులకు గురి చేసే వారిపై నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్, వ్యవసాయ, సహకార సంఘాల అధికారులకు సూచించారు. అదేవిదంగా ప్రభుత్వ గిట్టుబాటు ధర గూర్చి రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. రైతులు వారి పంటలను గ్రామాల్లో కాకుండా మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలోని అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, పిఏసిఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, డిఎస్పి ఎన్ చంద్రభాను, మార్కెపేడ్ డియం సునిత, ఆత్మ కమిటి చైర్మెన్ బోడా మంగిలాల్, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, వ్యవసాయ శాఖ ఏడిఏ లాల్ చంద్, ఏఓ సతీష్, మార్కెట్ కమిటి సెక్రటరి సుచిత్ర, మానిటరింగ్ ఆఫీసర్ రాజేష్, సోసైటి డైరెక్టర్లు కిన్నెర నర్సయ్య, బందారి శ్రీను, రావుల రమేష్, ఇర్ప మల్లమ్మ, కునుసోత్ రాము, గుంటి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, గందె సదానందం, నాయకులు పూనెం సురేందర్, కాకటి భార్గవ్, తాటి భిక్షం, పులి సైదులు, మూతి కృష్ణ అరెం కిరణ్, పాయం కృష్ణ ప్రసాద్, మాజీ సర్పంచులు కల్తీ పద్మ, పాయం లలిత, ధనసరి స్రవంతి, చీమల వెంకటేశ్వర్లు, మాజీ యంపిపి మోకాళ్ళ వెంకటమ్మ, వ్యవసాయ శాఖ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు రెండు ఆవులు మృత్యువాత

టేకులపల్లి,నవంబర్04, ప్రజాజ్యోతి: మండలంలోని బోడులో మంగళవారం మధ్యాహ్నం ఓంటి గంట సమయంలో పిడుగుపాటుకు రెండు పాడి ఆవులు మృత్యువాత పడ్డాయి.బోడు గ్రామానికి చెందిన మాడే సంజీవ, కేగర్ల నరసయ్య లకు చెందిన ఆవులు మెతకు వెళ్ళి పిడిగుపాటుకు మృతి చెందాయి.తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరింది.



# రవాణాశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు

బూర్గంపహాడ్,నవంబర్4 (ప్రజా జ్యోతి): మండలంలోని సారపాక ప్రధాన రహదారిపై భద్రాచలం అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహన పత్రాలు కలిగి ఉండాలని రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు.నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, ఇతర మోటార్ వాహనాలు నడిపేవారు సీటు బెల్టు ధరించడమే కాకుండా డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని అన్నారు.



# మార్కుల సాధనలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సింగరేణి

ఇల్లందు, నవంబర్ 4, ప్రజాజ్యోతి:

ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కుల సాధనలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సింగరేణి ఉందని జియం ఎడ్యుకేషన్ వెంకట చారి అన్నారు. మంగళవారం ఆయన సింగరేణి స్కూల్ ను సందర్శించారు. మొదటి సారి ఇల్లందుకు వచ్చినందున జియం కార్యాలయం జియం కృష్ణయ్య, ఇతర ఉన్నత అధికారులు, స్కూల్ లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సింగరేణి స్కూల్ సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడి పిల్లల చదువు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జియం ఎడ్యుకేషన్ వెంకట చారి మాట్లాడుతూ ఈ 2025 -26 విద్యా సంవత్సరంలో పాఠశాల మొదటి రోజు నుండే పిల్లలకు ఇంటిగ్రేటెడ్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఒలింపియాడ్, గేమ్స్, ఎన్సిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్, కల్చరల్ వంటి అన్నిటిలో పిల్లలకు హోలిస్టిక్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం రామస్వామి, ఏజీఎం (ఐఈడీ) గిరిధర్ రావు, ప్రభాకర్, డిజియం (పర్సనల్) అజ్మీర తుకారాం, డీజియం (ఫైనాన్స్) మధుబాబు, పర్చేజ్ అధికారి దిలీప్ కుమార్, ఎన్విరాల్ మెంట్ అధికారి యన్ సతీష్, ఇతర ఉన్నత





అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొద్దుల శ్రీనివాస్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విప్లవోద్యమంలో అమరులైన వీరుల అడుగు జాడల్లో నడుద్దాం.

న్యూ డెమోక్రసీ. గుండాల ప్రజా జ్యోతి 4

విప్లవోద్యమంలో అమరులైన వీరుల అడుగుజాడల్లో నడుద్దామని న్యూ డెమోక్రసీ నాయకులు కోరం సీతారాములు ముట్టి సత్యములు అన్నారు మంగళవారం అమరవీరుల వారోత్సవాలు భాగంగా గుండాల మండలం రోల్లగడ్డ అమరుడు లింగన్న స్తూపం వద్ద మాట్లాడారు న్యూ డెమోక్రసీ నాయకులు అర్రెమ్ నారాయణ జెండా ఆవిష్కరించిన అనంతరం ఆ పార్టీ నాయకులు గడ్డం లాలయ్య అధ్యక్షతన జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ దోపిడి పాలనను వ్యతిరేకిస్తూ అమరులైన వీరుల ఆశయ సాధనలో పోరాడాలని పిలుపునిచ్చారు భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం ఎంతోమంది వీరులు తమ అమూల్యమైన ప్రాణాలను ఈ విప్లవోద్యమం లో పేద ప్రజల అభ్యున్నతి తమ అమూల్యమైన ప్రాణాలను వదిలారని వారన్నారు కేంద్ర ప్రభుత్వం నేడు అడవుల్లో లభించే



ఖనిజ సంపదను దోచుకెల్లడం కోసం అడవి కి మూలాలైన ఆదివాసులను బయటికి నెట్టేయడం కోసం నక్సలైట్ల ముద్ర వేసి ఎన్కౌంటర్ల పేరు చంపుతున్నారని దీన్ని ప్రజలు తిప్పి కొట్టాలన్నారు పేద ప్రజల అభ్యున్నతికై అమరులైన అనేకమంది వీరుల త్యాగాల బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని దేశ అభివృద్ధికై పాటుపడాలన్నారు దేశంలో పేదరికం ఉన్నంతకాలం దోపిడి చేసే వ్యవస్థ ఉన్నంతకాలం పోరాటాలు ఉంటాయని ఆ పోరాటాల వెలుగులో అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలని పోరాటం ద్వారానే సమాజ మార్పు జరుగుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో యాసారపు వెంకన్న పెండేకట్ల పెంటన్న మంగన్న లక్ష్మీనారాయణ పొట్టెన్న భుక్య వెంకన్న ఎల్లన్న తాటి రమేష్ నాగేశ్వరరావు నరసింహారావు నరసన్న తదితరులు పాల్గొన్నారు

# సామాజిక తెలంగాణ సాధన యే మా లక్ష్యం

**మా అజెండా నచ్చిన వారికి, నచ్చని వారి కూడా స్వాగతం**

**జాగృతిని బలోపేతం చేసి ప్ర జల సమస్యలు తీర్చేపని చే స్తాం**

**నాలుగు నెలల పాటు ప్రజల తో మమేకమైన తర్వాత నిర్ణ యం తీసుకుంటాం**

**ఎక్కడికి వెళ్లిన సరే సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి**

**వాటిలో నాలుగు సమస్యలు పరిష్కారం చేసినా మా జన్మ ధ న్య మైనట్లే**

**ఆదిలాబాద్ జిల్లాలో చాలా స మస్యలు మాదృష్టికివచ్చాయి**

**అధికారులు, పాలకులు పట్టిం చు కుంటే పత్తి రైతుల సమస్య తీరుతుంది**

**వాటి పరిష్కారానికి మా వం తు ప్రయత్నం చేస్తాం**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురా లు కల్వకుంట్ల కవిత**

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 4, (ప్రజా జ్యోతి): తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో ఆదిలాబాద్ నా లు గో జిల్లా, 33 జిల్లాల్లో ప్రజ లను కలిసి వారి సమస్యలు తె లుసుకునేందుకే ఈకార్యకమం ప్రారంభించడం జరిగిందని, ప్ర జల సమస్యలను మీడియా ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకె ళ్లి పరిష్కారానికి ప్రయ త్నిస్తా మని తెలంగాణ జాగృతి అధ్య క్షురాలు మాజీ ఎమ్మెల్సీ కవిత అన్నారు. తాము ఎక్కడికి వె ళ్లినా సమస్యలు వెల్ కం చేస్తు న్నాయని పేర్కొన్నారు. జనం బాట కార్యక్రమంలో భాగంగా కల్వకుంట్ల కవిత సోమవారం ఆదిలాబాద్ ప్రాంతంలో పర్య టించారు. అదిలాబాద్ ప్రాం తంలో ఉన్న చనాక కొరట ప్రా జెక్టును సందర్శించారు. అనం తరం జైనథ్ లక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శిం చారు.అనంతరం జిల్లా కేంద్రం లోని పత్తి మార్కెట్ యార్డ్ ను సందర్శించి రైతులు ఎదుర్కొం టున్న సమస్యలను తెలుసుకు న్నారు. అనంతరం రాత్రి కొము రం భీం కాలనీ సందర్శించి అ క్కడ ఆదివాసి గిరిజనులు ఎ దుర్కొంటున్న సమస్యలను తె లుసుకున్నారు. సోమవారం ఆదిలాబాద్ లోనే బస చేసిన కవిత మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఆమెమాట్లాడారు. తెలంగాణలో అన్ని సమ స్యల కు రాష్ట్రమొక్కటే పరిష్కారం అనుకున్నామని



కానీ రాష్ట్రం వచ్చాక కొన్ని సమస్యలు పరి ష్కరించుకున్నామని, కొన్ని సమస్యలకు శాశ్వత పరి ష్కా రం చేసుకున్నామన్నారు.ఇంకా పరిష్కరంకానీ సమస్యలు కూ డా చాలా ఉన్నాయని అన్నా రు. వాటి గురించి ప్రజల వద్దకే వెళ్లి తెలుసు కుంటామని, స మస్యలను అర్థం చేసుకుం టా మని అన్నారు. తాను 20 ఏళ్లు గా ప్రజా జీవితంలో ఉన్నాన ని, ఫీల్డ్ లో ఎంత పెద్ద ఎత్తున ప్రజలకు వద్దకు వెళ్తే అంత క్లా రిటీ వస్తుందని అన్నారు. సో మవారం ఆదిలాబాద్ లో ని మార్కెట్ యార్డులో పత్తి రైతు ల పరిస్థితి చూస్తే చాలా బాధ అనిపించిందని అన్నారు.పత్తి సీజన్ ఉందని, అదే విధంగా మొంథా తుపాను ఎఫెక్ట్ ఉంద ని,ప్రజా ప్రతినిధులకు ముందే తెలుసు కానీ ఎంపీ, ఎమ్మెల్యే సహా ఏ నాయకులు కూడా ముందస్తు జాగ్రత్తలు తీసుకోలే దని అన్నారు. కనీసం జిల్లా క లెక్టర్ అయినా సమస్యను ప్ర భుత్వం ముందు ఉంచి ఒత్తిడి పెంచాల్సిందని అన్నారు. పత్తి తేమ శాతం పెంచి తీసు కోవా లని తాను కలెక్టర్ ని కోరానని చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నిక ల ప్రచారం మీద ఉన్న శ్రద్ధ ప్ర భుత్వానికి పత్తి రైతుల మీద లేదని అన్నారు. జూబ్లీ హిల్స్ లో రైతులు లేరు కనుక వారిని పట్టించుకోవటం లేదని, ఏదై నా రూరల్ ప్రాంతంలో ఉప ఎ న్నిక వచ్చి ఉంటే రైతుల అన్ని సమస్యలు తీరేవని అన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వ చ్చిందని, కానీ ఈ ప్రభుత్వం లో రైతు సంతోషంగా లేడని, పత్తి, సోయ, వరి, మక్కా ఏ రై తుకు కూడా మంచి జరగటం లేద వాపోయారు. రైతును వి స్మరిస్తే రాజ్యం బాగుండదని, రై తుకు అన్యాయం చేయవద్దని అన్నారు. బోనస్ ఇవ్వటం లే దని, రైతు భరోసా ఇస్తామన్నం త ఇవ్వలేదని, యూరియా లే దని, పైగా కరెంట్ కోతలు,ఇలా అయితే రైతు ఏలా పనిచేసుకో వాలి? అని ప్రశ్నించారు. పత్తి రైతు యార్డ్ లోకి రాగానే తేమ శాతం చూస్తున్నారని, అలా కా కుండా వారు ఆరబెట్టుకున్న త ర్వాత తేమ శాతం చూడాలని సూచించారు. ఈ విషయంపై కలెక్టర్ తో మాట్లాడితే సమస్య పరిష్కారానికి అంగీకరించారని తెలిపారు.ప్రతిపక్షం మాదిరిగా వాయిస్ తామువినిపిస్తామని, చిన్న సమస్యలైనా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. సీ సీఐ ఛైర్మన్ తో కూడా తాను మాట్లాడతానని, కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ తో తనకు పరిచ యం ఉ ందని, వారితో మాట్లా డి పత్తి రైతుకు మేలు చేస్తానని అన్నారు. ఆంధ్రా, తెలంగాణ లో తుపాను కారణంగా ప్రత్యేక పరిస్థితులు ఉ న్నాయని, వీటి గురించి బీజేపీ ఎంపీ కేంద్రంతో మాట్లాడి పత్తి రైతుకు మేలు చే యాలని అన్నారు.ఆదిలాబాద్ జిల్లాలో చనాఖా- కొరటా, కుప్తి ప్రాజెక్ట్ లు కావాల్సి ఉన్నాయ ని వాటిని పూర్తి చేయాలని అ న్నారు.చనాఖా- కొరాట ప్రాజెక్ట్ ది గమ్మతి కథ అని, మొదట 3 వందల కోట్ల అంచనాలు కాస్త 2 వేల కోట్లు అయ్యాయని అ యినా పనులు పూర్తి కాలేదని, ప్రాజెక్ట్ వ్యయం ఎందుకు పెరి గిందో బీఆర్ఎస్ చెప్పాలి?అని అన్నారు. మహారాష్ట్రలో1500 ఎకరాల భూ సేకరణ ఇంకా జ రగనే లేదని, ప్రాజెక్ట్ నీళ్లు ఓవ ర్ ఫ్లో అవుతే ఇబ్బంది లేకుం డా మహారాష్ట్ర వైపు బండ్ క ట్టారని, కానీ మన వైపు బండ్ కట్టలేదని అన్నారు. మన ప్రజా ప్రతినిధులకు ఇంత చిన్న విష యం పై కూడా శ్రద్ధ లేదని విమ ర్శించారు. చనాఖా, కొరాట ప్రా జెక్ట్ తక్షణమే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరో 10 శాతం పనులు పూర్తి చేస్తే 50 వేల ఎకరాలకు నీళ్లు వస్తాయని పాలకులు త్వరగా పూర్తిచేసే ప్రయత్నం చేయాల ని కోరారు. ఆదిలాబాద్ నడి బొడ్డున ఉన్న కొమురం భీమ్ కాలనీలో వెయ్యి మంది వివిధ ఆదివాసీ తెగల నివాసానికి సంబంధించి సమస్య ఉందని, ఈ భూమిలో ప్రైవేట్ వాళ్ల భూములు ఉ న్నాయంటున్నా రని, ప్రభుత్వం వారిని పిలిచి మాట్లాడితే సమస్య తీరుతుం దని అన్నారు. ఇక్కడ ఆదివా సీల కోసం ఏమీ చేయ టంలే దు కానీ మావలలో 181 ఎక రాల ప్రభుత్వ భూమిని పెద్ద వాళ్ల కోసం రిజిస్ట్రేషన్ చేశా ర ని ఆరోపించారు. మరి పేద వా ళ్లైన ఆదివాసీల కోసం ప్ర భు త్వం ఎందుకు పెద్ద మనసు చే సుకోవటం లేదు? అని ప్రశ్నిం చారు. ఈ విషయంలో తాము గవర్నర్ దగ్గరికి వెళ్లి పట్టాలు తెచ్చుకుంటామని అన్నారు. బోథ్ ను రెవెన్యూ డివిజన్ చే సుకునేందుకు జాగృతి శ్రేణులు పోరాటం చేస్తారని అన్నారు. కుప్టి ప్రాజెక్ట్ లో ఇప్పటి వరకు తట్టెడు మట్టి కూడా తీయ లే దని అన్నారు. సిరిచెల్మ వద్ద కూడా ప్రాజెక్ట్ చేపట్టాల్సి ఉంద న్నారు. బోథ్ లో అన్ని ప్రాజెక్ట్ లను పూర్తి చేసేలా ప్ర భుత్వం పై ఒత్తిడి పెంచుతామని అన్నా రు. జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసుకున్న మండలాల్లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ పెంచాలని, బోథ్ లో ని వెల్ఫేర్ స్కూల్ కు బిల్డింగ్ లే దని, దాన్ని ఆదిలాబాద్ లో పె ట్టి నడుపుతున్నారని, వెంటనే బిల్డింగ్ పూర్తి చేయాలని, ఈ ప్రాంతంలో కడతామన్న వంద పడకల ఆస్పత్రి వెంటనే నిర్మిం చాలని డిమాండ్ చేశారు. సో మవారం జైనథ్ టెంపుల్ కు వె ళ్లగా 11 వందల ఏళ్ల చరిత్ర ఉ న్న టెంపుల్ అదని, గర్భ గుడి లోకి నీళ్లు వస్తున్నాయని, ఇక్క డి ఎంపీ నగేష్ రూ. 20 లక్షలు ఇస్తే చాలు సమస్య తీరుతుం దని అన్నారు. బీజేపీ వాళ్లు ఎ న్నికలు వచ్చినప్పుడు రాము డి పేరు చెప్పి ఓట్లు అడుగు తారని, ఎన్నికలు అయిన త ర్వాత కూడా దేవుని కోసం ప నిచేయాలని అన్నారు.

ఎంపీ నిధుల నుంచి నగేష్ అన్న రూ. 20 లక్షలు ఇవ్వాలని విజ్ఞప్తి చే శారు. తాను కూడా వీలైనంత సాయం చేస్తానని, వచ్చే ఏడా ది నాటికి సమస్య లేకుండా చే సుకుందామని అన్నారు. ఇ క్క డి ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పా యల్ శంకర్ జైనథ్ వరకు వె ళ్లాలని సూచించారు. ఆ ప్రాం తాన్ని మంచి టూరిస్ట్ సర్కిల్ గా డెవలప్ చేసే ప్రయత్నం చే యాలని కోరారు. కొత్తగా చే సుకున్న గ్రామపంచాయితీ ల్లో వసతులు పెంచాల్సిన అవస ర ముందని,ఆదిలాబాద్ లో ఐ టీ టవర్ పూర్తి అయ్యాక కంపె నీలు వచ్చేలా మంత్రి శ్రీధర్ బా బు కృషి చేయాలని కోరారు. ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ కోసం వెయ్యి ఎకరాలు టౌన్ మధ్యలో సేకరించే ప్ర యత్నం చేస్తున్నారని,దాని కారణంగా చాలా మంది ఇళ్లు కోల్పోయే పరిస్థితి ఉంటుంద ని,ఎయిర్ పోర్ట్ కోసం ఊరు బ యట ప్రభుత్వ భూమిని చూ డాలని,దాని ద్వారా ఆదిలాబా ద్ మరింత అభివృద్ధి చెందు తుందని అన్నారు.ఆదిలాబాద్ టౌన్ లో రెండు అండర్ బ్రిడ్జి లు, ఒక ఓవర్ బ్రిడ్జి పూర్తి కాక పోవటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అవి రైల్వే బ్రిడ్జిలే నని, స్థానిక ఎంపీ రైల్వే మంత్రితో మాట్లాడి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పటాన్ చెరు, ఆర్మూర్, ఆదిలాబాద్ రైల్వే లైన్ వచ్చే లా కేంద్రంతో మాట్లాడాలని,ఈ ప్రాంతం అభివృద్ధి చెందితే ఇ క్కడకు పరిశ్రమలు వస్తాయని అన్నారు. చెప్పుకోదగ్గ పరిశ్రమ లు ఇక్కడ లేవని, ప్రజా ప్రతిని ధులు పరిశ్రమలు తెచ్చేందుకు కృషి చేయాలని సూచించారు.తరుణం బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాల్సిన అవసరముందని,ఆ బ్రిడ్జి వద్ద ఒక పిల్లవాడు కొ ట్టు కుపోయాడని,ఐదు లక్షలు ఇచ్చి చేతులు దులుపు కోవ టం కాదని, వెంటనే బ్రిడ్జి పను లను పూర్తి చేయాలని సూచిం చారు.ఖానాపూర్ చెరువులో కనీసం గుర్రపు డెక్క ను కూడా తీయటం లేదని అన్నారు. ప్ర భుత్వం ఫీజు చెల్లించక పోవ టంతో ప్రైవేట్ కాలేజ్ లు బం ద్ చేస్తున్నాయని,ఈ పరిస్థితికి కారణమైన ప్రభుత్వం సిగ్గు పడాలని అన్నారు. కాంట్రాక్టర్ల కు డబ్బులు ఇస్తారు. కానీ పేద పిల్లలకు చదువు చెప్పే కాలేజ్ యాజమాన్యాలకు ఫీజు రీ యింబర్స్ మెంట్ ఇవ్వరా? అని ప్రశ్నించారు.ప్రభుత్వమే పేదలకు విద్య లేకుండా నాశ నం చేస్తోందని విమర్శించారు.విద్యా సంస్థలు నడపటం మీ కు చేతకావటం లేదని, ప్రైవేట్ వాళ్లకు కూడా ఫీజులు చెల్లిం చటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రైవేట్ కాలేజ్ ల యా జమాన్యాల బంద్ కు తాను మద్దతిస్తున్నానని తెలిపారు.కానీ విద్యార్థులకు ఇబ్బంది లే కుండా రెండు, మూడు రోజు లు బంద్ చేయాలని, పిల్లల చ దువుకు ఎఫెక్ట్ లేకుండా చూ డాలని కోరారు.గతంలో ఫీజు రీయింబర్స్ మెంట్ విషయం లో మండలిలో తానే మాట్లాడా నని,అప్పుడు ముఖ్యమంత్రి స్పందించి నెల నెల 700 కోట్లు ఇస్తానని చెప్పారని, కానీ ఇ ప్పుడు మాట చెప్పాడని, పేద లకు విద్య లేకుండా చేస్తున్నా డని విమర్శించారు.రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటి శ్వరులను చేస్తామన్నారు కానీ అసలు ఆ దిశగా ఎలాంటి చ ర్యలు లేవని, మహిళ సాధికా రత కోసం ప్రభుత్వం పనిచే యాలని అన్నారు. మందులు, హాస్పిటల్స్ పరిస్థితి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అం త మంచిదని,తలమడుగు మండలంలో పత్తి రైతు ఆత్మ హత్య చేసుకున్నాడని తెలి సిందని,ఇది చాలా బాధాకరం అని అన్నారు. పత్తి రైతు ఉసు రు పోసుకోకండని ప్రభుత్వాన్ని కోరారు. ఆత్మహత్యలు మొద లైతే అవి ఆగవని, రైతుల ఆ త్మహత్యలు జరగకుండా ప్రభు త్వం చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు.జాగృతి ని మళ్లీ బలోపేతం చేస్తామని, ప్ర జల సమస్యలు తీర్చేందుకు తామంతా పనిచేస్తామని, భవి ష్యత్ లో ఏం జరుగుతుందో ఇప్పుడే చెప్పలేనని అన్నారు.వచ్చే ఫిబ్రవరి 13 వరకు జనం బాట పూర్తవుతుందని, నాలు గు నెలలో ప్రజలకు సంబంధిం చిన నాలుగు సమస్యలు పూర్తై న మా జన్మ ధన్యమైనట్లేనని అన్నారు.

బోథ్ నియోజకవర్గం లోనే గతంలో భట్టి పాదయాత్ర ప్రారంభించారని,అప్పుడు చా లా హామీలు ఇచ్చారని, ఇప్పు డు వాటిని తీర్చే స్థాయిలో ఉ న్నారని అన్నారు. అందుకే ఆ యన ఇచ్చిన మాట నిల బె ట్టుకోవాలని కోరారు.చనఖా- కొరటా ప్రాజెక్ట్ వ్యయం పెరి గిందని,అయితే పనులు కూడా చాలా వరకు పూర్తయ్యాయని,మహారాష్ట్రతో మాట్లాడి మరో 10 శాతం పనులు పూర్తి చేస్తే సరిపోతుందని అన్నారు. సా మాజిక తెలంగాణయే తమ ల క్ష్యం అని, తమ అజెండా న చ్చిన వారిని, నచ్చని వాళ్లను కూడా వెల్ కం చేస్తున్నామని అన్నారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

సంబంధించి సంస్కరణలపై కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీతో పాటు 15 మందితో ఈ కమిటీని నియమించింది. ఇక కాలేజీల నుంచి ఈ కమిటీలో ముగ్గురికి చోటు కల్పిస్తున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ఈ కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంలకు చోటు కల్పించినట్లు స్పష్టం చేసింది. ఈ కమిటీ.. పీజు రీయింబర్స్‌మెంట్ పాలసీపై ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనుంది. అలాగే ప్రత్యేక ట్రస్ట్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. మూడు నెలల్లో ఈ కమిటీ నివేదిక అందజేయాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో స్పష్టంగా సూచించింది. అలాగే విద్యా సంస్థలు స్పష్టం చేసిన సూచనలపై సైతం అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం, ప్రభుత్వానికి మధ్య దూరం బాగా పెరుగుతోంది. సమయానికి ప్రభుత్వం ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో.. కాలేజీ యాజమాన్యం తమ కళాశాలల బంద్‌కు పిలుపునిస్తుంది. ఆ క్రమంలో కాలేజీ యాజమాన్యంతో ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. దీంతో వాయిదాల రూపంలో నగదు చెల్లిస్తామంటూ కాలేజీల యాజమాన్యానికి ప్రభుత్వం తెలుపుతోంది. అందుకు ఆ కాలేజీల యాజమాన్యం సానుకూలంగా స్పందించకుండా ఆందోళనలకు దిగింది.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసింది. దీంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో మూడు నెలల్లోగా విచారించి నిర్ణయం వెల్లడించాలని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం జూలై 31న తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో నలుగురు ఎమ్మెల్యే విచారణను పూర్తిచేసిన స్పీకర్.. తాజాగా ఈ నెల 6 నుంచి మరో నలుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీ, తెల్లం వెంకట్రావు, డాక్టర్ సంజయ్ అనర్హతపై విచారణ చేపట్టనున్నారు. నవంబర్ 6న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లను విచారిస్తారు. ఈ నెల 7న పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీని విచారించనున్నారు. 12న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లపై రెండోసారి విచారణ కొనసాగనుంది.. 13న పోచారం, అరికెపూడి గాంధీల పిటిషన్లపై మరోసారి విచారణ నిర్వహిస్తారు. కాగా.. సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు గత నెల 31న ముగిసిన విషయం తెలిసిందే.

# ఘనంగా శ్రీ సరస్వతి శిశు మందిరంలో సప్తశక్తి సంఘమం

బజార్ హత్నూర్, నవంబర్ 4(ప్రజా జ్యోతి): శ్రీ సరస్వతీ శిశు మందిర్ బజార్ హత్నూర్ అధ్వర్యంలో మంగళవారం రోజు పాఠశాల ప్రాంగణంలో ఘనంగాసప్తశక్తిసంఘమం(మాతృసమ్మె ళనం )కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గా వచ్చిన సద్ది శ్రీవాణి, నిర్మల్ పాఠశాల పూర్వ ప్రధానా చార్యులు పాల్గొన్నారు. ఈ మేరకు ఆమె ప్రసంగిస్తూఈ మాతృ సమ్మేళనాన్ని ఎక్కడా లేని విధంగామన శిశు మందిర్ పాఠశాలల ఆచార్యులు నిర్వ హిస్తున్నారని తెలిపారు.ఈ సంవత్సరం ప్రత్యేకంగా మన కేంద్ర సంస్థ అయిన విద్యా భారతి అఖిల భారతీయ శిక్ష సంస్థాన్ న్యూఢిల్లీ ఒక ప్రత్యేక షెడ్యూల్ ప్రకారం మాతృసమ్మేళనాలని"సప్తశక్తిసంఘం"పే రుతోనిర్వహించాలనినిర్ణయించా రన్నారు.మొదటమాతృమూర్తులందరినీ వారి వద్దకు వెళ్లి నుదుటిన బొట్టుతోఆహ్వానించి,చివరికి తాంబూలంతో కార్యక్రమాన్ని సమాప్తం చేశారు.ప్రధాన%శీ%గా శిశు



మందిరంపాఠశాలలఆచార్యులు, "సరస్వతీ శిశు మందిరం సమాజ పోషితం" కనుక సమాజం కోసం నిత్యముఆలోచించేటువంటిఆర్గనైజేషన్. మన సరస్వతీ శిశుమందిరంలు అనేక రకాల సమాజ హిత కార్యక్రమాలుమననంచేస్తూఉ ంటారు.విద్యతోపాటు ఆధ్యాత్మికం, స్వదేశీ, స్వభూష, పర్యావరణం, పౌర విధులు, మొదలగు అంశాలపైన కార్యక్రమాలుచేస్తూనిత్యంసమాజంను చైతన్యం పరిచడం.మన భారతీయ ఆలోచన ప్రతి ఇంటింటికి వెళ్తుంది. ఈ సప్త శక్తి సంఘం ద్వారా మూడున్నర కోట్ల కుటుంబాలతో నేరుగా సంపర్కం జరిగింది.మన స్వదేశీవస్తువుల ఉత్పత్తి, విక్రయం పెరగాలని, పర్యావరణహిత మైనటువంటి జీవనం మనం గడపాలని,ఫలితంగా మన హైందవి సంస్కృతి విస్తృతంగా పెరగాలనే ఉ ద్దేశంతో మహిళల మనసులో సకారాత్మకమైనటువంటి భారతీయ ఆలోచన స్థాపించబడాలనేటువంటి దాని కోసం ఈ కార్యక్రమాన్ని ఒక ఉ ద్యమంగా చేపట్టిందని చెప్ప వచ్చు.ఈ కార్యక్రమంలో కుటుంబ వ్యవస్థ, పర్యావరణం పట్ల భారతీయ దృక్పథాన్ని పెంపొందిం చడం పిల్లల సమగ్ర అభివృద్ధిలో తల్లి పాత్రను గొప్పది. మాతృత్వ గౌరవాన్ని పెంపొందించడం, సామా జిక పని పట్లమహిళలనుప్రేరేపించడ మనేది ప్రధాంశం.సప్తశక్తి సంఘంలో పాటలు,మహిళలస్ఫూర్తిదాయకమైన ప్రదర్శనలు, ప్రసంగాలు తల్లు లను, గౌరవించడం, ప్రతిజ్ఞలు, కరపత్రాలు, వైవిద్య భరిత మైనటువంటమహిళలపాత్ర,ఆసక్తిని కలిగించేవిదంగా మహిళల క్రియా శీలత పెంచే విధంగా వక్తలు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని యోజన చేశారు.ఈ "సప్తశక్తి సంఘం" అధ్వర్యంలో మహిళల సర్వోన్నత అభివృద్ధి, వికాసం అనే అంశం పైన పరిశోధనగా నిర్వహి%శీ% చారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిగా హాజరు అయిన బజార్ హత్నూర్మండలకేంద్రానికి చెందిన గృహిణి చట్ల పుష్పల మాట్లాడుతూ





"కీర్తి: శ్రీ వాక్ చ నారీణాం స్మృతిర్మేధా ధృతి: క్షమ" అనే భగవద్గీత శ్లోకంతో తనఉపన్యాసాన్నిప్రారంభించారు. భారతదేశంలోనిస్త్రీలలోకీర్తి,శ్రీ,వాక్కు,స్మృతి,మేధా,ధృతి, క్షమ అని ఏడు శక్తులనుకలిగిఉన్నట్లయితేఆకుటుంబం అద్భుతంగా తీర్చిదిద్దబడు తుందని శ్రీ మహాభారతంలో భగవద్గీత భోదించిన శ్రీ కృష్ణ పరమాత్ముడు చెప్పారని శ్లోకాన్ని గుర్తుచేస్తూ మన భారతదేశంలో అనేకమంది మహిళా మూర్తులు వారి జీవితాలను దేశం కోసం,ధర్మం కోసం,త్యాగంచేశారనిఅన్నారు. మరో ముఖ్య అతిథి కౌసల్య ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు పాల్గొని మాతృ మూర్తులను ఉద్దేశించి విద్యార్థులకు సంస్కృతికి సంబందించిన కథలను అందించాలన్నారు. తల్లి సంస్కారంగా ఉంటే పిల్లలు సంస్కార వంతులు అవుతారని పిల్లలకు విద్యతోపాటు విలువలని నేర్పాలని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో 85 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వక్తలను సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మ ఆచార్యులు స్వప్న, శ్యామల, అనసూయ, శృతిలయ తదితరులు ఉన్నారు.

## అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ

మొదటిపేజీ తరువాయి..

ప్రమాణస్వీకారం చేసిన నాలుగు రోజులకు అజారుద్దీన్‌కు శాఖ కేటాయించారు. మొత్తంగా రాష్ట్ర కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. మరో రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మైనార్టీల ఓట్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చిన సంగతి తెలిసిందే. 'బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముస్లింకు హోంశాఖ ఇచ్చారు. ఇప్పుడు కూడా హోంశాఖను నాకు కేటాయించి ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యం కల్పించాలి' అని అజారుద్దీన్ సీఎం రేవంత్‌ను కోరినట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. తనకు హోం శాఖ ఇస్తేనే ముస్లిం మైనార్టీలు ప్రభుత్వాన్ని నమ్ముతారని, జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అనవసర చర్చలకు తావులేకుండా శాఖల కేటాయింపు వీలైనంత త్వరగా ముగించాలని అజారుద్దీన్ కోరినట్టు తెలిసింది. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి తన వద్ద ఉన్న కీలక శాఖలు ఎవరికీ ఇచ్చేది లేదని, మైనార్టీ వెల్ఫేర్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని చెప్పినట్టు సమాచారం. జూబ్లీహిల్స్‌లో ఓడినా పోయేదేమీ లేదు.. హోంశాఖ మాత్రం ఇంకొకరికి ఇచ్చే ప్రసక్తి లేదని తెగేసి చెప్పినట్టు ప్రచార అవుతున్నది. ఆ మేరకే అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలు కట్టబెట్టినట్లు తెలుస్తోంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967